RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :170 శుక్రవారం , అక్టోబర్ 10, 2025, పేజీలు -20 వెల :5/-



# స్థానిక సంస్థల ఎన్నికలు..

## సీఎం కీలక ఆదేశాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన పీసీసీ చీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఫైనల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల ప్రక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ - మిగతా2లో

## అమెరికా ప్రతినిధుల బృందంతో సీఎం రేవంత్ కీలక భేటీ



"సమావేశంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు -వివరాలు2లో




# ఆశా నిరాశేనా..!

## బీసీ ఆశావహులకు ఆశనిపాతం

**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 9, (తెలంగాణ పత్రిక)** హైకోర్టు స్టేతో తెలంగాణాలోని బీసీలు ఆశావహులు తీవ్ర నిరాశకు గురయ్యారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. జీవో 9 అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు గానూ దాఖలుకు పిటిషనర్ లకు రెండు వారాల గడువు విధించింది. - మిగతా2లో

## హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని స్టే ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా రాష్ట్రపతి, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలపకపోతే.. ఆమోదం పొందినట్టుగా భావించాల్సి ఉంటుందని చెప్పిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో చాలామంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికలు పెట్టకపోవడంతో పంచాయతీకి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం లేదని స్పష్టం చేశారు.చట్టం ప్రకారం బీసీ రిజర్వేషన్లు చేశామని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో పెట్టామని, అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బీసీలు 56 శాతం ఉన్నారని రిపోర్ట్ వచ్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 10% వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. 50% సీలింగ్ అప్పుడే దాటిందని అన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే - మిగతా2లో

# హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు

## మంత్రి పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తరుపున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించడం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి, సబ్ కమిటీ వేశామని గుర్తు చేశారు. అనంతరం కేబినెట్ ఆమోదించి.. శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కి బీసీ బిల్లును పంపడం జరిగిందని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల - మిగతా2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా వాడుకుంటోంది

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.




రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు -మిగతా2లో

# పంట కొనుగోలుపై మంత్రి తుమ్మల ప్రకటన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రైతులకు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తీపికబురు చెప్పారు. మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డితో మద్దతు ధరకు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంపై మంత్రి సుధీర్ఘంగా చర్చించారు. అయితే కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు మద్దతుధర ప్రకటించినా.. కొనుగోళ్లు చేసేందుకు ముందుకు రాలేదని చెప్పారు. దీంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి సూచనతో సర్కారే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. గతేడాది కూడా ఇలాగే ఎలాంటి కొనుగోళ్లు జరపకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు రూ.535 కోట్లు ఖర్చు పెట్టి జొన్న పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. -2లో




## హైకోర్టు ఎదుట బీసీ సంఘాల ఆందోళన

### బీసీల నోటికాడ ముద్ద లాక్కున్నారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై - మిగతా2లో

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తోంది..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించడంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్పందించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తోందని ఆరోపించారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ ఢిల్లీ నేతలతో పోరాటం చేయండి.. కలిసి రావడానికి బీఆర్ఎస్ సిద్ధమని హరీష్‌రావు తెలిపారు.బీసీ రిజర్వేషన్‌లో కీలకమైన జీవోనెం.9పై హైకోర్టు స్టే విధించింది - మిగతా2లో




## బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపై ఈసీ నిషేధం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపైన ఎలక్షన్ కమిషన్ తాజాగా ఆంక్షలు విధించింది. అభ్యర్థులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఏఐ వీడియోలతో ఎలాంటి ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఈ చర్య తీసుకున్నట్టు చెప్పింది. -మిగతా2లో

## బిహార్ ఎన్నికలు.. కొలిక్కొచ్చిన ఎన్డీయే కూటమి సీట్ల పంపకం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** త్వరలో బిహార్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకం ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. అక్టోబర్ 13న ఎన్డీయే పార్టీలు అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. కూటమి పక్షాల మధ్య సీట్ల పంపకం విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని ఎన్డీయే వర్గాలు తెలిపాయి. బీజేపీ, జనతాదళ్ (యూ), లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ సంయుక్తంగా అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నాయి. ఈసారి సీట్ల పంపిణీ బాధ్యతను -మిగతా2లో

## అతిపెద్ద ఆర్థికశక్తిగా భారత్ ఎదగాలి: యూకే ప్రధాని



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** యూకే ప్రధాని భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2028 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు గానూ ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం' అంటూ యూకే ప్రధాని తెలిపారు.



## గాజా శాంతి ప్రణాళిక: మొదటి దశకు ఇజ్రాయిల్-హమాస్‌లు ఓకే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**గాజా శాంతి ప్రణాళిక మొదటి దశకు ఇజ్రాయిల్- హమాస్‌లు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించారు. రెండు సంవత్సరాల యుద్ధంలో అతిపెద్ద పురోగతి అయిన శాంతి ప్రణాళిక వివరాలను వెల్లడించారు. యుద్ధాన్ని నిలిపివేయడం, కొంత మంది బందీలను, బదులుగా ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ తెలిపారు. -2లో

## స్థానిక సంస్థల ఎన్నికలు.. సీఎం కీలక ఆదేశాలు

-మొదటిపేజీ తరువాయి: కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు.బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు..

-మొదటిపేజీ తరువాయి : స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని మంత్రి పొన్నం పేర్కొన్నారు. హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలని పొన్నం నిలదీశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ నాయక్వతంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే..

-మొదటిపేజీ తరువాయి : హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే అని వెల్లడించారు. రిజర్వేషన్లపై జడ్జిమెంట్ రావడం అంటే ప్రజాస్వామ్యం గురించి చాలా లోతుగా అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరగాలని ఆయన సూచించారు. న్యాయ వ్యవస్థను గౌరవిస్తున్నామని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించే వ్యవస్థ న్యాయవ్యవస్థ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాస్త్రీయంగా తెలంగాణలో కులగణన చేశారని తెలిపారు. బీసీ కులగణన ప్రతి కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితులు తెలుసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు దానికి అడ్డుకట్ట వేసినట్లైందని అసహనం వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన ఆలోచన చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి : బీసీ రిజర్వేషన్‌కు సంబంధించి హైకోర్టులో నిన్నటి నుంచి కొనసాగుతన్న వాదనలు ఇవాళ్టితో ముగిసాయి. ఈ క్రమంలో విచారణ చేపట్టిన న్యాయస్థానం జీవో నెం.9పై స్టే విధిచింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి, రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీంతో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. జీవో నెం.9 స్టే నేపథ్యంలో బీఆర్ఎస్ బడా లీడర్లు.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవడానికి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లనున్నట్లు సమాచారం.

## హైకోర్టు ఎదుట బీసీ సంఘాల ఆందోళన.. బీసీల నోటికాడ ముద్ద లాక్కున్నారు

-మొదటిపేజీ తరువాయి : రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు.

## హైకోర్టు ఆదేశాలు పాటిస్తాం: తెలంగాణ ఎన్నికల సంఘం




తెలంగాణ పత్రిక ప్రతినిధి: స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఆదేశాలను పాటిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు సింగిల్ సెంటెన్స్‌తో ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. నోటిఫికేషన్‌పై న్యాయస్థానం స్టే విధించడంతో పాటు కూడా దీనికి అంగీకరించడంతో ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేనట్లేనని స్పష్టమవుతోంది.

# అమెరికా ప్రతినిధుల బృందంతో సీఎం రేవంత్ కీలక భేటీ..

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణకు వచ్చిన అమెరికా హడ్సన్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన 16 మంది ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి (గురువారం) సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలో ప్రతినిధి బృందం భారత్‌లోని పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోందని తెలిపారు. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో ఉండాలని ఆయన సూచించారు. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని సీఎం ఆకాంక్షించారు.(ఇటీవల అమెరికా పెంచిన రాయితీలు, వీసాలపై కఠిన నిబంధనలన్నీ ఆందోళన కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆశా నిరాశేనా..!బీసీ ఆశావహులకు ఆశనిపాతం

-మొదటిపేజీ తరువాయి.తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాలపాటు నిలిచిపోయింది.. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.. ఇప్పటికే నోటిఫికేషన్ జారీ అయ్యింది.. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైంది.. సుప్రీంకోర్టులో జరిగిన పరిణామంతో ఎన్నికల ప్రక్రియపై అందరికీ మళ్ళీ వచ్చిన విశ్వాసం పెరిగింది వాస్తవానికి అక్కడే బ్రేక్ పడుతుందని అంతా భావించారు.. కానీ బంతి తిరిగి హైకోర్టు కే చేరింది.. అయితే ప్రభుత్వం నుంచి ఎన్నికలకు ముందడుగు పడిన నేపథ్యంలో ఇక ఎన్నికలు ఆగవని మళ్ళీ అంతా అనుకున్నారు.. కానీ హై కోర్టు నిర్ణయంతో సీన్ మొత్తం మారిపోయింది.. బీసీ ఆశావహులలో అశనిపాతంలా తయారైంది పరిస్థితి.. హై కోర్టు ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కాక తప్పని పరిస్థితి ఏర్పడింది.. 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియకు సంబంధించిన జీవో తో పాటు ఎన్నికల ప్రక్రియపై కూడా స్టే విధించడంతో ఇప్పుడు రాజకీయం ఒక్కసారిగా స్తబ్దుగా మారిపోయింది.. మధ్యలో దసరా పండుగ రావడంతో ఆశావహులు అందులో బీసీ లు గ్రామాల్లో పెద్ద ఎత్తున సందడి చేశారు.. అంతటా పెద్దఎత్తున ఖర్చులు కూడా చేసుకున్నారు.. ఎన్నికల పండుగలా దసరా మారింది అనడం లో కూడా అతిశయోక్తి కాదేమో.. ఆశావహులు తప్పించుకోలేని పరిస్థితి.. వర్గీయులు జనాలు ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరినీ సంతృప్తి పరిచే వ్యూహ ప్రతివ్యూహాలు సింహ భాగం గ్రామాల్లో అమలయ్యాయి.. దీంతో పండుగ కాస్త ఖర్చులు బానే చేయించింది.. ఇప్పుడు మరో 10 రోజుల్లో దీపావళి సందడి కూడా వస్తున్న తరుణంలో తప్పని పరిస్థితుల్లో ఆ పండుగకు కూడా ఆశావహులు ఓటర్లను తమ వర్గీయులు ముఖ్య నాయకులు కార్యకర్తలను ప్రసన్నం చేసుకోవడం కోసం అంతా సిద్ధం చేసుకుంటున్నారు.. ఇంతలోనే ఎన్నికల ప్రక్రియకు మొత్తం ఒక్కసారిగా బ్రేకులు పడటంతో అంతా నిరాశలో మునిగిపోయారు.. ఈ పరిస్థితులు అటుంచితే చాలా కాలంగా ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆశావహులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీలు వేయి కళ్ళతో ఎదురు చూపులు కనిపించాయి.. ఇంతలో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ల తీర్మానం జీవో ఎన్నికల నోటిఫికేషన్ చకచకా జరిగిపోయాయి.. ఇక జడ్పీ చైర్మన్ కుర్చీ నాదే జడ్పీటీసీ ఎంపీటీసీ నేనే సర్పంచ్ నేను కాక ఇంకెవరు అని ఎవరికి వారు కలలు కనడం ప్రారంభించారు.. బీసీ రిజర్వేషన్ నిర్ణయంతో బీసీలకు రిజర్వేషన్లు వచ్చిన చోట ఆహా మనకు మంచి రోజులు వచ్చేశాయి అని ఆశించారు.. ఎవరికి వారే తమ వ్యూహ ప్రతివ్యూహాల్లో తలమునకలయ్యారు.. బీసీ రిజర్వేషన్ లపై వెనక్కి తగ్గేది లేదని తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ సైతం ప్రకటించింది.. కానీ ఇప్పుడు ఒక్కసారిగా ఎన్నికల ప్రక్రియకు అకస్మాత్తుగా బ్రేక్ పడటంతో అంతా షాక్ కు గురయ్యారు.. ఇప్పుడెలా అని గ్రామాల్లో అంతా చర్చించుకుంటున్నారు.. ఆరు వారాలకు పైగా వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.. ఆ తర్వాత కూడా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.. దీంతో తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. ప్రభుత్వం తరపున ఎలాంటి చర్యలు ఉంటాయి ప్రభుత్వం ఏం చేయబోతోంది అనే చర్చ మొదలైంది.. చూడాలి..

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా వాడుకుంటోంది..

-మొదటిపేజీ తరువాయి : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50% క్యాప్‌ను నిర్దేశించిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం: రామ్‌చందర్ రావు బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీని అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు.

# పంట కొనుగోలుపై మంత్రి తుమ్మల ప్రకటన

-మొదటిపేజీ తరువాయి : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,24,544 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని మంత్రి వివరించారు. సాగు పరిస్థితులు వృద్ధి చెందడంతో సగటున ఎకరాకు 18.50 క్వింటల్ దిగుబడితో మొత్తం 11.56 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్టు చెప్పారు. ఈ పంటకాలంలో 8.66 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసిందని పేర్కొన్నారు.
మార్కెట్లోకి సెప్టెంబర్ 3 వ వారం నుండే మొక్కజొన్న పంట అధికంగా రావడంతో ధరలు తగ్గిపోయాయని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరలు కేంద్రం ప్రకటించిన ఎమ్ఎస్పీ (రూ.2,400/క్వింటల్) కన్నా రూ.441 తక్కువగా రూ. 1,959 ఉందని వివరించారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. 8.66 లక్షల మెట్రిక్ టన్నులు మొక్కజొన్న పంటను కొనుగోలుకు సర్కార్ పై రూ.2400 కోట్ల భారం పడుతుందని, అయినా రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా మద్ధతు ధర చెల్లించి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతు తాను పండించిన మొక్కజొన్న పంటను సమీపంలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని వివరించారు.

# బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపై ఈసీ నిషేధం

-మొదటిపేజీ తరువాయి : కృత్రిమ మేధ దుర్వినియోగం కాకూడదని పేర్కొంది. ఏఐతో తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలకూ దూరంగా ఉండాలని పేర్కొంది. ఇతర సందర్భాల్లో ఏఐ వాడిన సమయంలో ఈ విషయాన్ని ఆయా డిజిటల్ కంటెంట్‌పై కనబడేలా చూపించాలని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. సోషల్ మీడియాపై దృష్టి పెట్టేందుకు ఇప్పటికే ఈసీ పలు చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది . ఈసీ తాజా ప్రకటనతో ఏఐ వీడియోలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో(ఎమ్‌సీసీ) పరిధిలోకి వచ్చాయి. దీంతో, ఏఐకి సంబంధించిన నిబంధనలకు అన్ని పార్టీలు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. ఎమ్‌సీసీ ప్రకారం, ఇతర పార్టీల ప్రోగ్రామ్‌లు, విధానాలపైనే రాజకీయ కామెంట్స్‌ను పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితాలు, ప్రజాజీవితంతో నిమిత్తం లేని అంశాలను ప్రచారంలో వినియోగించకూడదు. వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు ఆరోపణలు గుప్పించడం కూడా చేయకూడదు. నవంబర్ 6 - 11 తేదీ మధ్య బిహార్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. నవంబర్ 14న తుది ఫలితాలను విడుదల చేస్తారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో సుమారు 8.5 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది పాల్గొననున్నారు.

## గాజా శాంతి ప్రణాళిక: మొదటి దశకు ఇజ్రాయిల్-హమాస్‌లు ఓకే

-మొదటిపేజీ తరువాయి : గాజాలో యుద్ధాన్ని ముగించే ఒప్పందం మొదటి దశలోభాగంగా.. 2,000 మంది పాలస్తీనా ఖైదీలకు బదులుగా హమాస్ 20మంది జీవించి ఉన్న బందీలను మార్పిడి చేస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒప్పందం అమలు అయిన 72 గంటల్లోగా ఈ మార్పిడి ఉంటుందని పేర్కొన్నాయి. 2023 అక్టోబర్ 7న యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇజ్రాయిల్ అరెస్ట్ చేసిన జీవిత ఖైదు విధించబడిన 250 మంది పాలస్తీనియన్లను మరియు 1,700మంది ఇతరులకు బదులుగా బందీల విడుదల ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. గాజా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ఈజిప్ట్ అనుబంధ మీడియా అల్ -కహెరా తెలిపింది. గాజాలో ఇజ్రాయిల్ మరియు హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ ప్రణాళిక మొదటి దశపై ఒప్పందం గురువారం నుండి అమల్లోకి రానుదందని మీడియా తెలిపింది. కేబినెట్ ఆమోదం తర్వాతే గాజా ఒప్పందం అమలు : ఇజ్రాయిల్ గాజాలో బందీలను విడుదల చేసే ఒప్పందం కేబినెట్ ఆమోదం పొందిన తర్వాతే అమల్లోకి వస్తుందని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ కార్యాలయం గురువారం తెలిపింది. సాయంత్రం సమయంలో జరిగే కేబినెట్ సమావేశంలో ఒప్పందం ఆమోదించబడిన తర్వాతే 72 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుందని నెతన్యాహూ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. బందీలు, పాలస్తీనా ఖైదీల మార్పిడికి సంబంధించిన గాజా ఒప్పందం మొదటి దశకు ఇజ్రాయిల్ మరియు హమాస్ అంగీకరించాయని ట్రంప్ వెల్లడించిన తర్వాత నెతన్యాహూ కార్యాలయం ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

## బిహార్ ఎన్నికలు.. కొలిక్కొచ్చిన ఎన్డీయే కూటమి సీట్ల పంపకం

-మొదటిపేజీ తరువాయి : త్వరలో బిహార్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకం ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. అక్టోబర్ 13న ఎన్డీయే పార్టీలు అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. కూటమి పక్షాల మధ్య సీట్ల పంపకం విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని ఎన్డీయే వర్గాలు తెలిపాయి. బీజేపీ, జనతాదళ్ (యూ), లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ సంయుక్తంగా అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నాయి. ఈసారి సీట్ల పంపిణీ బాధ్యతను ఎన్డీయే పక్షాలు జేడీ(యూ)కు అప్పగించాయి. చిరాగ్ పాస్వాన్, జితన్ రామ్ మాంఝీ, ఉపేంద్ర కుష్వాహాతో చర్చలు జరిపే బాధ్యతను కూడా జేడీయూ తీసుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూల వాతావరణంలో జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లను బీజేపీ దాదాపుగా పూర్తి చేసింది. అక్టోబర్ 12న పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా సమావేశం కానుంది. ప్రతి నియోజక వర్గానికి సంబంధించి ముగ్గురు అభ్యర్థులతో కూడిన జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. వీటిపై ఢిల్లీలో చర్చ అనంతరం తుది అభ్యర్థులతో కూడిన జాబితాను ఖరారు చేస్తారు. తొలుత ఢిల్లీలో అక్టోబర్ 11న రాష్ట్రానికి చెందిన పార్టీ కోర్ గ్రూప్ సమావేశం జరుగుతుంది. ఆ మరుసటి రోజు పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ ప్రెసిడెంట్ జేపీ నడ్డా, ఇతర సీనియర్ నేతలు హాజరు కానున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పాలి

-పల్లా సుందర్ రామ్ రెడ్డి

దేవరుప్పుల, అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక):





గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు బోగస్ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని ఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నీర్మాల గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వెలువడినందున పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమీష్టిగా కష్టపడి పని చేసి గెలిపించుకోవాలన్నారు. బోగస్ హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి విస్మరించిన తీరును ప్రజలకు వివరించాలన్నారు. ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారిని బాకీ కార్డులు చూపించి నిలదీయాలన్నారు. బంగారు తెలంగాణను బ్రష్టు పట్టిస్తున్న ముఖ్యమంత్రికి గుణపాఠం చెప్పాలన్నారు. గ్రామాల్లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు. ప్రజల కోసం, పార్టీ కోసం నిబద్ధత తో పనిచేసే అభ్యర్థులను గుర్తించి ఎన్నికలో గెలుపు దిశగా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు ఎడమ నర్సిరెడ్డి, జలంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, కూతాటి నరసింహులు, సంజీవరెడ్డి, చింతల రవీందర్ రెడ్డి, వడ్లకొండ తార ప్రశాంత్, పిట్టల సత్తయ్య, దుర్గారెడ్డి, మండల గ్రామ నాయకులు, యూత్ సోషల్ మీడియా నాయకులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చెల్గల్ లో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

-పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 9



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈరోజు జగిత్యాల రూరల్ మండలం లో కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల్లో బాకీ పడ్డ బాకీ కార్డును ఇంటింటికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రెండు ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రజలకు ఎంత బాకీ పడిందో తెలిసేలా కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు తెలిసేలా ఇంటింటికి పంపిణి చేస్తాం అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు.పథకాల అమలు తక్కువ ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది.కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి తో ప్రజల పక్షాన నిలదీసి కోట్లాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే.స్థానిక సంస్థల ఎలక్షన్లో ఓట్ల కోసం ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డు చూపించి ఇవన్నీ ఇచ్చిన తర్వాతే ఓట్లు అడగాలని అన్నారు.ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు.22 నెలలుగా 2500 చొప్పున 55000 కాంగ్రెస్ ప్రతి మహిళకు బాకీ పడింది. వృద్దులకు,బీడీ పెన్షన్ వాళ్లకు అధికారంలోకి రాగానే 4000 పెన్షన్ చేస్తాం అన్నారు కానీ కేసీఆర్ ఇచ్చిన 2000 మాత్రమే ఇస్తున్నారు వృద్ధులకు,బీడీ పెన్షన్ దారులకు కాంగ్రెస్ 44,000 బాకీ పడింది.దివ్యాంగులకు పెంచుతామన్న 6000 పెన్షన్ అమలు చేయక ప్రతి దివ్యాంగునికి 44,000 బాకీ పడ్డది.రైతు భరోసా 15,000 చొప్పున రైతులకు,కౌలు రైతులకు 14 నుండి 19 వేలు, రుణమాఫీ 2,00,000 బాకీ ఉంది.బోనస్ ప్రతి ఎకరాకు 12500 చొప్పున నాలుగు పంటలకు 50,000 రైతుకు కాంగ్రెస్ బాకీ పడింది.విద్యాభరోసా కార్డు 5,00,000 ఇస్తామన్నారు ఇవ్వలేదు.ఉపాధి హామీ కూలీలకు, ఆటో డ్రైవర్లకు సంవత్సరం కు 12,000 చొప్పున రెండు ఏండ్లకు 24,000 కాంగ్రెస్ బాకీ ఉంది. విద్యార్థులకు 2 లక్షల ఉద్యోగాలు, 22 నెలలుగా ఇవ్వని నిరుద్యోగ భృతి 88,000 కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డది.ఇప్పటి వరకు పెళ్లిళ్లు అయినా ఆడబిడ్డలకు తులం బంగారం,విద్యార్థులకు స్కూటీలు, ఫీ రియంబర్స్మెంట్ 8000 కోట్లు కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది.కాంగ్రెస్ మోసాలను ఎండగడుతూ కాంగ్రెస్ బాకీ కార్డు ద్వారా జగిత్యాల నియోజకవర్గం లోని ప్రతి గడపకు చేరే విధంగా మండల పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కాంగ్రెస్ మోసాలను బట్టబయలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు ఎల్ల గంగానర్సు,రాజన్న,బుర్ర ప్రవీణ్, నాడేమ్ శంకర్, రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీ రామ్

దేవరుప్పుల, అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక):



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు గురువారం దేవరుప్పుల మండలం ఉమ్మడి ధర్మపురం పరిధి గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థి ఎంపికపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్ల శ్రీరామ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలనను చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, నాయకులు బోనగిరి యాకస్వామి, ఓడపల్ల రవీందర్, తోటకూరి పాండుకృష్ణ, బానోతు రామచంద్రు నాయక్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, దౌపాటి రవి, మండల, ఆయా గ్రామల నాయకులు, గిరిజన తండాల గ్రామ శాఖల అధ్యక్షులు, ధర్మపురం గ్రామ శాఖ అధ్యక్షుడు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయండి

-వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన టీడీపీ నేత డాక్టర్ కొడాలి

కూకట్‌పల్లి అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని గురువారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొడాలి రవికుమార్ కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొడాలి రవికుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన సుమారుగా 8 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వలన ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను కళాశాలలు ఫీజు బకాయిలు రానందున ఇవ్వడం లేదని సమస్యను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు చేసిన పోరాటాలు వారి త్యాగాలను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన బకాయిలు రాని కారణంగా ఒకవైపు కళాశాలల యాజమాన్యాలు మరొకవైపు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పూర్తి ఫీజు బకాయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన వేం నరేందర్ రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# అక్రమంగా నిల్వ చేసిన టేకు దుంగలను స్వాధీనం...

-అంతరించిపోతున్న అడవి సంపద

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 09 :-






అటవీ శాఖ అధికారుల మెరుపు దాడిలో ఇచ్చోడ మండలం బోథ్ కు మధ్య ఉన్న బాబ్జీపేట్ అటవీ సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన టేకు దుంగలను అటవీశాఖ అధికారులు గురువారం ఉదయం 2:00 స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు బాజ్జీపేట్ బీట్ పరిధిలోని ఓ రైతు పత్తి పంట పొలంలో అక్రమంగా నిల్వ ఉన్న టేకు కలపను బేస్ క్యాంప్ సిబ్బంది గుర్తించారు. స్వాధీనం చేసుకున్న టేకు దుంగలను అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి క్రీడలలో గాయత్రి విద్యార్థికి బంగారు పతకాలు




పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో బుధవారం సాయంత్రం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్.జి. ఎఫ్.ఐ.జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థి అనుముల జశ్వంత్ షార్ట్ పుట్లో బంగారు పతకం సాధించాడు.ఈనెల13 వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొంటారు. జశ్వంత్ ఎస్.జి.ఎఫ్.ఐ.మండల, జోనల్,జిల్లాస్థాయి లో బంగారు పతకాలు సాధించినందుకు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు.విద్యార్థుల్లో క్రీడల పట్ల ఉన్న అభిరుచి, ఆసక్తిని తెలుసుకొని ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రజిని దేవి ప్రిన్సిపాల్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్ ,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీ, 65 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 09, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది.ఈ విడతలో 7 జెడ్పీటీసీ, 65 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. బోయినపల్లి, చందుర్తి, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, కోనరావుపేట, ఇల్లంతకుంట మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. నేటి నుంచి అక్టోబర్ 11 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, 15 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. అక్టోబర్ 23న ఎన్నికలు జరగగా, నవంబర్ 11న ఫలితాలు వెలువడనున్నాయి.

# బీజేపీ తోనే గ్రామాల అభివృద్ధి



వాంకిడి,అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లోని భాజపా ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి - రాష్ట్ర ఎస్టీ మోర్చ ప్రధాన కార్యదర్శి కోట్నక విజయ్ కుమార్ సమక్షంలో పెద్ద పుల్లార, దేవపూర్, గ్రామాల నుండి పటేల్ మడవి మారు,దౌలత్ రావు, తొడసం యశ్వంత్ రావు తదితరులు పెద్ద ఎత్తున లో భాజపా చేరారు. వారు మాట్లాడుతూ... బిజెపి విధానాలు అభివృద్ధి పనులను చూసి రాష్ట్రంలో ప్రజల మద్దతు పొందుతు న్నాయని, రాష్ట్రంలో భా రా స, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై ప్రజలు విసుగు చెందారని,మండలంలోని గ్రామాల అభివృద్ధి చేస్తుందన్న నమ్మకంతో భాజపాలో చేరినట్లు గ్రామస్తులు చెప్పారు.

# పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి : సతీష్ ఆరోరా



కూకట్‌పల్లి అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక)

ఆర్టీసీ బస్సు చార్జీల పెంపునకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఛలో బస్ భవన్ కార్యక్రమానికి తరలివెళ్తున్నారన్న సమాచారంతో కూకట్ పల్లి నియోజకవర్గం పార్టీ కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరాతోపాటు పలువురు నాయకులను కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు గురువారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేశారు. పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్ట్ పేరిట పోలీసులు ఆయనతోపాటు సీనియర్ నాయకులు పాతూరి గోపీ,114 డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, యువనేత భోగాది దినేష్ నాయుడును అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా సతీష్ అరోరా మాట్లాడుతూ, పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించే వరకు కాంగ్రెస్ సర్కార్ పై పోరాటం కొనసాగిస్తామన్నారు. అక్రమంగా బస్సు చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం మోపారని, కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ద్రోహం చేస్తుందని, రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గించే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## షార్ట్ పుట్ లో బంగారు పతకాలు.సాధించిన గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థి

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )



బుధవారం రోజున పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థి అనుముల జశ్వంత్ షార్ట్ పుట్ లో బంగారు పతకం సాధించాడు. ఈనెల 13 వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొంటాడు. జశ్వంత్ ఎస్ జి ఎఫ్ ఐ మండల, జోనల్, జిల్లాస్థాయి లో బంగారు పతకాలు సాధించినందుకు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఉన్న అభిరుచి, ఆసక్తిని తెలుసుకొని ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రజిని దేవి ప్రిన్సిపాల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## నామినేషన్లకు వేళాయె అభ్యర్థులు సరైన ధ్రువ పత్రాలను సమర్పించాలి

-బోథ్ ఎంపీడీఓ రమేష్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 09 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని జెడ్పిటిసి,ఎంపీటీసీల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైందని ఎంపీడీవో రమేష్ తెలిపారు. ఆధార్ కార్డు, పాన్ కార్డ్, బ్యాంకు అకౌంట్, క్యాస్ట్ సర్టిఫికెట్, డి ఓబీ సర్టిఫికెట్, ఓటర్ కార్డ్, ఇంటి పన్ను పత్రం, అఫిడవిట్ పత్రాలతో నామినేషన్లు వేయాలని సూచించారు. జడ్పీటీసీ జనరల్ అభ్యర్థులు 5వేల రూపాయలు ఎస్సీ ఎస్టీ బీసీ 5.2500 ఎంపీటీసీ జనరల్ అభ్యర్థులు 2500 రూపాయలు ఎస్సీ,ఎస్సీ,ఎస్టీ బీసీ అభ్యర్థులు రూ.1250 చెల్లించాలని తెలిపారు.

## TRP ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్గా రమణ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9



తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా విభాగానికి కన్వీనర్లను నియమించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్గా భద్రకాళి రమణను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కన్వీనర్ ఆకుల మనోజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు.

## ఆర్టీసీ బస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి : ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక



ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తూ నిరసనలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరోధమని బీఆర్ఎస్ పటాన్చెరు నియోజకవర్గ కన్వీనర్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపు మేరకు "ఛలో బస్సు భవన్" కార్యక్రమానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ ప్రచారం చేస్తూ, అదే సమయంలో పురుషులపై డబుల్ ఛార్జీలు వేయడం ఘోర అన్యాయం అని ఆదర్శ్ రెడ్డి మండిపడ్డారు. ప్రజల సమస్యలను లెక్క చేయని కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహనలేని నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు.

## అక్రమ అరెస్టుతో ఉద్యమాలను ఆపలేరు

-బస్సు భవన్ ముట్టడికి వెళ్లకుండా నిర్బంధించిన, లక్ష్మీదేవి పల్లి పోలీసులు

-బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు,కొట్టి వెంకటేశ్వరరావు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, ఈరోజు బిఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ని హైదరాబాదులో జరిగే బస్సు భవన్ ముట్టడికి వెళ్లకుండా ఇంటి నిర్బంధాల్లో ఉంచిన లక్ష్మీదేవి పల్లి పోలీసులు దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కొట్టి వెంకటేశ్వరరావు, ప్రభుత్వాలు వస్తా ఉంటాయి పోతూ ఉంటాయి, కానీ ఇలాంటి ఉద్యమాలు, అక్రమ అరెస్టులతో, ఆపలేరు ఖబర్దార్ రేవంత్ రెడ్డి, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రావడం ఖాయం, అప్పుడు చూపిస్తా మా కార్యకర్తల తడాఖా, కెసిఆర్ నాయకత్వంలో, మా నాయకుడు వనమా నాయకత్వంలో, మరో ఉద్యమానికి శ్రీకారం చూస్తామని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెబుతాం

-జిల్లా మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు వనజ

-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 09 :-





ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన జిల్లా మహిళ సమైక్య మాజీ అధ్యక్షురాలు ముదుల్కర్ వనజ గారు వారి అనుచరులతో కలిసి గురువారం రోజునా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వనజ కి మరియు వారి అనుచరులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నెరడిగొండ మండల కేంద్రంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ సమైక్య మాజీ అధ్యక్షురాలు వనజ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని, మహిళలకు నెలకు 2500 ఇస్తానని చెప్పి నమ్మించి గొంతు కోసిందని, ఉచిత బస్సు పేరిట గొడవలు పెట్టిందని మండిపడ్డారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్దిచెబుతామన్నారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ఎప్పుడూ సంప్రదించిన అండగా నిలబడే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పక్షంలో ఉండాలని, బీఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేసిన మోసాలకు మహిళలు మండిపడుతున్నారని, వారికి కచ్చితంగా మహిళలే బుద్దిచెబుతారని, ఆడ బిడ్డలను మోసం చేస్తే ఎవరు బాగుపడరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, పండరీ, దేవేందర్ రెడ్డి, ప్రతాప్ తదితరులు ఉన్నారు

## ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఏర్పడ్డ తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) కు నేడు 16వ ఆవిర్భావ దినం

-లౌకిక, ప్రజాస్వామ్య పునరుద్దరణ కోసం, మతోన్మాద శక్తులకు వ్యతిరేకం గా పోరాడుదాం

-సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండిద్దాం

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా ఫ్రంట్ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమం ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించికోగలమని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) 2010 అక్టోబర్ 9న హైదరాబాదులో రెడ్ హిల్స్ లో ఉన్న మారుతి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వేలాది మంది ఉద్యమకారుల సమక్షంలో ప్రజా గాయకుడు గద్దర్ మొదటి అధ్యక్షునిగా ఎన్నుకోబడి తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమవుతుందని ప్రజా ఫ్రంట్ విస్తృత ప్రచారం చేసిందని ఈ ప్రజా ఫ్రంట్ కు గద్దర్ తర్వాత ఆకుల భూమయ్య పులిమామిడి మద్దిలేటి అధ్యక్షులుగా పనిచేసి అమరులైనారని . తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేశాడని,ప్రజాస్వామిక తెలంగాణ గురించి మాట్లాడినందుకు ప్రజా ఫ్రంట్ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించాడని పోడు భూముల సమస్యలు, విద్యా రంగా సమస్యలు, ప్రజారోగ్యం, నిరుద్యోగం, మహిళరంగా సమస్యలు, ప్రాజెక్ట్ భూ నిర్వాసితుల సమస్యలు, ఓపెన్ కాస్ట్ వ్యతిరేక ఉద్యమాలు,దళితులు, ఆదివాసీలు, వెనకబడిన,మైనారిటీ వర్గాలపై దాడులు, బూటకపు ఎన్ కౌంటర్ లకు వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు నిర్మించిందని, సంఘం ఎదుగుదలని ఓర్వలేని కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీ పీ ఎఫ్ సహా ఇతర 16 ప్రజా సంఘాలపై నిషేధం విధించిందని అన్నారు. ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం లౌకిక, ప్రజాస్వామ్య శక్తులపై మూక దాడులకు పాల్పడుతూ, ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే దేశ ద్రోహులని, అర్బన్ నక్సలైట్ అని ప్రతిపక్ష నాయకులను కవులు, కళాకారులూ, మేధావులు, మీడియా ప్రతినిధులను జైల్లలో నిర్బందిస్తుందని అన్నారు. సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడిని తెలంగాణ ప్రజా ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తున్నదని దీన్ని రాజ్యాంగం పై జరిగిన దాడీగా భావిస్తుందని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 11 సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని ఆరోపించారు. జీ ఎస్టీ పేరుతో మధ్యతరగతి ప్రజల జీవితాన్ని చిన్నాభిన్నం చేసిందని, చిన్నపిల్లలు వాడే పెన్సిల్, షార్ప్ నర్ మొదలు స్త్రీలు వాడే సానిటరీ పాడ్స్ పై జి ఎస్టీ విధించిన చరిత్ర బీజేపీదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సర%శీ% కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో విఫలమైందని, 6 గ్యారంటీ లను వెంటనే అమలు చేసి రైతులను, వ్యవసాయ కూలిలను, కార్మికులను, నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సభ్యులు బూపెల్లి సుధాకర్, కొంతం రాజు, కాంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంజరు దొడ్డిని తలపిస్తున్న పాఠశాల పరిసరాలు

-దయనీయంగా తాండ్రియాల పాఠశాల దుస్థితి

-శిథిలమైన వంటశాల కూలిపోయిన టాయిలెట్స్

-అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన

కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 9



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని తాండ్రయాల గ్రామ ఊరి శివారులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితి అత్యంత దుర్భరంగా తయారైంది 23 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్న ఈ పాఠశాల ప్రస్తుతం ప్రాథమిక సౌకర్యాలు మౌలిక వసతులు కోసం నానా ఇబ్బందులు పడుతుంది పాఠశాల ప్రాంగణంలో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో వర్షం పడినప్పుడల్లా స్కూల్ ప్రాంగణం చెరువుగా మారుతుంది ఇక గతంలో నిర్మించిన మరుగుదొడ్లు అయితే బంజరు దొడ్డిలా మారిపోయాయి అసంపూర్తిగా నిర్మించిన వంటశాల పూర్తిగా శిథిలా వ్యవస్థకు పనికి రాకుండా పోయింది విద్యార్థులకు అర్జెంట్ అయితే ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది ప్రభుత్వం ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ తండ్రియాల గ్రామం తో పాటు జిల్లాలోని అనేక మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాల పరిస్థితి ఇదే విధంగా ఉంది దానికి తోడు పాఠశాలకు ప్రహరీ లేకపోవడం తో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డంగా మారింది ఉన్నతాధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న. పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాఠశాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం, శుభ్రమైన బాత్రూములు, వంటశాలను పునర్నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

-కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన

-బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టరేట్ :-



ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరహారం చెల్లించాలి, ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ చేయాలి,యాసంగి సీజన్లో వడ్లకి ఇవ్వాల్సిన బోనస్ డబ్బులు ఇంతవరకు ఇవ్వలేదు వెంటనే ఇవ్వాలి,రైతు కూలీలకు 12,000 ఇంతవరకు ఇవ్వలేదు వెంటనే ఇవ్వాలి,వడ్లు కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి,రైతు భరోసా మూడుసార్లు ఇవ్వాల్సింది ఒక్కసారి ఇచ్చారు మళ్ళీ యాసంగి స్టార్ట్ అవుతుంది కావున వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో వేయాలి,అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,జల్లారపు శ్రీనివాస్, గుగులోత్ రమేష్,తెల్లం నరసింహారావు,పైడిపాటి రవీందర్,గొడుగు శ్రీధర్ యాదవ్, వందనపు సుబ్బు,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 9



కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్పిటిసి, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ గురువారం తనిఖీ చేశారు నామినేషన్లు ఫారాలు, ఓటర్ జాబితాలను పరిశీలించారు ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని మండల అధికారులను సూచించారు ఆయన వెంట ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్ ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మేము సైతం

**-మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటిన గీతం అధ్యాపకులు, విద్యార్థులు**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక





పర్యావరణ స్థిరత్వం, పరిశుభ్రత, పచ్చదనం పట్ల అవగాహన కల్పిస్తూ, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని మహిళా సాధికారత విభాగం గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిలో సామూహిక బాధ్యత, ఐక్యతా స్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణపై నిబద్ధత పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. గీతం క్యాంపస్‌లో ఎంపిక చేసిన ప్రదేశాల్లో మొక్కలు నాటడంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా సాధికారత విభాగం చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ మాట్లాడుతూ, "పర్యావరణ స్పృహను జీవితంలో ఒక భాగంగా మలచుకోవాలి. ఇలాంటి కార్యక్రమాలు పర్యావరణ సమతుల్యతకే కాకుండా, విశ్వవిద్యాలయ కుటుంబంలో ఐక్యతా భావం పెంపొందించేందుకు దోహదపడతాయి" అని పేర్కొన్నారు. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీనియర్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ఎం.అక్కలక్ష్మి, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, ఎస్టేట్ అధికారి ఎం.సతీష్ తదితరులు పాల్గొని అందరినీ ప్రోత్సహించారు. మహిళా సాధికారత విభాగం సభ్యులు, పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ద్వారా గీతం యొక్క సామాజిక బాధ్యత, పర్యావరణంపై నిబద్ధతను ప్రతిబింబించిందని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ రహదారి విస్తరణ పనులను సమీక్షించిన మోర్త్ ఏడీజీ సంజీవ్‌కుమార్

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరులోని రహదారులు - భవనాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 65వ నంబరు జాతీయ రహదారి విస్తరణ పనుల ఫోటో ప్రదర్శనను కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ సంజీవ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రదర్శనలో ఉంచిన రహదారి విస్తరణ ప్రాజెక్టు దశల వారీ ఫొటోలు, మ్యాపులు, సాంకేతిక వివరాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టు పురోగతిని వివరించారు. విస్తరణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలు, భూమి సేకరణ, సేవా రహదారి అభివృద్ధి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన రహదారి మౌలిక వసతులు అందించడమే మా ప్రధాన లక్ష్యం. ప్రాజెక్టు నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదు అని తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వకూడదు

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక





జిల్లాలో జరుగుతున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆమె, సౌకర్యాలు, హెల్ప్‌డెస్క్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులు ఇచ్చిన వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద నిరంతర పటిష్ఠ పోలీసు బందోబస్తు కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడుతలో తొమ్మిది జెడ్పీటీసీ, 75 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్లు నేటి నుంచి 11వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ తనిఖీలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రావు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా :- ప్రతినిధి అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక






జిల్లాలో జరుగుతున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం కడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థులకు సకాలంలో సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతి రోజు స్వీకరించిన పత్రాలను భద్రపరచి, సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్లపై రోజువారీ నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు. ఈ పరిశీలనలో జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డీవో విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ అరుణతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఊషన్నపల్లి పాఠశాల పిల్లలకు టై, బెల్టుల వితరణ

**-తన సొంత డబ్బులతో టై, బెల్టులు కొనిచ్చిన ఈర్ల సమ్మయ్య**

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తన పాఠశాల పిల్లలకు టై, బెల్టులు,గుర్తింపు (ఐడి) కార్డులను కొనిచ్చారు. తన సతీమణి ఈర్ల సునీత సహకారంతో రూ.6,500/- విలువైన టై, బెల్టులు, గుర్తింపు (ఐడి) కార్డులను మంథనిలోని తన ఆప్త మిత్రుడు ఎంవిఆర్ వెంకటేష్ వద్ద నుంచి తెప్పించి గురువారం పాఠశాల పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేడ్ల సునీత మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, పిల్లల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించి వారిని విజ్ఞానవంతులను చేయుటకు ఆయన పరితపిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య చేస్తున్న విద్యారంగంతో పాటు ఇతర సామాజిక సేవలను ఆమె కొనియాడారు. అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ,పిల్లలు పాఠశాలలో కంటే ఇంటి వద్దనే ఎక్కువ సమయం ఉంటారని, తల్లిదండ్రులు పిల్లల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, పిల్లలకు చక్కటి విద్యను అందిస్తున్నామన్నారు. తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినిలు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, తల్లిదండ్రులు, మంద లక్ష్మీరాజయ్య, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## ఆర్వో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




నిర్మల్ జిల్లా:- ప్రతినిధి అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం రాత్రి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని ఆర్వో కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, తొలివిడత జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, ఎంపీడీఓ గజానన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామాగ్రిని జప్తు చేసిన జగిత్యాల కోర్టు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 9

రైల్వే లైనుకోసం తీసుకున్న భూములకు రైతులకు సరిపడా పరిహారం చెల్లించకపోవటంతో ఆర్డీవో కార్యాలయంలో గల సామాగ్రిని జప్తు చేయాలని ఆదేశాలిచ్చిన కోర్టు.పెద్దపల్లి నిజామాబాద్ రైల్వే లైన్ కోసం జగిత్యాల ప్రాంత రైతుల నుంచి 100 ఎకరాల భూమి సేకరించారు. 2006లో ఎకరా రూపాయలు 1.30 లక్షలు చెల్లించిన ప్రభుత్వం అది చాలదని రైతులు కోర్టును ఆశ్రయించగా కోర్టు పై విధంగా తీర్పునిచ్చింది.

## లయన్స్ క్లబ్ సామాజిక స్వచ్ఛంద ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం



గొల్లపల్లి అక్టోబర్ 09తెలంగాణ పత్రిక

గొల్లపెల్లి మండల లోని శ్రీరాములపల్లె నిర్వహించిన "ఉచిత నేత్ర వైద్య శిబిరం"కు ముఖ్య అతిథులుగా లయన్ తాటిపాముల వినోద్ కుమార్ డీసీ ఎంసీ లయన్ శ్రీరాముల సుదర్శన్ చార్టర్ ప్రెసిడెంట్ పాల్గొనీ ఉచిత నేత్ర వైద్య శిబిరం కు 105 మంది హాజరు కాగా రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ చింతల ప్రభాకర్ వ్యాధి గ్రస్తులను పరీక్షించి 65 ఉచిత ఆపరేషన్ కోసం రేకుర్తి హాస్పిటల్ కు తరలించారు మోతే బిందు ఆపరేషన్ అనంతరం స్వస్థలానికి పంపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ వడ్లగట్ల శంకర్ ప్రధాన కార్యదర్శి, గుండేటి గంగాధర్ ,కోశాధికారి సామల శ్రీహరి, లయన్ సభ్యులు దోపటి దేవదాస్, మానపురి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సర్పంచ్ శనిగరపు మల్లేశం, మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్ బి దానవ్వ, నేరెళ్లరాజిరెడ్డి, రమేష్ రెడ్డి,గడ్డం తిరుపతి రెడ్డి, శోభన్ గౌడ్,నల్ల నరసింహారెడ్డి,గుండేటి తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

## రాయదుర్గం మల్కం చెరువు, శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠ

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్, 09 (తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్, రాయదుర్గంలోని మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట 09వ తేదీ గురువారం నుండి11వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద శాస్త్ర పండితులచే అంగరంగ వైభవంగ నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. కావున గ్రామస్తులు పెద్దలు చిన్నలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులై ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వుండేలా అమ్మవారి ఆశీస్సులు పొందే అద్రుష్టానికి నోచుకోగలరని రాయదుర్గం బస్తీవాసులు గణేష్ కోరుతున్నారు..

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ.




**లక్షెట్టిపేట, అక్టోబర్ 9, తెలంగాణ పత్రిక :**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధిగ్రస్తులకు గురువారం వెంకట్రావుపేట లో పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు బ్రోస్ బ్రౌజ్ ఎన్జీవో అనే స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న నిత్యావసర సరుకులతో కూడిన కిట్ లను ఎంపిక చేసిన లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులతో పాటు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టీబీ సూపర్ వైజర్ సురేష్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్లు శోభ , మార్త , హెల్త్ అసిస్టెంట్లు గఫూర్,ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం లు,ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టై బ్యాడ్జి బెల్టుల పంపిణీ



**చిట్యాల, తెలంగాణ పత్రిక :**

స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల కోసం దాతల సహాయంతో టై, బ్యాడ్జి బెల్టులను ఎంఈఓ కే. రఘుపతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కోసం దాతలు పొగళ్ల మహేందర్ రెడ్డి, దేవ శ్రీధర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులకు ఎంఈఓ రఘుపతి వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, కూచనపల్లి.శ్రీనివాస్,పీడీ సూధం సాంబమూర్తి, రామనారాయణ, ఉస్మాన్ అలీ, నీలిమ రెడ్డి సరళ దేవి,కల్పన, విజయలక్ష్మి, సుజాత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏఓసీ సెంటర్ వద్ద ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో పొగ,మంటలు

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 09:**



సికింద్రాబాద్ ఏఓసీ సెంటర్ వద్ద ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో ఆకస్మాత్తుగా పొగ, మంటలు చెలరేగి తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.బస్సు నుంచి ఒక్కసారిగా పొగలు రావడంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సులో ఉన్న విద్యార్థులను కిందకు దింపడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ఆర్మీ అధికారులు అలర్ట్ అయ్యి,స్కూల్ బస్సు లో నుంచి మంటలు ఎగసిపడడంతో వెంటనే స్కూల్ పిల్లలు దూరంగా తరలించారు.ఆర్మీ జవాన్ల రంగంలోకి దిగి ఆర్మీ మార్గంలో ట్రాఫిక్ లో నిలిపివేశారు. ఎవరు ఆ మార్గంలో రాకుండా ఆపేసి, మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, ఆర్మీ అధికారులు జవాన్లు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.విషయం తెలిసిన వెంటనే స్థానిక తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ వి.సర్దార్ నాయక్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని,ఆర్మీ జవాన్లతో కలిసి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు..కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

## బస్ భవన్ ముట్టడికి వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**నంగునూరు, అక్టోబర్ 9(తెలంగాణ పత్రిక):**



పెరిగిన ఆర్టీసీ బస్ ఛార్జీల పెంపును నిరసిస్తూ మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో బస్ భవన్ ముట్టడికి బయలు దేరిన బీఆర్ఎస్ నాయకులను నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బస్ ఛార్జీలు తగ్గించాలనే డిమాండ్ తో బస్ భవన్ ముట్టడికి వెళ్లకుండా బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంఛార్జి అకుబత్తిని రాము, నాయకులు దాసరి రమేశ్, తప్పెట పర్శరాములు, ఏలేటి అనిల్ రెడ్డి, రంగు చింటు, ఇమ్రాన్ తదితరులను రాజగోపాలపేట పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పెంచిన బస్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు వెళుతున్న తమను అరెస్టు చేయడం దారుణమన్నారు. పెంచిన బస్ ఛార్జీలు తగ్గించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం అరెస్ట్ లతో ఉద్యమాలను అణిచి వేయాలని అనుకోవడం భ్రమే అవుతుందన్నారు.

# స్థానిక సంస్థల సమాయత్త సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 9**

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ ప్రకారం ఎవరైతే పోటీ చేయాలనుకునే అభ్యర్థులు వారి నామినేషన్ ప్రక్రియలో కుల ధ్రువీకరణ పత్రం తప్పకుండా నమోదు చేయాలి.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు జడ్పిటిసి స్థానాలకు ప్రతి మండలం నుంచి ముగ్గురి పేర్లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించడం జరిగినది.కాంగ్రెస్ హైకమాండ్ నుండి బీఫామ్ ఏ అభ్యర్థికి అయితే వస్తుందో వారు అధికారికంగా అభ్యర్థిగా ఎన్నికలలో నిలిచి ఉంటారు. ఎవరైతే ఎంపిటిసి ఆశావహుల అభ్యర్థులు ఉన్నారో ఏకాభిప్రాయానికి వచ్చి నిల్చునే అభ్యర్థిని బలపరచాలి.ఏ రాజకీయ పార్టీలోనైనా క్షేత్ర స్థాయి లో కార్యకర్తలు బలంగా ఉంటేనే ఆ పార్టీ బలంగా ఉంటుంది.నా నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను రాజకీయంగా బలంగా ఉండటానికి కారణం క్షేత్రస్థాయిలో నా కోసం కష్టపడుతున్న నా పార్టీ కార్యకర్తలే. గతంలో టిడిపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు కూడా జగిత్యాల నియోజకవర్గంలో మండల పరిషత్, జిల్లా పరిషత్



మున్సిపాలిటీలలో మనమే గెలిచాం,ఈ ఎన్నికలలో కూడా మనమే గెలవబోతున్నాం. అభ్యర్థుల ఎంపిక కూడా కార్యకర్తల సూచన మేరకే జరుగుతుంది.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులను ఎంపిక చేసుకోవటం,గెలిపించుకోవడం కార్యకర్తల బాధ్యత. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలు జనంలోకి తీసుకెళ్దాం.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల నుండి ఇవ్వని రేషన్ కార్డులు ఇచ్చాం,2 లక్షల లోపు ఉన్న రైతు రుణాలను మాఫీ చేశాం,సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేశాము.200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాం.కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలు ప్రజల లోకి తీసుకెళ్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసే విదంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి. కాంగ్రెస్ తో సంబంధం లేని వారు, సభ్యత్వం లేని వారు బిఫామ్ మాకే వస్తాయి అని చెప్పుకుంటూ తిరుగుతున్నారు.కాంగ్రెస్ బీ ఫామ్ అడగడానికి నీవేవరు అన్నారు.నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో కాంగ్రెస్ కార్యకర్తల బలమే నా బలం.నా రాజకీయ జీవితంలో ఏ నిర్ణయం తీసుకున్న కూడా కార్యకర్తల సూచన మేరకే తీసుకున్నాను.కార్యకర్తల హక్కులు నిలబెట్టడమే నా బాధ్యత.నా ప్రజా జీవితంలో నాకు ఎలాగైతే ఇన్ని రోజులు మీరు అండగా నిలిచారో మీకు అండగా నిలవాల్సిన బాధ్యత నాపై ఉంది.100కు 100 శాతం మన సూచనలకు అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయి అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తది తరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో త్రివేణి విద్యార్థుల సంచలనం

**-రాష్ట్రస్థాయికి ఎంపిక - డిజిటల్ ఇండియా జీవితాలను శక్తివంతం చేయటం థీమ్‌పై ప్రదర్శన**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సదరన్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో ఇస్నాపూర్ త్రివేణి స్కూల్ విద్యార్థులు తమ సైన్స్ డ్రామా డిజిటల్ ఇండియా %-% జీవితాలను శక్తివంతం చేయటంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచిన ఈ బృందం ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.




విద్యార్థులు సాజియా, ఆకాష్, భవాని, ప్రణీత, దివ్య, రిషిక, నవీన, ప్రదేహ, నందకిషోర్, నిత్య అద్భుత నటనతో ఆకట్టుకున్నారు. గైడ్ టీచర్లు హరీష్, దేవేందర్ మార్గదర్శకత్వంలో బృందం ప్రదర్శనకు రూపకల్పన చేశారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ సిఆర్ఓ సాయి నరసింహారావు, ప్రిన్సిపల్ మాలిని, ఇన్‌ఛార్జ్ గోవర్ధన్, ఉపాధ్యాయులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# అయిదేళ్లలో ఆస్తులు పెరిగితే గ్రామ పరం చేయాలి

**-బాండ్ పేపర్ పై సంతకం చేసి పోటీ చేయాలి**

**-సర్పంచి అభ్యర్థులకు యువత షరతు**

**నంగునూరు, అక్టోబరు 9(తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో యువత ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకుంది. సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు సర్పంచిగా ఎన్నికైతే అక్రమంగా ఆస్తులు సంపాదించనని, గ్రామ పంచాయతీ ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవల కోసం ప్రజలను డబ్బులు అడగకుండా పని చేస్తానని, తప్పుడు లెక్కలు చూపకుండా నిజాయితీగా పని చేస్తానని ప్రమాణం చేసి, స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతనే పోటీ చేయాలని యువకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు బాండ్ పేపర్ పై సంతకం చేయాలని యువత కోరుతోంది. అక్రమ ఆస్తులు సంపాదించనని, ఐదేళ్ల తర్వాత ఆస్తులు పెరిగితే గ్రామానికి అప్పగిస్తామని జీపీ పనుల కోసం ప్రజల దగ్గర డబ్బులు అడగనని, తప్పుడు లెక్కలు చూపనని, గ్రామ అభివృద్ధికి


Rs. 100
₹ 100
ONE HUNDRED RUPEES
INDIA NON JUDICIAL

సేవకుడిగా చేస్తానని రూ.100ల బాండ్ పేపర్ పై పోటీ చేసే అభ్యర్థులు మీడియా సమక్షంలో గ్రామ పెద్దలకు అప్పగించాలని కోరుతూ బాండ్ పేపర్ నమూనాను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గురువారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో ఈ బాండ్ పేపర్ వైరల్ అవుతోంది. బాండ్ పేపర్ పై రాసిన నమూనా ఇలా ఉంది. "............అను నేను తెలియ జేయునది ఏమనగా, గ్రామ పంచాయితీ సర్పంచ్ గా నన్ను ఎన్నుకుంటే నేను కానీ నా కుటుంబం కానీ ఇప్పుడు ఉన్న ఆస్తులకు మించి అక్రమంగా ఎంత సంపాదించినా అలా పెరిగిన వాటిని గ్రామ పంచాయతీ జప్తు చేసి ప్రజలకు పంచవచ్చునని తెలియజేస్తూ ఈ బాండ్ పేపర్ రాసి మీ అందరి చేతుల్లో పెడుతున్నాను. పనులు చేయడానికి ప్రజల దగ్గర చేయి చాచను. గ్రామ పంచాయతీ సొమ్మును అక్రమంగా ఖర్చు చేయను. తప్పుడు లెక్కలు చూపించి వెనుకేసుకోను. గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజలకు సేవకుడినై పని చేస్తాను. కావున మీ అమూల్యమైన ఓటేసి నన్ను గెలిపించాల్సిందిగా ప్రార్థిస్తున్నాను." ఈ పోస్టును చూసిన పలువురు నంగునూరు గ్రామస్తులు ఈ బాండ్ పేపర్ కు కట్టుబడి ఉంటానని స్పందిస్తున్నారు.

# పటాన్చెరు ఐలా పారిశ్రామికవాడకు త్రాగు నీటి సౌకర్యాన్ని కల్పించండి

**-ఉస్మాన్ నగర్ బీఈమ్యాక్ సొసైటీ ప్రజలకు ఇంప్రూవ్మెంట్ చార్జీలు తగ్గించండి**

**-జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక**

పటాన్చెరు డివిజన్ ఐలా పరిధిలోగల పరిశ్రమలకు మంచినీటి కనెక్షన్లు లేకపోవడం మూలంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వెంటనే ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో గల బిహెచ్ఇఎల్ బీఈమ్యాక్ సొసైటీ కాలనీవాసులకు మంచినీటి కనెక్షన్ల కోసం వసూలు చేస్తున్న ఇంప్రూవ్మెంట్ చార్జీలను తగ్గించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జలమండలి ద్వారా చేపడుతున్న మంచినీటి సరఫరా, రిజర్వాయర్లు, నూతన కనెక్షన్లపై చర్చించారు. ప్రధానంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఐలా పారిశ్రామిక వాడలో గల వందలాది పరిశ్రమలలో నిత్యం వేలాదిమంది కార్మికులు పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారని తెలిపారు.



పరిశ్రమలకు మంచినీటి కనెక్షన్లు లేకపోవడం మూలంగా తాగునీటి కోసం ప్రతిరోజు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులు తన దృష్టికి తీసుకొని వచ్చారని పేర్కొన్నారు. జలమండలి ఆధ్వర్యంలో ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో బిహెచ్ఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు బిఈమెక్ సొసైటీ పేరుతో గృహాలను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇటీవల మంచినీటి కనెక్షన్ల కోసం జలమండలికి దరఖాస్తు చేసుకోగా.. మూడు కోట్ల రూపాయలు చెల్లించాలని ఇందులో 86 లక్షల రూపాయలు ఇంప్రూవ్మెంట్ చార్జీలు కట్టాలని నోటీసులు అందజేశారని తెలిపారు. ప్రస్తుతం కాలనీలో అత్యధిక శాతం ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్నారని.. మూడు కోట్ల రూపాయలు చెల్లించే ఆర్థిక పరిస్థితులు వారికి లేవని ఆయన తెలిపారు. 86 లక్షల రూపాయల ఇంప్రూవ్మెంట్ చార్జీలను రద్దు చేస్తే మిగతా డబ్బులు కట్టేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని జలమండలి ఎండి అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి అతి త్వరలో వీటికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా ప్రతినిధులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు నరసింహ, ఉమేష్, మధు, బీఈమ్యాక్ అధ్యక్షులు శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీష్‌రావుల హౌస్ అరెస్టును ఖండిస్తూ సిరిసిల్లలో నిరసన

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 09, తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు హౌస్ అరెస్టు చేసిన చర్యలను ఖండిస్తూ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, "ప్రజల పక్షాన నిలిచే నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆర్టీసీ బస్సు చార్జీలను 50 శాతం పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ నాయకత్వంలో ఆర్టీసీ భవన్ వద్ద వినతిపత్రం ఇవ్వడానికి ముందే



నాయకులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రజల పక్షాన నిలిచి న వారిని చూసి భయపడటం కాంగ్రెస్ ప్రభుత్వ బలహీనతకు నిదర్శనం" అన్నారు. "హైదరా బాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకపోవడంపై కక్ష సాధింపులు మొదలుపెట్టిందని ఆర్టీసీ కార్గోను ప్రైవేట్ పరం చేయడం, బస్సు చార్జీలు పెంచడం ప్రజలకు భారంగా మారిందని. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా ప్రజా పాలన?" అని ప్రశ్నించారు. "ఆర్టీసీని లాభాల దిశగా తీసుకువెళ్లిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన కార్గో సేవలను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వడం ప్రజా వ్యతిరేక చర్య" అని అన్నారు. "ఎన్ని అరెస్టులు చేసినా బిఆర్ఎస్ వెను కడదని కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తాం" అని తెలి పారు. ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్, శివరాం, అడిచర్ల సాయి, గాజుల మహేష్, సంపత్, వెలమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోటి పిల్లలకు సంపూర్ణమైన ఆరోగ్యం

-ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి.

డోర్నకల్ సెప్టెంబర్9(తెలంగాణ పత్రిక)

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం తోటి పిల్లలకు సంపూర్ణమైన ఆరోగ్యం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి సూచిస్తూ పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 16 వరకు జరిగే పోషకహార మాసం కార్యక్రమాలు జరుగుతాయని మండల ఐసిడీఎస్ సూపర్వైజర్ ఉషారాణి వెల్లడించారు. ఈ సందర్భంగా గురు వారం మండలంలోని ఆనేపురం ఉమ్మడి గ్రామ



పంచాయతీలో పోషక మాసం నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా యలమం చిలి తండా- 2అంగన్వాడి సెంటర్ భూఖ్య నందిని కి శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా లభించే కూరగాయలు పండ్లు తీసుకోవాలని సూచించారు తాజా కూరగాయలు పండ్లలో అనేక పోషక విలువలు ఉంటాయని అన్నారు. ముఖ్యంగా మహిళలలో రక్తహీనత రాకుండా బలమైన పోషకాహారాన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కేవలం మహిళలకే కాకుండా మగవారికి కూడా పోషకాహారం పై అవగాహన కలిగి ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, అంగన్వాడీ టీచర్లు శిరీష, మల్లికాంబ, భద్రమ్మ, సరిత, తల్లులు ,గ్రామ పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు

-ఇటీవల గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పెద్దకర్మ కు బియ్యం, కూరగాయలు అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు.

కన్నాయిగూడెం( తెలంగాణ పత్రిక)అక్టోబర్ 9,జిల్లా బ్యూరో

ములుగు జిల్లా, కన్నాయిగూడెం, మండలం లో మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు పైడకుల అశోక్, మరియు యువనేత కుంజా సూర్య, సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ, అప్సర్ పాషా మరియు మండల ఇంచార్జ్ జాడి రాంబాబు,ఆధ్వర్యంలోమండలంలోనిబుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య, గత వారం



రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వెంటనే తెలుసుకున్న కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు గ్రామ కాంగ్రేస్ నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఈరోజు పెద్ద కర్మ ఉండగా 50 కేజీలా బియ్యం కూరగాయలు, వంట సామాను వారి కుటుంబానికి అందజేశారు వారికీ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ప్రభుత్వం నుండి ఎటువంటి అర్హత గల పథకాలు వచ్చిన అందజేసి సీతక్క గారి సేవలుఎల్లప్పుడూ నిత్యం అందుబాటులో ఉంటాయని ఆ కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చారుఈ కార్యక్రమం కిసాన్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడు తాటి రాజబాబు,బుట్టాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు సునార్కని శ్రీరాములు, యూత్ కాంగ్రేస్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ సునార్కని సాంభ శివ,యూత్ కాంగ్రేస్ మండల ఉపాధ్యక్షుడు కుమ్మరి వెంకట్,మండల యూత్ కాంగ్రేస్ నాయకులు కుమ్మరి కుమార్,బౌత్ సుధాకర్, యన్ ఎస్ యు ఐ నాయకులు సునార్కని జెలెందర్,కుమ్మరికోటేష్,తదితరులు పాల్గొన్నారు,

# జెడ్పిటిసి,సర్పంచ్,ఎంపీటీసీ అభ్యర్థులను ప్రకటించిన మట్టా

సత్తుపల్లి, అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామం లో మొట్ట మొదటి గా కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి , సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి ప్రధాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గంలో రుద్రాక్షపల్లి పంచాయతీ గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి ని స్వాగతిస్తూ సుమారు 50 ఆదివాసీ కుటుంబాల సభ్యులు గురువారం డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. రుద్రాక్షపల్లి పంచాయతీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి కిసర రాంబాబు ని, అభ్యర్థి కోర్సా వసంత రావు ను, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాయం నాగేంద్ర బాబు ని మొట్ట మొదటి సారిగా స్థానిక ఎన్నికలు సందర్భంగా ఆదివాసీ





అభ్యర్థులను ప్రకటించారు. 20 సంవత్సరాలు అభివృద్ధి లో వెనకబడిన తోగ్గడెం గ్రామం, రంగాపురం గ్రామం, సత్యం పేట గ్రామం, బాసారం గ్రామం, కొమ్ముగూడెం గ్రామం, రుద్రాక్షపల్లి గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాము అని, 3 సంవత్సరాలు లో మట్టి రోడ్డు లేకుండ చేస్తాము అని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులు గల ప్రజలకు అందిస్తాము అని, ఇందిరమ్మ ఇల్లు ఈ గూడెం ప్రజలకు అందిస్తాము అని, కమ్యూనిటీ హాల్, బతకమ్మ ఘాట్ నిర్మాణం చేపడతాము అని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి బట్టి , తుమ్మల, పొంగులేటి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఈ సత్తుపల్లి నియోజకవర్గం, రుద్రాక్షపల్లి అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ని, ఎంపీటీసీ అభ్యర్థి ని, సర్పంచ్ అభ్యర్థి ని అఖండ విజయం తో గెలిపించాలి రుద్రాక్షపల్లి పంచాయతీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, రుద్రాక్షపల్లి పంచాయతీ కాంగ్రెస్ కమిటీ, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎన్సీపీ పార్టీ విస్తరణ

-మద్దిశెట్టి బృందానికి అభినందనలు వెల్లువ

-ఎన్సిపి జాతీయ కార్యాలయాన్ని సందర్శించిన మద్దిశెట్టి బృందం.

సత్తుపల్లి, అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)

ఎన్సిపి పార్టీ జాతీయ అధ్యక్షులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం గౌ. అజిత్ దాదా పవార్ ఆహ్వానంపై, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్దిశెట్టి బృందం ముంబైలోని జాతీయ కార్యాలయాన్ని సందర్శించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పార్టీ విస్తరణపై దృష్టి సారించారు. రెండు రాష్ట్రాలలో ఎన్సిపి పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లే విషయంలో మద్దిశెట్టి నాయకత్వం లోకల్ స్థాయిలో విశేష కృషి చేస్తూ పార్టీ పటిష్టత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం నుండి ఘన సన్మానం మద్దిశెట్టి సామేలు సేవలను గుర్తించిన అధిష్ఠానం, వారి కృషిని అభినందిస్తూ జాతీయ కార్యాలయంలో ప్రత్యేకంగా



ఘనంగా సన్మానించింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా ఎన్సిపి పార్టీకి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా, మద్దిశెట్టి కి జాతీయ కార్యాలయంలో ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో ఎన్సిపి పార్టీ పోటీచేసే నియోజకవర్గాల ఎంపికపై మద్దిశెట్టి పర్యవేక్షణలో టీం పని చేస్తోంది. గ్రామ, మండల స్థాయిలో ప్రజా అవసరాలపై నివేదికలు తయారుచేసి, పార్టీ అభ్యర్థుల ఎంపికకు మార్గదర్శకం గారూ పొందించనున్నారు .పోటీచేయదలచిన అభ్యర్థు లకు పార్టీ తరఫున బి ఫామ్స్ ఇచ్చే అధికారం మద్ది శెట్టికి అధిష్ఠానం నుండి అధి కారికంగా ఇవ్వబడింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం మద్దిశెట్టి సామేలు ని అధికారికంగా ఎలక్షన్ ఇన్‌చార్జిగా నియమించారు. ప్రజల మధ్య పార్టీ మార్గదర్శనాలను చాటి చెప్పేందుకు, ఎన్సిపి అధిష్ఠానం నుండి రెండు రాష్ట్రాలకు 2 ఎంపీలు, 2 ఎమ్మెల్యేలు ప్రచారానికి పంపబడతారని అజిత్ దాదా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాసరావు గౌడ్, పుట్టబంతి హరిబాబు, సాయి మణికంఠ, పాండ్ల ప్రసాద్, ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మద్దిశెట్టి బృందం పాల్గొని, రాష్ట్ర స్థాయి ఎన్సిపి అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యాన్ని చాటిచెప్పారు.

# నగునూరు - లచ్చక్కపేట గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం



సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక)అక్టోబర్ 9

ఐసిడిఎస్ ధర్మపురి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలలో భాగంగా సారంగాపూర్ మండలంలోని నగునూరు – లచ్చక్కపేట గ్రామంలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ఆహారంలో చెక్కర నూనె వినియోగాన్ని తగ్గించుకోవడానికి అవగాహన సమావేశాలను ఏర్పాటు చేసి తక్కువ నూనెలు , తక్కువ చక్కెరతో తయారు చేసిన వంటకాలను యూత్ సంఘాల సభ్యులతో వంటలు చేయించి ప్రదర్శన చేయడం జరిగింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను ప్రదర్శన చేసి తల్లులకు అందులో ఉన్నటువంటి పోషక విలువల గురించి వివరించి చెప్పడం జరిగింది . గర్భిణీలు పోషక విలువలు గల ఆహార పదార్థాలు తీసుకొన్నట్లయితే రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యవంతమైన శిశువులను జన్మనిస్తారని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద ఆశావర్కర్లు లక్ష్మి సుశీల సూపర్వైజర్ లత అంగన్వాడీ టీచర్స్ జమున సుమిత వెంకటరమణ నరసమ్మ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల విజ్జయ్య మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



హైదరాబాద్/ఖమ్మం, అక్టోబర్ 9: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ, విజ్జయ్య ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు.

# కాన్షీరామ్ పోరాటాలు చిరస్మరణీయం

-ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్19 వ వర్ధంతి



పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)

మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లిలో మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల కాన్షీరామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ,కల్లెపల్లి రవి మాట్లాడుతూ, కాన్షీరామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,ఆయన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వారసత్వాన్ని అందిపుచ్చుకుని,పీడిత జనులను పాలకులుగా చూడాలన్న అంబేద్కర్ కలను నిజం చేసిన మహాయోధుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు. రామదాసియా చమార్ కులంలో పుట్టి సైంటిస్ట్‌గా ఎదిగి,బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసిన అసమాన వ్యక్తి కాన్షీరామ్ అని ప్రశంసించారు. అనంతరం సహజ కవి,సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతిని,వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్,రజక సంఘ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి,బహుజన నాయకులు గద్దెల వినయ్ కుమార్,రాజన్న, సాతూరి అనిల్,కల్లెపల్లి అశోక్,కల్లేపల్లి కిషోర్,కల్లెపల్లి నెహ్రూ,వినోద్,పొలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వము ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)

సమ్మె కాలపు వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్న అధికారులు.గత 13 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో బ్రతుకులను దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు 23 రోజులపాటు సమ్మె చేసిన ప్రభుత్వం స్పందించకపోగా చివరికి బెదిరింపులకు గురిచేసి సమ్మెను విరవింపజేసి ఆర్థికపరమైన సమస్యలను తీరుస్తామని మంత్రులు హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన ఈరోజు వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం బాధాకరం చిన్న చిన్న ఉద్యోగుల విషయాలలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులతో సమానంగా పని చేపిస్తూ జీతాలు పెంచకుండా పనిచేయించుకోవడం సరికాదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జేఏసీ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ, సమ్మె సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం.స్వయంగా ముఖ్యమంత్రి బాధ్యత వహిస్తున్న విద్యా శాఖలో ఇలాంటి సమస్యలను పరిష్కరించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.సరైన సమయంలో వేతనాలు రాక పండగలు జరుపుకునే పరిస్థితి కూడా లేదని దీపావళి పండుగ సైతం సమీపిస్తుందని అయినప్పటికీ ప్రభుత్వం వేతనాలు ఉసేత్తడం లేదని వాపోయారు.ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి సమ్మె కాలపు వేతనంతో పాటు ఆ రోజు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో సిఆర్పిల సంఘం అధ్యక్షుడు కుంభాల సుధాకర్ మిస్ కోఆర్డినేటర్ల సంగం అధ్యక్షులు జే.శ్రావణ్ కుమార్ సి. సి.ఓ.సంఘ అధ్యక్షులు రహీముద్దీన్ మెసెంజర్ల సంఘం అధ్యక్షుడు మామిడాల సంపత్ సిఆర్పిల మండల అధ్యక్షులు సుందరగిరి శ్రీనివాస్ మహిళా విభాగం కార్యదర్శి శ్రీలత, సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

## మధిర మండల పరిషత్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నేటి నుండి ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరణ మధిర పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో నామినేషన్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు నామినేషన్ కేంద్రంలోకి మీడియాకి అనుమతి లేదన్న ఎన్నికల అధికారి

## చెరుపల్లి గౌడ గ్రామ కమిటీ ఎన్నిక

-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొంబోతుల సత్యం, గంట చిట్టిబాబు లు ఎన్నిక



మంగపేట అక్టోబర్ 09(తెలంగాణ పత్రిక)

మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో గౌడకులస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా (పెద్దమనిషి) బొంబోతుల సత్యం గౌడ్ , ఉపాధ్యక్షుడిగా గాజుల పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గంట చిట్టిబాబు గౌడ్, కార్యదర్శిగా బత్తిని నాగేష్ గౌడ్, కోశాధికారులుగా రామగాని నరేందర్ గౌడ్, లగ్గ త్రివిక్రమ్ గౌడ్ , గౌరవ సలహాదారులుగా గాజుల లక్ష్మయ్య గౌడ్, ముక్కెర నర్సయ్య, బూర శ్రీనివాస్, గంధం వెంకటేశ్వర్లు, ఒరగంటి నాగేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## "మొక్కజొన్నకు బంగారు భవిష్యత్తు"

సదాశివనగర్, అక్టోబర్9(తెలంగాణ పత్రిక):



మొక్కజొన్నకు బంగారు భవిష్కత్తు ఉందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అంగధ్ మొక్కజొన మేనేజర్ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.గురువారం సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో కమలాకర్ రావు మొక్కజొన్న పొలంలో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగధ్ మొక్కజొన్న ప్రధాన భూమిక నిర్వహిస్తుందని తెలిపారు.రైతులు కొంత ముందు చూపుతో మొక్కజొన్న అంగధ్ వైపు మళ్లితే అధిక దిగుబడితో పాటు పెద్ద ఎత్తున లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమంలో ప్రతినిధులు పార్శి శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)

మానసిక ఆరోగ్యం పై శ్రేయస్సు అవగాహన వారోత్సవాలలో భాగంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి (ఎం.జె.ఎఫ్) ఆధ్వర్యంలో"యోగా విత్ వాకర్స్" ధ్యానం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.రేకులపల్లి విజయ పి.ఎం.జె.వై. మార్గదర్శకత్వంలో జరిగినది. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. విజయ మాట్లాడుతూ, ఉదయం వాకర్లతో కలిసి నడక, యోగా ధ్యానం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శారీరక ధృఢత, మానసిక ప్రశాంతత,ఆరోగ్య అవగాహన పై విలువైన సూచనలు అందించి శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యము ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు.లయన్స్ క్లబ్ అఫ్



అధ్యక్షులు లయన్ బొడకుంట రాంకిషన్ మాట్లాడుతూ, అంతర్జాతీయంగా లయన్స్ క్లబ్స్ అధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై వారం రోజులు యోగ, మెడిటేషన్,కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమం ద్వారా ఒత్తిడి నియంత్రణ,దృష్టి కేంద్రీకరణ, శరీరం మనసు సమతౌల్యం పై అవగాహన కల్పించబడింది. ఇందులో పాల్గొన్న వారు అందరూ ఉల్లాసంగా, ప్రశాంతంగా పాల్గొని, రోజువారి జీవితంలో యోగా నడకను భాగం చేసుకోవాలని సంకల్పించారు.నడక శరీరానికి బలం ఇస్తుందని అన్నారు యోగా మనసుకు ప్రశాంతత ఇస్తుందని రెండూ కలిపి నిజమైన ఆరోగ్యాన్ని ఇస్తాయి" అని తెలిపారు. యోగా టీచర్ లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి డైరెక్టర్, వావిలాల తిరుపతి రావు, కటికెనపల్లి రవికుమార్ యోగా శ్వాస వ్యాయామాలను అద్భుతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మైక్రో కాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి రీజియన్ చైర్ పర్సన్ రేకులపల్లి శశాంక,సెక్రటరీ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ కళాశికం మహేందర్ రావు,ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు రాజకుమార్ అగర్వాల్, మట్ట రాంరెడ్డి, నాళ్ల రాజేందర్,రాచకట్ల నరసింహ స్వామి,వరాహ గిరి, తాటిపాముల తిరుమల్, దుబాసి కుమార్,లయన్ కైలాస నరేష్, అప్పాల అంజయ్య, వాకర్స్ అసోసియేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యోగ సభ్యులు,మెడిటేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేస్తున్న పిలక వెంకటరమణారెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రానున్న జడ్పిటిసి ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలం జనరల్ స్థానానికి అభ్యర్థిగా సిద్ధం దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి ఎంఏ., బి.ఎడ్. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి జనరల్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. 1984లో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి పట్ల ఆయన కృషి తమను కాంగ్రెస్ పార్టీలోకి ఆకర్షించిందని వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆ కాలం నుండి ఈనాటివరకు, పార్టీ మారకుండా, క్రమశిక్షణతో, నిజాయితీతో కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో ఉన్నానని ఆయన తెలిపారు "అధికారముండకపోయినా, ఆత్మవిశ్వాసం మాత్రం ఉంది" "నేను కాంగ్రెస్ పార్టీకి చేరిన రోజు నా జీవితానికి మార్గదర్శక దినం. నేడు నాలుగు దశాబ్దాలు పూర్తయ్యాయి. ఈ కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, నా నిబద్ధత మారలేదు. నాకు కాంగ్రెస్ అంటే విలువలు, సిద్ధాంతాలు, త్యాగం," అని వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, "మా దుమ్ముగూడెం మండలంలో ప్రజలు నాకు చూపిస్తున్న ప్రేమ, విశ్వాసం నాకు బలం. నన్ను పదవులు ఆకట్టుకోవుటీ ప్రజల సేవే నా లక్ష్యం" అని చెప్పారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా వెన్నెముకగా నిలిచాం 1984 నుండి 1989 వరకు, 1994 నుండి 2004 వరకు, 2014 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, వెంకటరమణారెడ్డి ఎప్పటికీ వెనుదిరగలేదని పార్టీ నాయకులు గుర్తు చేశారు. "చెరువు ఎండినప్పుడు కప్పలు 40 ఏళ్లుగా కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేస్తున్న పిలక వెంకటరమణారెడ్డి రానున్న జడ్పిటిసి ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలం జనరల్ స్థానానికి అభ్యర్థిగా సిద్ధం దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి ఎంఏ., బి.ఎడ్. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి జనరల్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. 1984లో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి పట్ల ఆయన కృషి తమను కాంగ్రెస్ పార్టీలోకి ఆకర్షించిందని వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆ కాలం నుండి ఈనాటివరకు, పార్టీ మారకుండా, క్రమశిక్షణతో, నిజాయితీతో కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో ఉన్నానని ఆయన తెలిపారు. అధికారముండకపోయినా, ఆత్మవిశ్వాసం మాత్రం ఉంది""నేను కాంగ్రెస్ పార్టీకి చేరిన రోజు నా జీవితానికి మార్గదర్శక దినం. నేడు నాలుగు దశాబ్దాలు పూర్తయ్యాయి. ఈ కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, నా నిబద్ధత మారలేదు. నాకు కాంగ్రెస్ అంటే విలువలు, సిద్ధాంతాలు, త్యాగం," అని వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, "మా దుమ్ముగూడెం మండలంలో ప్రజలు నాకు చూపిస్తున్న ప్రేమ, విశ్వాసం నాకు బలం. నన్ను పదవులు ఆకట్టుకోవుటీ ప్రజల సేవే నా లక్ష్యం" అని చెప్పారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా వెన్నెముకగా నిలిచాం 1984 నుండి 1989 వరకు,





1994 నుండి 2004 వరకు, 2014 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, వెంకటరమణారెడ్డి ఎప్పటికీ వెనుదిరగలేదని పార్టీ నాయకులు గుర్తు చేశారు. "చెరువు ఎండినప్పుడు కప్పలు చెరువులు వదిలిపెడతాయి. చెరువు నిండినప్పుడు తిరిగి వస్తాయి. కానీ మేము ఎండిన చెరువులో కూడా నిలిచాం ు అదే మా నిబద్ధత," అని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా పార్టీకి వెన్నెముకగా నిలిచి, ప్రజా సేవలో ముందుండే నాయకుడని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. స్థానికులకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి దుమ్ముగూడెం మండల జడ్పిటిసి స్థానం జనరల్‌గా ఉన్నందున స్థానిక నాయకుడికి అవకాశం ఇవ్వాలని ఆయన పార్టీ అధిష్టానాన్ని కోరారు. "స్థానికులకే ఈ ప్రాంత సమస్యలపై అవగాహన ఉంటుంది. పార్టీ మొదటి రోజునుంచే నాతో ఉన్న కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలి. నేను అర్హత గల, ప్రజాభిమానాన్ని పొందిన స్థానికుడిని," అని వెంకటరమణారెడ్డి తెలిపారు. ముఖ్య నాయకులతో అనుబంధం కాంగ్రెస్ ప్రముఖులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క లతో సుదీర్ఘకాల అనుబంధం కలిగిన వెంకటరమణారెడ్డి గారు, వారి మార్గదర్శకత్వంలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. "ఈ నాయకులు మా రాజకీయ దారిదీపాలు. వీరి ప్రేరణతోనే నేను ప్రజా సేవలో ముందుకు సాగుతున్నాను," అని ఆయన తెలిపారు. ప్రజా సేవే నా ధ్యేయం – రాజీవ్ గాంధీ ఆశయాలే నా మార్గం వెంకటరమణారెడ్డి పేర్కొంటూ, "రాజీవ్ గాంధీ ఆశయాలు నాకు మార్గదర్శకం. ప్రజల కోసం రాజకీయాలు చేయాలన్నదే నా ఉద్దేశ్యం. నేను ఓటమి గానీ, ప్రతిపక్షం గానీ భయపడనుబీ పార్టీ పట్ల నిబద్ధత నాకు ప్రాణం," అని అన్నారు. విద్యావేత్తగా, సేవాదళ్ అధ్యక్షుడిగా, సామాజిక కార్యకర్తగా ఆయన స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. జడ్పిటిసి పోటీకి సిద్ధం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ జనరల్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "పార్టీ నాకు అవకాశం ఇస్తే, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పని చేస్తాను. అభివృద్ధి, నిజాయితీ, సేవ – ఇవే నా లక్ష్యాలు," అని వెంకటరమణారెడ్డి అన్నారు. ప్రజల అభిమానం – పార్టీకి అంకితభావం ప్రజల్లో వెంకటరమణారెడ్డి కి ఉన్న గౌరవం, అభిమానమే ఆయనకు పెద్ద బలం. పార్టీలో ఆయన క్రమశిక్షణ, ఆచరణాత్మకత, ప్రజా దృష్టి, సుసంస్కారం అన్నీ కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రతిబింబమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. జై కాంగ్రెస్ – ప్రజా సేవే రాజకీయ ధర్మం! "పార్టీ మారడం కాదు, పార్టీ బలపరచడమే నా ధ్యేయం. రాజీవ్ గాంధీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే నా జీవిత లక్ష్యం," అని వెంకటరమణారెడ్డి అన్నారు. ఇట్లు, పిలక వెంకటరమణారెడ్డి ఎంఏ., బి.ఎడ్. భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు – దుమ్ముగూడెం మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెరువులు వదిలిపెడతాయి. చెరువు నిండినప్పుడు తిరిగి వస్తాయి. కానీ మేము ఎండిన చెరువులో కూడా నిలిచాయి అదే మా నిబద్ధత," అని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా పార్టీకి వెన్నెముకగా నిలిచి, ప్రజా సేవలో ముందుండే నాయకుడని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. స్థానికులకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి దుమ్ముగూడెం మండల జడ్పిటిసి స్థానం జనరల్‌గా ఉన్నందున స్థానిక నాయకుడికి అవకాశం ఇవ్వాలని ఆయన పార్టీ అధిష్టానాన్ని కోరారు. "స్థానికులకే ఈ ప్రాంత సమస్యలపై అవగాహన ఉంటుంది. పార్టీ మొదటి రోజునుంచే నాతో ఉన్న కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలి. నేను అర్హత గల, ప్రజాభిమానాన్ని పొందిన స్థానికుడిని," అని వెంకటరమణారెడ్డి తెలిపారు. ముఖ్య నాయకులతో అనుబంధం కాంగ్రెస్ ప్రముఖులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క లతో సుదీర్ఘకాల అనుబంధం కలిగిన వెంకటరమణారెడ్డి గారు, వారి మార్గదర్శకత్వంలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. "ఈ నాయకులు మా రాజకీయ దారిదీపాలు. వీరి ప్రేరణతోనే నేను ప్రజా సేవలో ముందుకు సాగుతున్నాను," అని ఆయన తెలిపారు. ప్రజా సేవే నా ధ్యేయం – రాజీవ్ గాంధీ ఆశయాలే నా మార్గం వెంకటరమణారెడ్డి పేర్కొంటూ, "రాజీవ్ గాంధీ ఆశయాలు నాకు మార్గదర్శకం. ప్రజల కోసం రాజకీయాలు చేయాలన్నదే నా ఉద్దేశ్యం. నేను ఓటమి గానీ, ప్రతిపక్షం గానీ భయపడనుబీ పార్టీ పట్ల నిబద్ధత నాకు ప్రాణం," అని అన్నారు. విద్యావేత్తగా, సేవాదళ్ అధ్యక్షుడిగా, సామాజిక కార్యకర్తగా ఆయన స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. జడ్పిటిసి పోటీకి సిద్ధం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ జనరల్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "పార్టీ నాకు అవకాశం ఇస్తే, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పని చేస్తాను. అభివృద్ధి, నిజాయితీ, సేవ ఇవే నా లక్ష్యాలు," అని వెంకటరమణారెడ్డి అన్నారు. ప్రజల అభిమానం – పార్టీకి అంకితభావం ప్రజల్లో వెంకటరమణారెడ్డి కి ఉన్న గౌరవం, అభిమానమే ఆయనకు పెద్ద బలం. పార్టీలో ఆయన క్రమశిక్షణ, ఆచరణాత్మకత, ప్రజా దృష్టి, సుసంస్కారం అన్నీ కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రతిబింబమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. జై కాంగ్రెస్ – ప్రజా సేవే రాజకీయ ధర్మం! "పార్టీ మారడం కాదు, పార్టీ బలపరచడమే నా ధ్యేయం. రాజీవ్ గాంధీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే నా జీవిత లక్ష్యం," అని వెంకటరమణారెడ్డి అన్నారు. ఇట్లు, పిలక వెంకటరమణారెడ్డి ఎంఏ., బి.ఎడ్. భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు – దుమ్ముగూడెం మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# ఖబర్దార్ బిజెపి, బిఆర్ఎస్ నాయకులారా

**-బీసీలకు 42% రిజర్వేషన్ కోసం అహర్నిశలు కొట్లాడే మా నాయకుడు రేవంత్ రెడ్డి**

**-బిజెపి, బి ఆర్ ఎస్ వెనకాల ఉండి ఇవాళ బీసీలకు రిజర్వేషన్ అడ్డుకున్నారూ**

**-భద్రాద్రి జిల్లా గ్రంధాలయ చైర్మన్, పసుపులేటి వీరబాబు**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బీసీల కోసం మద్దతుగా బీసీ సంఘాలు మరియు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివ రావు అనుకూలంగా బీసీలకు ఇవ్వాలని కోరారు అని. బీసీ ప్రజలందరూ కూడా రేవంత్ రెడ్డి,కి మద్దతు తెలిపారని అందరూ ఆశగా చూస్తున్న బీసీలకు కేటీఆర్ మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, అడ్డుకున్నారని కనీసం వాళ్లు బీసీలకు మద్దతుగా ఒక్క పిటిషన్ కూడా హైకోర్టులో వేయలేదని దీన్నిబట్టి వాళ్లకి బీసీల మీద ఎంత కుట్ర ఉందో అర్థమవుతుందని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రేవంత్ రెడ్డి,బీసీలకు 42% ఇచ్చి తీరుతారని. ఇప్పుడు తాత్కాలిక ఆనందమే అని కేటీఆర్ కు మరియు రామచంద్ర రావు కు అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, అన్నారు రేవంత్ రెడ్డి, చేస్తున్న వీరోచిత పోరాటానికి మరియు క్యాబినెట్ మంత్రులకు బీసీ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి, నాయకత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుందని, ఈ సభ ముఖంగా వారు తెలియజేశారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**-స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 9



స్థానిక సంస్థల ఎన్నికలకు నేటినుండి జగిత్యాల జిల్లాలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా మొదటి విడతగా 10 జెడ్పిటిసి,108 ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని 10 జడ్పిటిసి స్థానాలకు, 108 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ఈరోజు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న తీరును కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీం పట్నం,మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 10 జడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు ఈ రోజు నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే నామినేషన్లు వేసుకోవాలని అభ్యర్థులను కోరారు .చివరి సమయం లో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామి నేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. అక్టోబర్ 9వ తేదీ నుండి 11వ తేది వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు అక్టోబర్ 23వ తేది న పోలింగ్, నవంబర్ 11 న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజా గౌడ్, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్, ఎంపీడీఓ లు ఎమ్మార్వో లు సంబంధిత అధికారులు ఉన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం

**-160 గంజాయి మొక్కలు స్వాధీనం.**

**-నిందితుని అరెస్టు, రిమాండ్ తరలింపు.**

**-బహిరంగ మార్కెట్లో 16 లక్షల విలువ.**

**-ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అషోద గ్రామం లో పంటచేళ్లలో 160 గంజాయి మొక్కలు లభ్యం.**

**-వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

**-నిందితుడి వివరాలు**

**-మిశ్రమ్ భుజంగరావు (20) s/o జంగు, అశోధా గ్రామం ఆదిలాబాద్ రూరల్ మండలం.**

ఆదిలాబాద్, అక్టోబర్ 09(తెలంగాణ పత్రిక)



గంజాయి ని జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కు పాదం తో అణచివేస్తుంది, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరిస్తూ గంజాయి రవాణా చేసిన, సేవించిన, పండించిన, వ్యాపారం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలతో అణచివేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం అశోద గ్రామంలో భారీ ఎత్తున గంజాయి మొక్కలు పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ ప్రత్యేక బృందంతో నిందితుడు పంటచేలలో పత్తి పంట మరియు కంది పంట మధ్యలో గంజాయి మొక్కలను పెంచుతున్నగా వాటిని పట్టుకున్నట్లు తెలియజేశారు. బుధవారం గ్రామీణ మండలంలోని అశోద గ్రామంలో అంతర పంటగా సాగిస్తున్న 160 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితున్ని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల వివరాలు. మూడూ ఫీట్లవి 06 ముక్కలు నాలుగు ఫీట్ల 40 ముక్కలు ఐదు ఫీట్లవి 107 ముక్కలు ఆరు ఫీట్లవి 06 ముక్కలు ఏడు ఫీట్ల 01 మొక్క మొత్తం 160 మొక్కలు లభ్యమైనట్టు, వాటి విలువ బహిరంగ మార్కెట్లో 16 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైన్ నెంబర్ 329/2025, u/sec 8(b) r/w 20 (b)(I) of NDPS act తో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. గంజాయి పండిస్తున్న వారి పట్ల కేసులో నమోదు చేసి వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా జిల్లా కలెక్టర్ గారికి నివేదికలు పంపనున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఇంత భారీ ఎత్తున గంజాయిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించినటువంటి రూరల్ సీఐ కె ఫణి ధర్, రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్, సిబ్బంది మంగల్ సింగ్, విటల్ మరియు సురేష్ లను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె ఫనిధర్ మరియు ఎస్ఐ విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పేరుతో పేద మధ్యతరగతి ప్రజల జేబులు దోచేస్తున్నారు

**-ఇంతిం తై వాటుడుఇంతై అన్నట్టుగా టికెట్ రేట్లను పెంచుతూ పర్వతం అంతటి పెను భారాన్ని మోపింది..**

**-తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బి.ఎస్.ఎన్ కిరణ్ యాదవ్..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 09,(తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ బస్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది ఈ మేరకు పోలీసులు బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టులో భాగంగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేతలు వాళ్ల హరీష్ రావు, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్ గౌడ్, మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ బి.ఎస్.ఎన్ కిరణ్ యాదవ్,లను తెల్లవారుజామున 5 గంటలకే పోలీస్లు గృహ నిర్బంధించరూ, తమను గృహ నిర్బంధించడాన్ని ఉద్దేశించి బి.ఎస్.ఎన్ కిరణ్ యాదవ్, మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు పాల్పడడం కాంగ్రెస్ పార్టీ కి కొత్త ఏమీకాదు ప్రజాపాలనా అంటూ ప్రతిపక్షాల గొంతు నులమడం, ఎమర్జెన్సీ వంటి డైనసి పాలిటిక్స్ కి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ, ఉచిత బస్సు పేరుతో పేద మధ్యతరగతి ప్రజల జేబులు దోచేస్తున్నారు, కుటుంబంలోని ఆడవారికి బస్ ప్రయాణం చితమంటూ శ్రీ మహా విష్ణు వామనవతారంలో బలి చక్రవర్తి తలపై పాదం మోపినట్టు మగవారి తలపై బస్సు టికెట్ చార్జీలను ఇంతిం తై వాటుడుఇంతై అన్నట్టుగా టికెట్ రేట్లను పెంచుతూ పర్వతం అంతటి పెను భారాన్ని మోపింది, అంటూ తీవ్రస్థాయిలో ధ్వజంమేత్తారు..

# టీజిఈఎపిసెట్(బైపిసి) కౌన్సెలింగ్ కు 700 మంది హాజరు

నంగునూరు, అక్టోబర్ 9(తెలంగాణ పత్రిక):



బీ ఫార్మసీ, ఫార్మ్ డి, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, బయో మెడికల్ ఇంజనీరింగ్ బయోటెక్నాలజీ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజిఈఎపిసెట్(బైపిసి) కౌన్సిలింగ్ కు రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో 700 మంది అభ్యర్థులు హాజరయ్యారని రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు, సహాయ కేంద్రం సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన టీజిఈఎపిసెట్(బైపిసి) - 2025 కౌన్సెలింగ్ గురువారం ముగిసిందని రాజగోపాలపేట తెలిపారు. మూడు రోజులుగా నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ లో ఇంటర్ (బైపిసి) ఉత్తీర్ణులై, టీజిఈఎపిసెట్(బైపిసి) -2025 లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వివిధ ధ్రువపత్రాల పరిశీలన చేసి, వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు ఇచ్చామని తెలియజేశారు. స్లాట్ బుకింగ్ విధానములో నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ లో మూడు రోజులలో 700 మంది విద్యార్థులు కౌన్సెలింగ్ లో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ అభినవ్ పర్యవేక్షణలో వై.రాజు, వి రామకృష్ణ, సయ్యద్ షహబాజ్, విజయ్ కుమార్, శ్రీనివాస్, మధుబాబు, దీపిక, నవీన్ కుమార్, రాజేశ్, మంజుల, వాణి, వేణుమాధవ్ తదితరులు పాల్గొని విద్యార్థుల ధ్రువ పత్రాలను పరిశీలించారు.

## రెండు పడకల గదుల అపార్ట్మెంట్లలో మౌలిక సౌకర్యాల కోసం సిపిఎం వినతి పత్రం



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండు పడకల గదుల అపార్ట్మెంట్లలో మౌలిక సౌకర్యాలు కల్పించమని సిపిఎం స్థానిక నాయకులు మున్సిపల్ రెవిన్యూ, శానిటేషన్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు నరసింహారెడ్డి తెలిపారు, "రెండు పడకల గదిలో నివాసమున్న ప్రజలు డ్రైనేజ్ కుండిపోవడం, దోమల ఏర్పాట్లు, దుర్వాసన కారణంగా విష జ్వరాలకు గురవుతున్నారు. వెంటనే దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. అపార్ట్మెంట్ నుండి బయటకు వెళ్లే కాలువలను పూడించడం, డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రం చేయడం అవసరం." ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, ధనరాజు, ఎండి గౌస్, సతీష్, షకిర్ ఖాన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.ం

## సాంకేతిక శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి పి. ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్

**-హత్నూర్ ఏ టి సి సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్**



సంగారెడ్డి అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు . ఏటిసి సెంటర్లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు ,అన్న వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, శిక్షణా సౌకర్యాలు , సెంటర్లో ఉన్న అవసరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఏ ఏ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు విద్యార్థులకు అందుతున్న అధునాతన శిక్షణ పై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ లో అందిస్తున్న అధునాతన శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శిక్షణలో మంచి నైపుణ్యం సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఏటీసీ సెంటర్ లో ఉన్న మౌలిక సదుపాయాలు అవసరాల పై సమగ్రంగా సమీక్షించారు. రానున్న రోజుల్లో అడ్వాన్స్ టెక్నాలజీ రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ,ఏటీసీలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తు లో మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ అన్నారు ఈ సందర్శనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యాభై వేలకు మించి నగదు తీసుకొని వెళ్తే ఆధారాల్లో తప్పనిసరి: ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ సురేష్



పినపాక ఆర్ సి,, అక్టోబర్ 9(తెలంగాణ పత్రిక)

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయని ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ సురేష్ తెలియజేశారు. గురువారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో గల చెక్ పోస్ట్ వద్ద ఆయన తనిఖీ చేశారు. సర్వే లైన్స్ టీం ప్రదీప్ రెడ్డి, ఎఫ్ ఎస్ టి నరేష్ కు పలు సూచనలు సలహాలు చేశారు. 50,000 నుంచి నగదు తీసుకొని వెళితే కచ్చితంగా ఆధారాలు చూపించాలని లేనిపక్షంలో ఆ నగదును సీజ్ చేస్తారని తెలియజేశారు. సరైన ఆధారాలు చూపించి ఆ నగదు తిరిగి పొందవచ్చు అని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి జగ్గారెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. సంగారెడ్డి లోని తన కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 12వ తేదీన జడ్పిటిసి ,ఎంపిటిసి, అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజల్లో తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఉచిత బస్సు, ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్, రైతులకు రుణమాఫీ, ఆరు గ్యారంటీల్లో అమలైన పథకాలు అన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో మన చెత్తా సాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వ్యక్తికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని తెలుసుకొని కన్నీరు పెట్టుకున్న ఎఫ్ ఆర్ ఓ తేజస్వి ఆర్థిక సహాయం.



**పినపాక ఆర్ సి,, అక్టోబర్ 09(తెలంగాణ పత్రిక)**

తను ఒక ఆడపిల్లనని గర్వించి ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉన్న తండ్రి చనిపోవడంతో మానవత్వం చాటుకున్న ఎడుల్ల బయ్యారం ఎఫ్ ఆర్ ఓ తేజస్వి కరకగూడెం మండలం తాటి గూడెం గ్రామంలో కొమరం నాగేశ్వరరావు అనే వ్యక్తి అనారోగ్యంతో గత 25 రోజుల నుంచి హాస్పటల్లో ఉంటూ నిన్న రాత్రి హైదరాబాదులో మరణించారు అతనికి ముగ్గురు ఆడపిల్లలే వాళ్లు కూడా చిన్నవారని తెలుసుకున్న మహిళా అధికారిని ఏడుల బయ్యారం రేంజ్ ఎఫ్ఆర్ఓ తేజస్వి వారికి తన వంతు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు తన సహాయకుడి ద్వారా అందించడం జరిగినది, ఆడపిల్లలు ఎప్పుడు కూడాను తల్లిదండ్రులకి భారం కాకూడదని తన మనోవేదన ద్వారా తెలియజేయడం జరిగినది కనుక కుటుంబంలో మగ పిల్లగాడు ఎంతో ఆడపిల్ల కూడా అంతే అని ఆడపిల్లలు ఉన్న ప్రతి కుటుంబానికి తనదైన శైలిలో తెలియజేయడం జరిగినది. తేజస్వి మేడం ఫోన్ చేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు, పోలె బోయిన సాంబశివరావు, రామారావు, కొమరం కాంతారావు గ్రామ పెద్ద మనుషులు కలిసి అందజేశారు.గ్రామ పెద్ద మనుషులు బంధువులు తేజస్వి మేడం గారిని ప్రత్యేకంగా అభినందించారు.

## గంగ ప్రసాద్ కు ఎస్సైగా పదోన్నతి

**-నిజాయితీకి నిజరూపం బోధన్ ప్రాంత ప్రజల హర్షం**



**తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్ 9.**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని టౌన్ పరిధిలో ఎ ఎస్సైగా విధులు నిర్వహించిన ఇప్పుడు ఎస్ఐగా పదోన్నతి పొందారు జిల్లా సిపి సాయి చైతన్య ఆధ్వర్యంలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గంగ ప్రసాద్ బోధన్ పట్టణానికి చెందిన ఆయన విధి నిర్వహణలో అంకితభావంతో పని చేశారు వి ది నిర్వహణ పరమావధిగా కొంతమంది ఉద్యోగస్తులు ఉన్నారు అనడానికి గంగ ప్రసాద్ నిదర్శనం బోధన్ పట్టణంలోని ఏఎస్ఐ గా పని చేసిన ఆయన ఏ రోజు బంధుత్వానికి ఇతర వ్యామోహానికి పాల్పడేవారు కాదు తను పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ పై అధికారుల ఆదేశాల అనుసారం తూచా తప్పకుండా విధి నిర్వహణ నిర్వహించేవారు వివాదా రహితుడిగా మంచి పేరు ప్రతిష్టలు కల వ్యక్తి ఎస్సై గంగా ప్రసాద్ ఏ రోజు అవినీతికి పాల్పడేవారు కాదు. మంజీరా నది వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి విధులు నిర్వహించారు ఏ ఒక్కరి దగ్గర ఒక రూపాయి తీసు కోకపోవడం ఆయన నిజాయితీ కి నిదర్శనం ఎంతోమంది డబ్బులు తిప్పి అక్రమాలు కొనసాగించాలని ప్రయత్నం చేసేవారు అటువంటి ఇసుక రవాణాలో ఎంతోమంది బడా బాబులకు పఎంతోమంది బడా బాబులకు పల్లెం క ల్లెం వేశారు. ఇటువంటి నీతి నిజాయితీగల ఆఫీసర్లకు పోలీస్ శాఖలో ప్రమోషన్ ఇవ్వడం చాలా అభినందనీయం

## ఇల్లంతకుంటలో కాంగ్రెస్ బాకీ కార్డు పోస్టర్ ఆవిష్కరణ




**ఇల్లంతకుంట, అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు చేత కాంగ్రెస్ బాకీ కార్డు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను తుంగలో తొక్కిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి, కేతిరెడ్డి వెంకటనర్సింహరెడ్డి, ఒగ్గు నర్సయ్య యాదవ్, ఉడుతల వెంకన్న, కముటము రాములు, బిల్లవేని పర్శరాం, సత్యనారాయణరెడ్డి, తడ్కపెల్లి భూమయ్య, సావనపెల్లి అనీల్, పాశం రాజు, కళావతి, కొమ్ము కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు...

**-తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేత..**
**-బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే...**
**-బీసీలకు 42% రిజర్వేషన్లను జీవో నెంబర్ 9లో ఇచ్చిన ప్రభుత్వం...**
**-జీవో నెంబర్ 9పై స్టే విధించిన హైకోర్టు...**
**-ఈ జీవో ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం..**
**-దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వానికి 4 వారాలు సమయం..**
**-మరో2 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్‌కు ఆదేశం...**
**-కోర్టు ఆర్డర్ కాపీ వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికలపై ఈసీ నిర్ణయం..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 09:**



తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బతగిలింది. తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నంబర్ 9పై హైకోర్టు స్టే విధించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.అంతకుముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో విచారణలో భాగంగా ఏజీ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు వినిపిస్తూ 57.6 శాతం బీసీ జనాభా ఉందని సర్వేలో తేలింది. బీసీల సంఖ్యపై ఎలాంటి అభ్యంతరం లేనప్పుడు పిటిషనర్లకు రిపోర్ట్ ఎందుకు? బిల్లుపై ఒక్క పార్టీ కూడా అభ్యంతరం తెలపలేదు.గవర్నర్ గడువులోగా ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుంది. తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లిన ఏజీ సుదర్శన్ రెడ్డి.నోటిఫికేషన్ విడుదలయ్యాక కోర్టులు జోక్యం చేసుకోలేవు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణాను అనుసరిస్తూ కులం వివరాలను జనగణనలోకి తీసుకోనుంది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వేరు,లోకల్ బాడీ ఎన్నికల రిజర్వేషన్లు వేరు,ఇందిరా సహాని కేసు విద్య, ఉద్యోగాలకు సంబంధించినది. మేం రాజకీయ రిజర్వేషన్ల కోసమే జీవో తెచ్చాం అని వివరించారు..మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఇస్తాం. హైకోర్టు తీర్పుతో నిరాశ చెందాం. బీసీల నోటికాడి ముద్దను లాక్కోవాలని చూశారుఅన్ని అన్నారు. బీసీ నేత ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు.బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు.బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేకపోతున్నారు.బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని తెలియజేశారు.ప్రభుత్వ స్పందన చూసి తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తాం అన్నారు.మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేంద్ర మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికలు రద్దవుతాయని, నేను చెప్పిందే మాటనే చివరకు నిజమైంది అన్ని ఈటెల రాజేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల పేరిట డ్రామా ఆడుతూ ఎన్నికలు పెట్టలేక మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం,లీగల్‌గా చెల్లుబాటు కాదని తెలిసి, ఇది రాజ్యాంగబద్ధంగా లేదని కోర్టులో చెల్లదని తెలిసి కూడా డ్రామా ఆడిన వైనం, మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలు జరిగిన తర్వాత హైకోర్టు ఎన్నికలు రద్దు చేసిన విషయం తెలిసినా బీసీ రిజర్వేషన్ల డ్రామానురేవంత్ రెడ్డి రక్తి కట్టించారు అన్ని ఈటెల రాజేందర్ తెలియజేశారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం.ప్రభుత్వం తరుపున బలమైన వాదనలు వినిపించడం జరిగింది.ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి,సబ్ కమిటీ వేసి కేబినెట్ ఆమోదించి ,శాసన సభలో చట్టం చేసి గవర్నర్ కి పంపడం జరిగింది..2018 పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేశాం.స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుండి రావాల్సిన నిధులు రావడం లేదు, హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం.సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్. బిఆర్ఎస్, బీజేపీ లు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలి.మా నాయకుడు రాహుల్ గాంధీ నాయక్వతంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తాం అన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు..

# మానవతా మాధుర్యం చాటిన అమరగాణి ఎల్లయ్య దంపతులు

**-గాయత్రి మానసిక దివ్యాంగుల కేంద్రంలో సేవా కార్యక్రమం వైభవంగా**

**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**





ఖమ్మం జిల్లా, చేర్వుమాధవరాం గ్రామం: సమాజంలోని మానసిక దివ్యాంగుల పట్ల ప్రేమ, సహానుభూతి, సేవాభావం ప్రదర్శించటం ద్వారా మానవతా విలువలను సమాజంలో నిలబెట్టే ప్రయత్నం చేశారు చేర్వుమాధవరాం గ్రామానికి చెందిన అమరగాణి ఎల్లయ్య – శ్రీమతి ఎల్లమ్మ దంపతులు. ఈ దంపతులు ఇటీవల గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ – పునరావాస కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. సందర్శన సందర్భంగా వారు పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగ పిల్లలతో కలసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంలో కేంద్రం అంతటా పండుగ వాతావరణం నెలకొంది. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు కవ్వించాయి. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ చట్టు నందిని, సభ్యులు లక్ష్మీనారాయణ, సైదులు, మరియు ఎం.డి. మోసి పారితాల నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ –“దివ్యాంగుల పట్ల సమాజంలో అవగాహన పెంపొందించటం అత్యంత అవసరం. వారిని కేవలం కరుణతో కాకుండా గౌరవంతో చూడటం మన అందరి కర్తవ్యం. అమరగాణి ఎల్లయ్య దంపతులు చూపిన ఈ మానవతా దృక్పథం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం,” అన్నారు. సభ్యులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం వెనుక ఉన్న ఉద్దేశ్యం మానసిక దివ్యాంగుల పట్ల సామాజిక చైతన్యం పెంచటం, వారిలో ఆత్మవిశ్వాసం కలిగించడం, మరియు వారిని సమాజంలో భాగస్వాములుగా మార్చడం అని తెలిపారు. చైర్మన్ చట్టు నందిని మాట్లాడుతూ “మన గాయత్రి కేంద్రం దివ్యాంగులైన పిల్లలకు విద్యతో పాటు సృజనాత్మక నైపుణ్యాలను అందిస్తోంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు వారి మనసుల్లో ఉత్సాహం నింపుతాయి. అమరగాణి దంపతుల సేవా మనసుకు మా సంస్థ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం,” అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా భారీగా పాల్గొన్నారు. పిల్లలతో కలిసి ఎల్లయ్య దంపతులు ప్రేమగా మాట్లాడటం, వారి చేతులు పట్టుకొని సంతోషం పంచుకోవటం చూసి అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. పిల్లల ఆనందం వారి కన్నులలో మెరిసింది. ప్రజలు మాట్లాడుతూ “సమాజంలో ఇలాంటి మానవతా విలువలు కలిగిన వ్యక్తులు పెరిగితే, దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నిండుతాయి. ఎల్లయ్య దంపతుల వంటి వారు సమాజానికి నిజమైన ఆదర్శం,” అని ప్రశంసించారు. సంస్థ తరఫున పాల్గొన్న సభ్యులు ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఉన్నవారికి ‘సహానుభూతి సేవ – సదుద్దేశం’ అనే మూడు విలువలను గుర్తుచేసే ప్రయత్నమని పేర్కొన్నారు. చివరగా ఎల్లయ్య దంపతులు మాట్లాడుతూ “దివ్యాంగులు మన సమాజంలో ఒక భాగం. వారిని ప్రేమతో, ప్రోత్సాహంతో గౌరవిస్తే వారు కూడా సాధారణ వ్యక్తుల మాదిరే అభివృద్ధి చెందగలరు. మనం అందరం కలిసి వారిని ప్రోత్సహిద్దాం,” అని అన్నారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయక వాతావరణంలో ముగిసింది. పిల్లలతో కలిసి దంపతులు చేసిన సంభాషణలు, వారి ప్రోత్సాహ వచనాలు, ఆనంద క్షణాలు హాజరైన ప్రతి ఒక్కరి హృదయాలను హత్తుకున్నాయి. సమాజంలో మానవతా విలువలకు నాంది పలికిన సేవా కార్యక్రమం – అమరగాణి ఎల్లయ్య దంపతులు చాటిన ఉదారత ప్రజల హృదయాలను తాకింది.

# హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు

**-తీర్పును వెలువరించిన మొదటి అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి నారాయణ.**
**-నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకొలేరు ఎస్పి అశోక్ కుమార్.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 9**



మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన సూర దుర్గయ్య వయస్సు 60 సంవత్సరాలు అనే వ్యక్తి గ్రామంలో బండ కొట్టే పనిచేస్తూ జీవించేవాడు.అదే గ్రామానికి చెందిన దారంగుల రాజేశం,దారంగుల రాజు అనే అన్నదమ్ముల తో సూర దుర్గయ్య కు పాత గొడవలు జరుగుతుండేవి.దుర్గయ్య మద్యం సేవించి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి రాత్రి సమయమైనా ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు ఎంత వెతికిన ఆచూకీ దొరకలేదు. 20వ తేదీ 2021 సంవత్సరం బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దునూరు గ్రామ శివారులో గుట్టల ప్రాంతంలో దుర్గయ్య ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముఖం,తలపై బండరాయితో కొట్టి,గాజు సీసాలతో పొడిచి హత్య చేయడం జరిగిందని తెలుసుకోవడం జరిగింది.మృతుని కుమారుడు సూర శేఖర్ ఫిర్యాదు మేరకు బుగ్గారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి సూర దుర్గయ్యను హత్య చేసిన నిందితులు రాజు,రాజేశంగా గుర్తించి వారిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన అనంతరం నిందితుల పై నేరం రుజువు కావడం తో దారంగుల రాజు, దారంగుల రాజేశం అనే నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 15000 రూపాయల జరిమానా విధిస్తూ మొదటి అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి నారాయణ ఈ రోజు తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ మల్లేశం,అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ లు రాంచంధర్ రావు,కోటేశ్వర్, సీఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, సిఎంఎస్ కానిస్టేబుల్ లు రాజు నాయక్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## 25 సార్లు రక్తదానం 4 సార్లు ప్లాస్మా దానం రక్తదానం చేయడంలో రికార్డు సృష్టించిన నేతాజీ శంకర్

**-ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.**
**-రక్త దానంలో రారాజు..మొగసాని శంకర్.**
**-ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సామాజిక సేవ లో ముందడుగు.**

వరంగల్ జిల్లా అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక

ప్రార్ధించే పెదవులకన్న సాయం చేసే చేతులు మిన్న,అన్న పెద్దల మాటలకు ఆయన అక్షర సత్యం చేస్తున్నాడు,ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, సామాజిక సేవ కార్యక్రమంలో ఆదర్శంగా నిలుస్తున్నారు,మొగసాని శంకర్ గీసుగొండ మండలం ఎంఈఓ ఆఫీసులో కాంట్రాక్టు ఆటెండర్ ఉద్యోగిగా విధులను నిర్వర్తిస్తూ,నేతాజీ సర్వీస్ టీమ్. (ఎన్ ఎస్ టి) 2013 లో స్థాపించి గత 13 సంవత్సరాల నుండి సామాజిక సేవ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు,ప్రాణ పాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్న అనేక మందికి రక్త దానం చేస్తూ,తన తోటి వారితో రక్త దానం చేపిస్తూ,ఎందరో ప్రాణాలను నిలుపుతున్నారు,ఇప్పటికే 25 సార్లు రక్త దానం ,4 సార్లు ప్లాస్మా దానం చేసిన మొగసాని శంకర్,20 కి పైగా వాట్సాప్ గ్రూప్ లను ఏర్పాటు చేసుకొని,రక్తం కావాలని ఫోన్ చేస్తే ఏ సమయంలో అయిన వారికి రక్త దానం అందిస్తున్నారు. ,25 మంది తో ఏర్పాటు చేసినటువంటి నేతాజీ సర్వీస్ టీమ్ ఎన్ ఎస్ టి మెంబర్స్ బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి రక్త దానం చేస్తూ,ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు,ఈ క్రమంలో జాతీయ ఉత్తమ సేవ రత్న, స్ఫూర్తి శిఖర జాతీయ విశిష్ట సేవ పురాష్కా ,మహానంది,అంతర్జాతీయ మథర్ తెరిస్సా,డా బి ఆర్ అంబేద్కర్ సేవా పురస్కార అవార్డులను,మాజీ కేంద్రమంత్రి రాష్ట్ర ప్రభుత్వా సలహాదారు డా సముద్రాల వేణు గోపాల చార్యులు, గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, చేతుల మీదుగా కూడా అందుకున్నారు,రక్త దాన చైతన్య యుద్ధంలో మేము సైతం అని,మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ముందుకు



సాగుతున్న నేతాజీ సర్వీస్ టీమ్ అధ్యక్షులు మొగసాని శంకర్ .... ఈ సందర్భంగా ఐ మొగసాని శంకర్ మాట్లాడుతూ ..ఇప్పటి వరకు 25 సార్లు రక్తదానం,4 సార్లు ప్లాస్మా దానం,చేయడం జరిగింది,కరోనతో బాధపడుతున్న వారికి 50 మందికి పైగా ప్లాస్మా దానం దీనితో పాటు,ప్రతి సంవత్సరం గుత్తి కోయ గిరిజనులకు చదువుపై అవగాహన కల్పిస్తూ, వారికి నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తున్నాము,ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్,స్కూల్ బ్యాగ్స్,పరీక్ష సామగ్రి అందిస్తూ,మత్తు పదార్థాలపై రక్త దానం పై అవగాహన కల్పిస్తూన్నాము,నిరుపేద కుటుంబాలకు బియ్యాం నిత్యా వసర సరుకులను అందిస్తూ, నేతాజీ సర్వీస్ టీమ్ ద్వారా,ఇప్పటి 3 వేల మంది కి పైగా ఆపదలో ఉన్న వారికి రక్తదానాన్ని అందించారు,2013 నుండి 2025 వరకు రక్త దానానికి కేరాఫ్ అడ్రస్ గా నేతాజీ సర్వీస్ నిలిచింది, 150 కు పైగా అన్న దాన కార్యక్రమాలను నిర్వహించాము..20 కి పైగా అవార్డులను అందుకున్నారు..ఓ పక్క కాంట్రాక్టు ఉద్యోగి విధులను నిర్వర్తిస్తునే మరో పక్క నేతాజీ సర్వీస్ టీమ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో నిర్వహిస్తున్న మొగసాని శంకర్ సేవ నిరతిని ఉన్నత అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అనేక అవార్డులను రివార్డులు పొందారు, జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి, జాతీయ అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు..2021 గాను తెలుగు- వెలుగు సాహితీ వేదిక వారు మహానంది జాతీయ పురస్కార అవార్డు ను,ఎమ్మెల్యే సుంకే రవి శంకర్,ములుగు జిల్లా యస్ సి కార్పొరేషన్ అధికారి నాగేశ్వరరావు, డీఎస్పీ నాగేంద్ర చారి అందించారు, 2022 గాను రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో




స్ఫూర్తి శిఖర జాతీయ విశిష్ట సేవ పురస్కార అవార్డు ను. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేణుగోపాల చారి , 2023 లో డా బి ఆర్ అంబేద్కర్ సేవా రత్నా అవార్డును,గత తెలంగాణ రాష్ట్ర దివ్యా0గుల అధ్యక్షులు వాసు దేవా రెడ్డి అందించారు.మొగిలి చెర్ల గ్రామానికి చెందిన బరుపాటి అనిల్ కుమార్ ఎన్ ఎస్ టి కార్యదర్శి,వృత్తి.. అరిటాకుల సప్లయ్ పని చేస్తూ...16 సార్లు రక్త దానం చేశారు ,జాతీయ విశ్వ విఖ్యాత కీర్తి పురష్కార అవార్డు గ్రహీత మాట్లాడుతూ.నేను అరిటాకుల వ్యాపారం చేస్తూ%శీ%టను.సామజిక సేవలో యువత ముందుండాలని,రక్త దానం అవయదానం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని,అన్ని దానాల్లో రక్త దానం గొప్పదని,మాకు సహరిస్తున్న మా స్నేహితులందరికి కృతజ్ఞతలు.. మండ సాయి ఎన్ ఎస్ టి 15 సార్లు రక్త దానం చేశారు.. ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు,తల్లిదండ్రులు లేని పిల్లలకు బియ్యం నిత్యావసర సరుకుల ను అందించడం తో పాటు,పుట్టినరోజు, పెళ్లి రోజు జరుపుకుంటున్న వారి సహకారంతో అనాధ ఆశ్రమాలకు అన్న దానం వేసవికాలంలో ప్రయాణికులకు,బాటసారులకు మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తాము, దుగ్గొండి మండలం తొగరాయ్ గ్రామానికి చెందిన చెల్పూరి హరీష్ ఎన్ ఎస్ టి లీగల్ అడ్వైజర్..11సార్లు రక్త దానం చేశారు, వారు మాట్లాడుతూ గ్రామాలలో మా నేతాజీ సర్వీస్ టీమ్ ద్వార,మూఢ నమ్మకాలపై,మధ్య పానం ,డ్రగ్స్ పై అవగాహన సదస్సు లు, హెల్త్ క్యాంపు లు..పర్యావరణం కాలుష్యం పై చెట్లు నాటడం కార్యక్రమలు కూడా నిర్వహిస్తున్నాము..

## కాన్షీరామ్ జీవితం బహుజన విముక్తికి వెలుగు మార్గం

వాంకిడి,అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్షీరామ్ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బహుజన సమాజ్ పార్టీ ని స్థాపించారని"ఒక ఓటు , ఒక నోటు" నినాదంతో ప్రజల పక్కన నిలబడి, ప్రజల సహాయంతో ప్రచారం చేసి రాజ్యాధికారాన్ని సాధించినట్లని వివరించారు. కులాన్ని రాజకీయ ఆయుధంగా ఉపయోగించి బహుజన వాదాన్ని గట్టి పరిచిన తత్వం, ప్రజల భూమిపై హక్కుల జాగ్రత్త గురించి



ప్రశ్నలు పెట్టిన నేతగా పేర్కొన్నారు. మాయవతి ని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేయడం ద్వారా బీఎస్పీ 1996కి జాతీయ పార్టీగా అవతరించిందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌరవ అధ్యక్షులు ఉప్రే జయరాం చెప్పారు. వర్ధంతి సందర్భంగా మండల బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు.సమతా



సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, కార్యదర్శి రోషన్ ఉప్రే , బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే,కోశాధికారి నాగ సేన్ ఉప్రే, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు శ్యామ్ రావు దొండుజి దుర్గే తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**-వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలి.**

సంగారెడ్డి అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు. గురువారం హత్నూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వార్డులను, మెడికల్ స్టోర్ రూమ్ లో మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద



రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అనేక రకాల సౌకర్యాలను కల్పించింది అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడానికి క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసరంగా అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో. తాసిల్దార్, ఎంపీడీవో ,సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బొడ్డెమ్మ (భుల్లాయి) ఉత్సవాలు

వాంకిడి, అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మ (భుల్లాయి)పండుగ నాలుగు రోజులుగా ఉత్సాహంగా జరుగుతోంది. ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా మహిళలు బ్యాండ్ బాజాలతో చికిలి వాగు వద్దకు వెళ్లి మట్టిని తీసుకొచ్చారు.ఆ మట్టితో బొడ్డెమ్మను అందంగా అలంకరించి తయారు చేశారు.నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు.సాంప్రదాయ దుస్తుల్లో యువతులు మహిళలు, బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యం చేశారు.దాంతో కాలనీలో



పండగ వాతావరణం నెలకొన్నది. పండుగలో కాలనీ వాసులు భాగస్వాములయ్యారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-కలెక్టర్ ఎం. హరిత**
**-బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 09)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. బోయినిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

## ఇంటి బకాయిలను సకాలంలో చెల్లించాలి

**- రికార్డులను పరిశీలించిన డీఎల్ పీవో**



ముధోల్,09అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ప్రజలు ఇంటి బకాయిలను సకాలంలో చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని డీఎల్ పీవో లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి ఈవో అన్వర్ ఆలీని పలు వివరాలను అడిగి సలహాలు, సూచనలను అందజేశారు. పలు కాలనీలో తిరుగుతూ శానిటైజేషన్ చేస్తున్న తీరును పరిశీలించారు. గ్రామంలో ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ చే కాలనీలో తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

## మాలల ముద్దుబిడ్డ మున్నాభాయ్‌కు మాల మహానాడు ఘన సత్కారం



తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, (అక్టోబర్ 9):

కొనిజర్ల మండలం, కొనిజర్ల గ్రామానికి చెందిన మాలల ముద్దుబిడ్డ కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమితులైన సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్, జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ కరాటే వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ు "సామాజిక సేవలో ముందంజలో ఉన్న మున్నాభాయ్ గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులవడం మాల మహానాడుకు గౌరవకరం. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాల మహానాడు సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మున్నాభాయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 09, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా శాంతినగర్ కు చెందిన వడ్లూరి రచన అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ప్లాస్టిక్‌పై ఖమ్మం మున్సిపల్ కఠిన చర్యలు

-రూ. 81,500 జరిమానా వసూలు



తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, (అక్టోబర్ 09):

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో అధికారులు గట్టి చర్యలు చేపట్టారు. మేయర్ మరియు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు 37వ డివిజన్‌లోని కస్మా బజార్, కమ్మన్ బజార్ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధం అమలు పై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ సాంబయ్య నేతృత్వంలో జవాన్లు పణికుమార్, రాజు, కోటి, ఆనంద్ కుమార్‌లు కలిసి దుకాణాలను తనిఖీ చేసి, ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్న వ్యాపారులపై కఠినంగా వ్యవహరించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఒక్కో షాపుపై రూ. 10,000 నుండి రూ. 15,000 వరకు జరిమానా విధించి మొత్తం రూ. 81,500 వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. అదనంగా సుమారు 70 కిలోల నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ సాంబయ్య తెలిపారు. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని, ప్రతి పౌరుడు దీనిని అరికట్టడంలో భాగస్వామి కావాలని, భవిష్యత్తు తరాల కోసం పచ్చదనాన్ని కాపాడే బాధ్యత అందరికీ ఉందని ఆయన సూచించారు.

## అంధత్వ సమస్యలపై జాగ్రత్త ఉండాలి

– ముధోల్ కంటి ఆసుపత్రి లో ప్రపంచ దృష్టి దినోత్సవం



ముధోల్,09అక్టోబర్(తెలంగాణ పత్రిక)

అంధత్వ సమస్యలపై జాగ్రత్త ఉండాలని,కళ్ళను మనం జాగ్రత్తగా చూడకపోతే భవిష్య త్తులో చాలా ఇబ్బందులను ఎదురవుతాయని ముధోల్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు రోహన్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ భోస్లే గోపాల్ రావు కంటి ఆసుపత్రి లో ఎల్.వి.ప్రసాద్ ఇన్స్ ట్యూట్ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించి కంటి పరీక్షలను చేసి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వివిధ కంటి జబ్బుల గురించి వివరించారు. ముధోల్ కంటి ఆసుపత్రి సేవల గురించి రైతులు ఆకాష్ తెలియజేశారు. దీంతో వివిధ దేశాల నుండి వచ్చిన ఆర్గనైజేషన్ సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ గంగాధర్, వైద్యులు ఆకాష్, సోనీ థామస్, రవి రంగనాథ్, షాన్ వాజ్ ఖురేశి, నిరంజన్ కుమార్, అక్షయ్ కుమార్, నరేష్ రావు, సందీప్ రావు, శ్రీకాంత్, సాయన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కాన్షీరామ్ పోరాటాలు చిరస్మరణీయం

–ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 09:(తెలంగాణ పత్రిక )



మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లిలో మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల కాన్షీరామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేందర్ సన్నీ,కల్లెపల్లి రవి మాట్లాడుతూ కాన్షీరామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,ఆయన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారసత్వాన్ని అందిపుచ్చుకుని,పీడిత జనులను పాలకులుగా చూడాలన్న అంబేద్కర్ కలను నిజం చేసిన మహాయోధుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు.రామదాసియా చమార్ కులంలో పుట్టి సైంటిస్ట్‌గా ఎదిగి,బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసిన అసమాన వ్యక్తి కాన్షీరామ్ అని ప్రశంసించారు. అనంతరం సహజ కవి,సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతిని,వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్,రజక సంఘ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి,బహుజన నాయకులు గద్దెల వినయ్ కుమార్,రాజన్న, సాతూరి అనిల్,కల్లెపల్లి అశోక్,కల్లేపల్లి కిషోర్,కల్లెపల్లి నెహ్రూ,వినోద్,పొలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై కోర్టు స్టే ఇవ్వడంపై ఆందోళనలో అభ్యర్థులు

ఓదెల అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలంలోని జెడ్పిటిసి ఎంపిటిసి లకు పోటీ చేసే ఆశమహులు వివిధ గ్రామాలకు చేరుకొని తన స్టైల్లో ప్రచారం మొదలుపెట్టారు గత మూడు నెలల నుండి ప్రతి గ్రామానికి వెళ్లి ప్రతి గడపకు వెళ్లి జడ్పిటిసి కి మరియు ఎంపీటీసీ లకు పోటీ చేస్తున్నామని తిరుగుతున్న నాయకులకు కోర్టు స్టే ఇవ్వడంతో దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారని చెప్పకనే చెప్పచ్చు రిజర్వేషన్ ఎలా వచ్చినా పర్వాలేదు పోటీలా ఉంటానే నాయకులు గ్రామాలలో యువకులకు మహిళలకు వివిధ రకాల హామీలు ఇస్తూ కాస్త కూస్తో నజరానా లు ఖర్చు పెట్టి యువతను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్న నాయకులకు కోర్టు స్టే ఇవ్వడంతో నిద్ర పట్టలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు జడ్పిటిసి ఎంపిటిసి వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎలా ముందుకు పోవాలో అర్థం కావడం లేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈరోజు ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ సాయంత్రం స్టే తెలంగాణ స్థానిక సంస్థల ప్రక్రియ బ్రేక్ పడిందని ఎన్నికల కోసం పల్లెల్లో ఏడాదిగా ఎదురు చూస్తుంటే అనేక గందరగోళాలు వివాదాల అనంతరం




ఎట్టకేలకు ఎన్నికల సంఘం ఇటీవల షెడ్యూల్ ఇచ్చింది ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో రెండు రోజులు విచారణ జరుగుతూనే ఉంది తాజాగా గురువారం కోర్టు స్టేయడంతో ఏం చేయాలో అర్థం కాక ఆశామహులు తలలు పట్టుకుంటున్నరూ కోర్టు స్టే ఇవ్వడంతో బీసీలు ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నారా? స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందంటూ బీసీలంత ఏకమై మండల కేంద్రాలలో ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం ! అటు రిజర్వేషన్లు వ్యతిరేకంగా పిటిషన్లు వేసిన వారు తమకు అనుకూలంగా స్టే రావడం ఆనందం వ్యక్తం చేస్తున్నారని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి బీసీలకు 42 శాతం పెంచడంపై హెచ్ సి లో ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది జీవో నెంబర్ 9 తో పాటు విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్ పైన ధర్మాసనం స్టే విధించింది దీంతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ ఏం చేస్తుందని ఉత్కంఠ మారింది ముందే నిర్ణయించుకున్నట్లు ప్లాన్ బి ప్రకారం పార్టీ తరఫున బీసీలకు 42% సీట్లు కేటాయించే అవకాశం ఉంది ఇలా చేయాలంటే మళ్లీ ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సిందే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజిబిజి గందరగోళం లో నాయకులు తలలు పట్టుకుంటున్న కార్యకర్తలు తీవ్ర ఒత్తిడికి లోన్ అవుతున్న హైకోర్టు ఒకవేళ 42 శాతం తీర్పు ఇచ్చి ఎన్నికల నిర్వహిస్తే మళ్లీ ప్రత్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ను కాదని ఎన్నికలకు వెళితే గెలిచిన తర్వాత కూడా సుప్రీంకోర్టు ఎన్నికలను కొట్టివేసే ప్రమాదం ఉన్నందున అభ్యర్థులు ఏం చేయలేని పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ ఎన్నికలు మాకు ఒక అగ్ని పరీక్ష లాగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చివరికి ఏమైతుందో తెలియని పరిస్థితిలో అయోమయంగా ఉందని కొంతమంది అసలు పోటీ చేయమని విరమించుకునే పరిస్థితి ఏర్పడిందని కొంత వాదన వినిపిస్తుంది

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

-బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ..

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 9:

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని , కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామను తలపించిందనీ ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని , పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ



ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

## బీసీలను మరోసారి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ

– నామమాత్రపు చర్యలు చేసి జీవోల పేరుతో నానా యాగి చేసింది కాంగ్రెస్ పార్టీ

– గుంజపడుగు హరిప్రసాద్

–జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి

కరీంనగర్ టౌన్,అక్టోబర్9(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ లోప భూయిష్టమైన విధానాలతో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన 42 శాతం రిజర్వేషన్లు రాకుండా కుట్రలు చేస్తుంది. చిన్న పిల్లవాడికి కూడా తెలుసు ఇంద్ర సనాని కేసులో 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదు అని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పటికీ అసెంబ్లీలో తీర్మానం చేసిన గవర్నర్ అమోదం పొందితేనే అది చట్టంగా మారుతుంది. ఇవి అన్ని తెలిసి కూడ 42 శాతానికి జీవో ఇస్తున్నట్లుగా ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది ఈ రోజు న్యాయస్థానం ప్రభుత్వం ఇచ్చిన జీవో మీద స్టే ఇచ్చింది. ఈ ప్రభుత్వానికి మొదటి నుండి కూడ చిత్తశుద్ధి లేదు అనేది కోర్టు నిర్ణయంతో తరలిపోయింది. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని చెప్పినా కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా చర్యలు చేపట్టింది. దీనిపైన కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి



తీసుకొచ్చి ఈ అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన తరువాత చర్యలు తీసుకుంటే బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా రావలసినటువంటి రిజర్వేషన్ వస్తుంది. కానీ ఇలా కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలను మోసం చేస్తుంది ఎంతో మంది బిసి నాయకులు మొన్న వచ్చిన రిజర్వేషన్ ద్వారా తమకు పోటీ చేసే అవకాశం వచ్చింది అని ఇప్పటికే ఆర్థికంగా ఖర్చు పెట్టి నెత్తినోరు కొట్టుకుని పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ తెచ్చింది.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి కోర్టు స్టే రాగానే ముఖ్యమంత్రి వర్గం సంబరాలు చేసుకుంటున్నారు అంటేనే రేవంత్ రెడ్డి కుట్ర తెలిసిపోతుంది. ఇప్పటికైనా బిసి మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపిలు ఎమ్మెల్సీలు కుట్రలను పసిగట్టి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఈ బీసీ రిజర్వేషన్ అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి కేంద్ర ప్రభుత్వం ద్వారా రాజ్యాంగ సవరణ జరిగితేనే తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేయాలి. ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను, ప్రతిపక్షాలను, ప్రజాసంఘాలను, బీసీ సంఘాలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తేనే బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత వస్తాది తప్ప కాంగ్రెస్ పార్టీ ఎన్ని కపడ నాటకాలు ఆడిన ఇప్పటిలాగే కోర్టుల ముందు వీగిపోక తప్పదు.న్యాయ స్థానాలు కూడ మెజార్టీ ప్రజల వైపు ఆలోచన చేయాలి కానీ మొదటి నుండి బీసీల రిజర్వేషన్ అమలు కాకుండా న్యాయస్థానాలు బిసి వ్యతిరేకంగా తీర్పులు ఇస్తా ఉన్నాయి ఈ దేశంలో అత్యధిక జనాభా బీసీలు ఉన్నారు. బీసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు కోర్టులు కూడా చర్యలు తీసుకోవాలని అప్పుడే రాజ్యాంగం మీద కోర్ట్ మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## పాఠశాలలు, ఏ.టీ.సీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 9, (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ పాఠశాలలు, ఐ.టీ.ఐలలో కొనసాగుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చందూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు, అదే ఆవరణలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. ముఖ గుర్తింపు విధానం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు తీసుకున్నారా అని పరిశీలించారు. విద్యార్థులు కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు. డైనింగ్ హాల్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పనులను పూర్తి చేయించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం బోధన్ పట్టణం, నిజామాబాద్ నగరంలలో ప్రభుత్వ ఐ.టీ.ఐ లకు అనుసంధానంగా ప్రభుత్వం నూతనంగా నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఇంకనూ అవసరం ఉన్న మౌలిక



వసతుల గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఉప్పల్లో మాజీ నక్సలైట్ల ఆవేదన

**-నాడు తుపాకీ పట్టి దొరలను ఎదిరించాం**
**-నేడు అక్రమదారుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చేతిలో మోస పోయాం**
**-పునరావాసం కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలను చిలుకానగర్ కార్పొరేటర్ భర్త కబ్జా చేశాడు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 9 ని ( తెలంగాణ పత్రిక )



నాడు దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా తుపాకీ బట్టి నక్సలైట్లుగా ఉద్యమం చేశాం. ఎంతోమంది పేదలకు న్యాయం చేశాం కానీ నేడు మహానగరంలో మాయగాడి చేతిలో మోసపోయి గోసబడుతున్నామని పలువురు మాజీ నక్సలైట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలువురు మాజీ నక్సలైట్లకు ఉప్పల్ లోని హైకోర్టు కాలనీ సమీపంలో వెయ్యి గజాల ఇంటి స్థలాలను 2003లో తెదేపా గవర్నమెంట్ హోం మంత్రి దేవేంద్ర గౌడ్ సమక్షంలో ఇవ్వడం జరిగింది అప్పటినుంచి వారి స్వాధీనంలోనే ఇంటి స్థలాలు ఉన్నాయి. ఇటీవల చిలుకానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తమ ఇంటి స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలను చేస్తూ తమను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా ఆరోపించారు భూ కబ్జాదారుడు, ఆక్రమణదారుడైన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో తమకు ప్రాణాన్ని కూడా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరుతున్నారు. తమ ప్లాట్ లను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పై 420, ఇతర సెక్షన్ల కింద కేసులో నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు

**- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**
**- పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం**
**- జిల్లాలోని 12 నుండి 15 వరకు పల్స్ పోలియో కార్యక్రమం**
**- పిల్లల బంగారు భవిష్యత్తు కై తల్లిదండ్రులు పల్స్ పోలియో..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 09:




నిండు ప్రాణానికి రెండు చుక్కలు అని పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ నుండి ఈ నెల 12 నుండి 15 వరకు నిర్వహించే పల్స్ పోలియో నిర్వహణ కార్యక్రమం పై జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం భారతదేశంలో, పోలియో రహిత సమాజాన్ని నిర్మానించడానికి 1995లో ప్రారంభించడం జరిగిందని ఆమె అన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు.అయినప్పటికీ పొరుగు దేశాలైన పాకిస్తాన్, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ లలో ఇంకా పోలియో కేసులు నమోదు అవుతున్నందున భారతదేశంలో పోలియో కేసులు నమోదు కాకుండా పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు.అందులో భాగంగా మన హైదరాబాద్ జిల్లాలో ఈ నెల 12 నుండి 15 వరకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, అందులో భాగంగా 12న హైదరాబాద్ లోని 2843 కేంద్రాల్లో పోలియో 0-5 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాధి నివారణకు రెండు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పేర్కొన్నారు.జిల్లాలో ఈ కార్యక్రమంలో 5,17,238 మంది పిల్లలకు పోలియో చుక్కలు అందించనున్నామని స్పష్టం చేశారు. నగరం లో 9,36,016 ఇండ్లల్లో ఉన్న 0-5 సంవత్సరాల గల పిల్లలకు కవర్ చేయడం జరుగుతుందని అన్నారు. పోలియో కేంద్రాలు ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు తెరచి ఉంటాయని, అలాగే తేదీ 13, 14, 15 లలో 11,200 మంది వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్లో 164 హై రిస్క్ ఏరియాల ను గుర్తించడం జరిగిందని తెలిపారు .అపార్ట్మెంట్లు, గృహాలలో ఉండే 0-5 వయస్సుగల పిల్లలున్న తల్లిదండ్రులు తమ పరిధిలో ఉన్నటువంటి పల్స్ పోలియో కేంద్రాలలో తప్పక పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం లో ప్రభుత్వ శాఖల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వాలంటీర్స్, పారా మెడికల్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకుని తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి, డిఎంఓ డాక్టర్ రాములు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కాన్షీరామ్ పోరాటాలు చిరస్మరణీయం

**- ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి**

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 09:( తెలంగాణ పత్రిక )



మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లిలో మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల కాన్షీరామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ, కల్లెపల్లి రవి మాట్లాడుతూ కాన్షీరామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఆయన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, పీడిత జనులను పాలకులుగా చూడాలన్న అంబేద్కర్ కలను నిజం చేసిన మహాయోధుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు. రామదాసియా చమార్ కులంలో పుట్టి సైంటిస్ట్గా ఎదిగి, బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసిన అసమాన వ్యక్తి కాన్షీరామ్ అని ప్రశంసించారు. అనంతరం సహజ కవి,సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్, రజక సంఘ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, బహుజన నాయకులు గద్దెల వినయ్ కుమార్,రాజన్న, సాతూరి అనిల్,కల్లెపల్లి అశోక్,కల్లేపల్లి కిషోర్,కల్లెపల్లి నెహ్రూ, వినోద్, పొలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో మాజీ నక్సలైట్ల ఆవేదన నాడు తుపాకీ పట్టి దొరలను ఎదిరించాం

**- నేడు అక్రమదారుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చేతిలో మోస పోయాం**
**- పునరావాసం కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలను చిలుకానగర్ కార్పొరేటర్ భర్త కబ్జా చేశాడు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )



నాడు దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా తుపాకీ బట్టి నక్సలైట్లుగా ఉద్యమం చేశాం. ఎంతోమంది పేదలకు న్యాయం చేశాం కానీ నేడు మహానగరంలో మాయగాడి చేతిలో మోసపోయి గోసబడుతున్నామని పలువురు మాజీ నక్సలైట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలువురు మాజీ నక్సలైట్లకు ఉప్పల్ లోని హైకోర్టు కాలనీ సమీపంలో వెయ్యి గజాల ఇంటి స్థలాలను 2003లో తెదేపా గవర్నమెంట్ హోం మంత్రి దేవేంద్ర గౌడ్ సమక్షంలో ఇవ్వడం జరిగింది అప్పటినుంచి వారి స్వాధీనంలోనే ఇంటి స్థలాలు ఉన్నాయి. ఇటీవల చిలుకానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తమ ఇంటి స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలను చేస్తూ తమను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా ఆరోపించారు భూ కబ్జాదారుడు, ఆక్రమణదారుడైన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో తమకు ప్రాణాన్ని కూడా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరుతున్నారు. తమ ప్లాట్లను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పై 420, ఇతర సెక్షన్ల కింద కేసులో నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## కొమురంభీం వర్ధంతిని విజయవంతం చేయండి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఈ నెల 12వ తేది ఆదివారం రోజున జరిగే, కొమురంభీమ్ 85వ వర్ధంతిని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాట్ల నాగేశ్వర్ రావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, మహబూబాబాద్ జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షుడు బొల్లి సారయ్య అన్నారు. గురువారం గూడూరులో జరిగిన తుడుందెబ్బ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సారయ్య మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడి, అసువులు బాసిన గోండు బెబ్బులి కొమురంభీం అని, ఆయన పోరాట ఫలితంగానే ఆదివాసీలకు ప్రత్యేక చట్టాలు, ఆదివాసీల స్వయం పాలన కోసం 1/70, చట్టం, పీసా చట్టం లాంటి చట్టాలు వచ్చాయని అన్నారు. అలాంటి మహనీయుని స్మరించుకోవడం ప్రతి ఆదివాసీ బాధ్యతగా తీసుకొని ఆదివారం జరిగే భీం వర్ధంతికి అన్ని ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, సంఘ నాయకులు తాటి సునీల్, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చినుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు



నర్సాపూర్ ప్రతినిధి. అక్టోబర్ 9 తెలంగాణ దినపత్రిక

మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు గ్రామస్తులు పూలమాల సాలువాతో సుహాసిని రెడ్డిని సన్మానించిన అనంతరం కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలక్షేమం కోరుకునే మహిళా నాయకురాలు సుహాసిని రెడ్డి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## సంగారెడ్డి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ట్రాన్స్కో ఏఈ స్వామి



సంగారెడ్డి అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి పట్టణంలో నీ రాజంపేటలో గురువారం నిర్వహించిన బస్తిబాట కార్యక్రమంలో ట్రాన్స్కో ఏఈ స్వామి మాట్లాడుతూ, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు విద్యుత్తు సంబంధించి ఎలాంటి సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన సంగారెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. రాజంపేట కాకుండా ఏ బస్సులోనైనా ఎక్కడ ఇబ్బంది ఉన్నా ట్రాన్స్కో సిబ్బంది అందుబాటులో ఉంటారని దీనికి సంబంధించిన విషయాలు మాకు తెలిస్తే పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు.

## విస్తృతంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు చేసి ప్రారంభించిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక)

రేకుర్తి బుడిగె జంగాల కాలనీలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్దారుల ఇండ్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఉన్న చివరి లబ్దిదారుని వరకు ఇండ్లు మంజూరు చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలో ఆలస్యమైనందున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి కాలేదని మిగిలిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.భూమి పూజ చేసుకున్న లబ్ధిదారులు తూర్పలా పోచవ్వ,పర్వతం స్వప్న,కళ్లెం అంజవ్వ, చింతల లక్ష్మి. ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్, పర్వతం మల్లేశం, అస్తపురం తిరుమల, మ్యాక శ్రీనివాస్, దుబ్బుల రాజయ్య, లింగంపల్లి లచ్చాయ్యా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రపూరీ ఎక్స్టెన్షన్ రోడ్ పనుల కోసం కలెక్టర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )

కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి ఎక్స్టెన్షన్ లో 24 లక్ష రూపాయల నిధులతో మంజూరు ఐన సీసీ రోడ్డు నీ ప్రభుత్వ స్థలం వుండడంతో ఎం ఆర్ ఓ రోడ్డు పనులు ఆపడం జరిగింది. వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చోరువతో గురువారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ఐఏఎస్ ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తానని అధికారులు తొందరగా పనులు పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ కాలనీ అధ్యక్షులు సంతోష్ నాగేశ్వర్ రావు, బద్రయ్య, రామకృష్ణ రెడ్డి, దామోదర్ , కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్



**కామారెడ్డి, అక్టోబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో ఉన్నటువంటి అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్-ఏటిసిను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి ఏటిసిలో ఉన్నటువంటి అధునాతనమైన మిషన్స్ యొక్క పనితీరు గురించి తెలుసు కోవడం జరిగింది. తదనంతరం విద్యార్థులతో ట్రైనింగ్ ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అధునాతనమైన నైపుణ్యాల ను ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చుకొని భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయికి చేరు కోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తాడ్వాయి ఐటిఐ ప్రిన్సిపల్ జి కనకయ్య, ఇన్చార్జి రమేష్, సిబ్బంది వెంకట రమణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులను సత్కరించిన పాల్వంచ పిరమిడ్ మెడిటేషన్ ఆర్గనైజేషన్



**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక )**

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు సతీమణి విమలాదేవి, దంపతులను పాల్వంచ పిరమిడ్ మెడిటేషన్ ఆర్గనైజేషన్, ఆధ్వర్యంలో సత్కరించారు. గురువారం పాత పాల్వంచలోని, కొత్వాల, స్వగృహంలో పిరమిడ్ సభ్యులు, పౌర్ణమిధ్యానం, నిర్వహించారు. ఈ సందర్భంగా ,కొత్వాల దంపతులను పిరమిడ్ సభ్యులు శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పిరమిడ్ మెడిటేషన్ సభ్యులు ఎలమద్ది నాగేశ్వరరావు, సుధాదేవి, సరస్వతి, చారుగుండ్ల, కుసుమకుమారి, సత్యవతి, నరిగే, సుజాత, అరుణ, పసుమర్తి పద్మజ, లీల, గౌరీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదానం.





**కోదాడ : అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)**

కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం పెద్ద మోదుగుపల్లి గ్రామానికి చెందిన కనగాల కోటయ్య తులసమ్మ కుటుంబ సభ్యులు గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు అన్నదానం నిర్వహించే దాతలు ముందుగా పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. దేవాలయ కమిటీకి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కనకాల కోటయ్య తులసమ్మ దంపతులు కుమారుడు పుల్లారావు, రజిని, లహరి, అల్లుడు రవితేజ, శ్రావణి, ఆర్వీ లు దాతలు గా వ్యవహరిస్తూ అనదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ, రమేష్, రామారావు, సుబ్బారావు, గురవయ్య, ఏదులాపురం శ్రీనివాస్ రావు, సాయి శర్మ, శేషు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశం

**- కోటగిరిలో రైతుల బోనస్ సొమ్ము కాజేసిన మాజీ ప్రజా ప్రతినిధులు.**

**- విచారణ అధికారిని వెంటనే మార్చాలని డిమాండ్.**

**కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 9.**

కోటగిరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు తేల్ల రవికుమార్ మాట్లాడుతూ పంటలను పండించిన రైతులకు బోనస్ వచ్చిందంటే సంతోషం ఆనంద వ్యక్తం చెయ్యాలి కానీ, వరి పంట పొలాలను పండించని వ్యక్తులకు బోనస్ వచ్చిందంటే ఆనంద పడాలో బాధపడాలో అర్థం కావడం లేదని అన్నారు.



బోనస్ వ్యవహారంలో విచారణ అధికారి నిజా నిజాలు తేల్చకపోవడంపై బిఆర్ ఎస్ నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు గుర్తించి బోనస్ డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.పంట పండించిన రైతులకు బోనస్ రాలేదన్నారు. రైస్ మిల్లర్ల యజమానులతో కుమ్మక్కై మాజీ ప్రజా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యుల ఖాతాలలో బోనస్ డబ్బులు జమ కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విచారణ అధికారి వారి నుండి బోనస్ డబ్బులను రికవరీ చేసి ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల నిజామా బాద్ కలెక్టర్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో కార్యక్రమా లు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వల్లేపల్లి శ్రీనివాసరావు మోరే కిషన్ గజేందర్ దేవేందర్ సమీర్ గంగా ప్రసాద్ గౌడ్ చిన్న అరవింద్ నజీర్ పాల గంగారం బ్యాగరి మారుతి ఆయ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల కేంద్రాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ,అక్టోబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ఎంపీటీసీల జడ్పిటిసిల ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కామారెడ్డి జిల్లాల్లోని నామినేషన్ కేంద్రాల ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం సందర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం తాడువాయి మండలంలోని మండల కార్యాలయంలో గల నామినేషన్ కేంద్రాలను వాటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్ని ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఎన్ని సెంటర్లు ఏర్పాటు చేసినారు ఏవిధంగా నామినేషన్‌లు తీసుకుంటున్నారు అన్న విషయాలను ఎంపీడీవో ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గరికి వెళ్లి ఏర్పాట్లను





క్షుణ్ణంగా పరిశీలించారు. రోజువారీగా చేపట్టే కార్యక్రమాలను అర్వోలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పిటిసి నామినేషన్ కేంద్రాన్ని సైతం పరిశీలించి ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు అంతేకాకుండ నామినేషన్ వేసే వాళ్ళకి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసినహెల్ప్ డెస్క్‌ను పరిశీలి ంచారు ఎన్నికల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రంలో గల ఏటీసీ సెంటర్ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా సెంటర్లో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడంతో రోడ్డు మరమ్మత్తులు మరియు రోడ్డు ఏర్పాటుకు ప్రపోజల్స్ పంపాలని ఎమ్మార్వో ని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎమ్మార్వో శ్వేతా, ఎంపీ ఓ సవిత, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు దుర్గాప్రసాద్, రామస్వామి రామస్వామి,నర్సిలు, మధు, ఆర్ ఐ హారిక, హనుమద్లు,రాజేశ్వర్, కల్పన, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా నిరాశేనా బీసీ ఆశావహులకు ఆశనిపాతం

**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 9, తెలంగాణ పత్రిక**

హైకోర్టు స్టేతో తెలంగాణాలోని బీసీలు ఆశావహులు తీవ్ర నిరాశకు గురయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. జీవో 9 అమలును నిలిపి వేస్తూ మధ్యం తర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిం చింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు గానూ దాఖలుకు పిటిషనర్ లకు రెండు వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాలపాటు నిలిచిపోయింది.. బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.. ఇప్పటికే నోటిఫికేషన్ జారీ అయ్యింది.. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైంది.. సుప్రీంకోర్టులో జరిగిన పరిణామంతో ఎన్నికల ప్రక్రియపై అందరికీ మళ్ళీ వచ్చిన విశ్వాసం పెరిగింది వాస్తవానికి అక్కడే బ్రేక్ పడుతుందని అంతా భావించారు. కానీ బంతి తిరిగి హైకోర్టు కే చేరింది. అయితే ప్రభుత్వం నుంచి ఎన్నికలకు ముందడుగు పడిన నేపథ్యంలో ఇక ఎన్నికలు ఆగవని మళ్ళీ అంతా అనుకున్నారు.. కానీ హై కోర్టు నిర్ణయంతో సీన్ మొత్తం మారిపోయింది. బీసీ ఆశావహులలో అశనిపాతంలా తయారైంది పరిస్థితి.. హై కోర్టు ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియకు సంబంధించిన జీవో తో పాటు ఎన్నికల ప్రక్రియపై కూడా స్టే విధించడంతో ఇప్పుడు రాజకీయం ఒక్కసారిగా స్తబ్దుగా మారిపోయింది.. మధ్యలో దసరా పండుగ రావడంతో ఆశావహులు అందులో బీసీ లు గ్రామాల్లో పెద్ద ఎత్తున సందడి చేశారు. అంతటా పెద్దఎత్తున ఖర్చులు కూడా చేసుకున్నారు. ఎన్నికల పండుగలా దసరా మారింది అనడంలో కూడా అతిశయోక్తి కాదేమో ఆశావహులు తప్పించుకోలేని పరిస్థితి.. వర్గీయులు జనాలు ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరినీ సంతృప్తి పరిచే వ్యూహ ప్రతివ్యూహాలు సింహ భాగం గ్రామాల్లో అమలయ్యాయి.. దీంతో పండుగ కాస్త ఖర్చులు బానే చేయించింది.. ఇప్పుడు మరో 10 రోజుల్లో దీపావళి సందడి కూడా వస్తున్న తరుణంలో తప్పని పరిస్థితుల్లో ఆ పండుగకు కూడా ఆశావహులు ఓటర్లను తమ వర్గీయులు ముఖ్య నాయకులు కార్యకర్తలను ప్రసన్నం చేసుకోవడం కోసం అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఇంతలోనే ఎన్నికల ప్రక్రియకు మొత్తం ఒక్కసారిగా బ్రేకులు పడటంతో అంతా నిరాశలో మునిగిపోయారు.. ఈ పరిస్థితులు అటుంచితే చాలా కాలంగా ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆశావహులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీలు వేయికళ్ళతో ఎదురు చూపులు కనిపించాయి. ఇంతలో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ల తీర్మానం జీవో ఎన్నికల నోటిఫికేషన్ చకచకా జరిగిపోయాయి.. ఇక జడ్పీ చైర్మన్ కుర్చీ నాదే జడ్పీటీసీ ఎంపీటీసీ నేనే సర్పంచ్ నేను కాక ఇంకెవరు అని ఎవరికి వారు కలలు కనడం ప్రారంభించారు.. బీసీ రిజర్వేషన్ నిర్ణయంతో బీసీలకు రిజర్వేషన్లు వచ్చిన చోట ఆహా మనకు మంచి రోజులు వచ్చేశాయి అని ఆశించారు. ఎవరికి వారే తమ వ్యూహ ప్రతివ్యూహాల్లో తలము నకలయ్యారు. బీసీ రిజర్వేషన్ లపై వెనక్కి తగ్గేది లేదని తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ సైతం ప్రకటిం చింది. కానీ ఇప్పుడు ఒక్కసారిగా ఎన్నికల ప్రక్రియకు అకస్మాత్తుగా బ్రేక్ పడటంతో అంతా షాక్‌కు గురయ్యారు. ఇప్పుడెలా అని గ్రామాల్లో అంతా చర్చించుకుంటున్నారు. ఆరు వారాలకు పైగా వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత కూడా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం తరఫున ఎలాంటి చర్యలు ఉంటాయి ప్రభుత్వం ఏం చేయబోతోంది అనే చర్చ మొదలైంది.. చూడాలి..

# బిజెపిలో భారీగా చేరికలు



**- ప్రధాని మోడీ పరిపాలనకు ఆకర్షితులవుతున్నారు**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్**

**ఆత్మకూరు అక్టోబర్ 09, (తెలంగాణ పత్రిక):**

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ సుపరిపాలన కు ఆకర్షితులై పలువురు బిజెపిలో చేరుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు గురువారం ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామం పార్టీలకు చెందిన కుక్కమూడి రవీందర్,కుక్కమూడి కుమారస్వామి బిజెపిలో తీర్థం పుచ్చుకున్నారు. వారిని బిజెపిలోకి ఆహ్వానించిన బిజెపి కండువాలు కప్పారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని



సూచించారు. జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్ మాజీ జడ్పీటీసీ టీంగిలికారి సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి రవ్వ శివప్రసాద్ మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు ఇర్సడ్ల సదానందం ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ముద్దెర గోపాల్ కోడెపాక రాజు కొమ్ముల ప్రవీణ్ నకినబోయిన రమేష్ బత్తిని వీరస్వామి మండల ఉపాధ్యక్షులు పూజారి రవి బీజేవైఎం అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి బత్తిని రాజశేఖర్ గోనె రాజ్ కుమార్ నాకతీ యుగేంధర్ నామాని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ పార్టీ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా

- బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన ముఖ్యమంత్రి.
- గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు.
- 55ఏళ్ళు కేంద్రంలో అధికారంలో ఉండి ఏనాడైనా బిసి రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడిందా.
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక



బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 55 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులతో డిల్లీ వేదికగా కోట్లాట పెట్టండి.కలిసి రావడానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధం..మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారు తప్ప, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంతు రెడ్డి, తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపండి. మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడండి. పార్లమెంట్ లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చండి. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయండి. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించండి. ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుంది. ఢిల్లీని నిలదీస్తుంది.

# సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- పాలకుర్తి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిటిసి జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )





సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పాలకుర్తి జడ్పిటిసి, పాలకుర్తి తక్కలపల్లి బసంత్ నగర్ ఎంపిటిసి స్థానాలకు పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ప్రీ సర్టిఫికేషన్ డెస్క్, నామినేషన్ ఫారం మంజూరు డెస్క్ , కంప్యూటర్ డెస్క్ పరిశీలించిన కలెక్టర్ అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు అనుమతించ రాదని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జగన్మోహన్ రెడ్డి జడ్పీటీసీ తహసిల్దార్ సునీత, ఎంపీడీఓ రామ్మోహన్, ఎంపీవో సుదర్శన్, మండల ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన మాచారెడ్డి మాజీ ఎంపీపీ

కామారెడ్డి ,అక్టోబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎల్లంపేట గ్రౌండ్లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్కు మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఆరు టీములతో ప్రారంభించి చివరి ఫైనల్ రెండు టీములు గురువారం ఇట్టి ఆరు టీములకు స్పాన్సర్గా లోయపల్లి నర్సింగ్ రావు 75 వేల రూపాయలు, క్రీడాకారులకు స్పాన్సర్ గా అందజేశారు. ప్రతిరోజు క్రీడాకారులకు నిత్య అన్నదాన సౌకర్యం కల్పించారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రథమ బహుమతిగా 20 వేల రూపాయలు క్రికెట్ కప్పు, ద్వితీయ బహుమతిగా 10 వేల రూపాయలు, క్రికెట్ కప్ పెట్టారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు క్రీడాకారులతో కలిసి బ్యాట్బాల్ చేతపట్టి తన క్రీడా స్ఫూర్తిని చాటారు. నర్సింగ్ రావు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు జెర్సీ స్పాన్సర్లుగా చంద్రు నాయక్, సంతోష్ నాయక్ దినేష్, కములు నాయక్, డీలర్ లక్ష్మీరాజం, భాస్కర్ నాయక్, జబ్బర్ నాయకులు క్రీడాకారులకు టీ షర్టు అందజేశారు. ఎస్ ఆర్ టీం వారియర్స్ కెప్టెన్ శ్రీను, ఏ ఆర్ పి టైగర్స్ టీం కెప్టెన్ సుబ్బు, ఎన్ ఎమ్ టీ కింగ్స్ కెప్టెన్ సురేష్, బి.ఆర్.టి వారియర్స్ కెప్టెన్ తిరుపతి, రెడ్డి టీం వారియర్స్ కెప్టెన్ రెడ్డి, జెబ్బర్ జాగ్వర్ వారి స్టీమ్ కెప్టెన్ నవీన్ జట్టులు ఇట్టి టోర్నమెంట్లో పాల్గొన్నాయి. ఫైనల్ గా జబ్బార్ జాగ్వర్ టీం నవీన్ జట్టు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి ఎన్ ఎం టి కింగ్స్ శ్రీను జెట్టులకు, నర్సింగ్ రావు బహుమతులు తన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు వెంట ఎల్లంపేట గ్రామ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, వివిధ గ్రామాల పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం



- భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ, మహిళా అధ్యక్షురాలు, తోట దేవి ప్రసన్న

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో అఖిల భారత మహిళా కాంగ్రెస్ పిలుపుమేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు,ఆదేశానుసారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ, మోడీ పాలనలో ప్రజాస్వామ్యము ప్రమాదంలో ఉండి ఎన్నికల సంఘం బిజెపి కనుసనల్లో పనిచేస్తుంది. రాహుల్ గాంధీ, పోరాటానికి మద్దతుగా ప్రజలందరూ ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమంలో భాగం కావాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు, బడుగు కృష్ణవేణి, అందరూ భాగస్వాములై సంతకాల సేకరణలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు

## పోస్టల్ సేవల పై రబింద్ర పాఠశాల విద్యార్థులకు అవగాహన



ముధోల్, 09 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

జాతీయ పోస్టల్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ప్లే స్కూల్ విద్యార్థులు గురువారం ముధోల్ పోస్టాఫీసును సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టల్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. విద్యార్థులు ఉత్తరాలను ఎలా రాయాలి. ఎలా పంపాలి, చిరునామా, పిన్ వివరాలపై పోస్టల్ అధికారులు వివరించారు. పోస్ట్ ఆఫీస్లో జాతీయ పొదుపు పత్రం, కిసాన్ పత్రం ఏటీఎం, ఖాతాలాంటి సర్వీసులతో పాటు సుకన్య సమృద్ధి యోజన, జనరల్ భీమా,పింఛన్ వంటి సేవలను అందిసున్నట్లు వివరించారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయి నాథ్ మాట్లాడారు. భారత తపాల వ్యవస్థ 1764 లో ప్రారంభమై ందన్నారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ ఇన్చార్జి హేమలత తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలి





పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)

డ్రగ్స్ నిర్మూలన కోసం సంఘటితంగా పోరాడాలని, సమాజ శ్రేయస్సుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషిచేసి మాదకద్రవ్యాల నివారణకు పాటుపడాలని జిల్లా న్యాయమూర్తి స్వప్నారాణి అన్నారు. జిల్లా కేంద్రంలో నశా ముక్త్ భారత్ అభియాన్ అద్వర్యంలో గురువారం అయ్యప్పగుడి చౌరస్తాలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. యువత మత్తుకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఫ్యాషనుగా మొదలై అలవాటుగా ఆ తర్వాత వ్యసనంగా మారి ప్రాణాలను హరించేస్తుందని హెచ్చరించారు. అనంతరం మత్తు ప్రభావ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి.గజ్జి క్రిష్ణ, సీ.ఐ ప్రవీణ్, ఎస్.ఐ మల్లేష్, న్యాయవాది ఝాన్సీ, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమ, సఖి సీఏ స్వప్న, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ అరుణ, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లోని బీసీల ను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కొరపల్లి రాజేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక



తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ కావాలి అంటే తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి దాన్ని తొమ్మిదవ షెడ్యూల్ చేర్చితే 31బి పకారం రాజ్యాంగ రక్షణ ఉంటుంది చేయాలి అనుకుంటే ఇలా చేస్తే సాధ్యం అవుతుంది కానీ రాష్టంలో ఆలా లేదు బీసీలకు నిజాయితీగా రిజర్వేషన్ ఇవ్వాలి అనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే ఈ విధంగా అయితే సాధ్యం కాదు ప్రభుత్వానికి తెలిసి కూడా బీసీ ప్రజల్లో ఏదో సానుకూల సాధించాలని ఇలాంటి ప్రయత్నాలు అంతకుమించి ఇందులో ఏమి ఉండదు జీవో లతో రాజ్యాంగాన్ని మార్చే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండదు అని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని బీసీ ప్రజల మీద ప్రేమ ఉన్నట్టు నటిస్తుంది తప్ప ఇలాంటి ఆలోచన ఇప్పట్లో లేనట్టే స్థానిక సంస్థలు కూడా వాయిదా పడే అవకాశం ఉంది అని కాకతీయ యూనివర్సిటీ రజక సంఘం విద్యార్థి కొరపల్లి రాజేష్ అన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్

- జీవో నెంబర్ 9 పై స్టే విధించిన హైకోర్టు




పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )

నేడు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల కమీషన్ విడుదలకు బ్రేక్. తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై నేడు మరికొన్ని వాదనలు ఏజీ సింఘ్వీ వినిపించారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలని, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు హైకోర్టును కోరారు. అయితే. దీంతో మరికాసేపట్లో యథాతథంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల కమీషన్ విడుదలకు బ్రేక్ పడింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో 9పై హైకోర్టు తీర్పు ఉత్కంఠ. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్లపై స్టే విధించిన హైకోర్టు. తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై ముగిసిన విచారణ .జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టేనాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ. తరువాత రిప్లైస్ దాఖలు చేసేందుకు పిటిషనర్లకు 2 వరాల సమయం ఇచ్చిన హై కోర్టు.

## ఎన్నికలకు ముందు చేసిన హామీలను నిలబెట్టుకోవాలి

మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక అక్టోబర్ 9

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చేసిన హామీలను నిలబెట్టుకోవాలని మాజీ మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన హామీలన్నిటిని నెరవేర్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువయేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక):



2వ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేర్యాల మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ ప్రక్రియను జిల్లా సాధారణ పరిశీలకుడు కె. చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ జరగాలని, ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయం చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## కొమురంభీం వర్ధంతిని విజయవంతం చేయండి

-తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఈ నెల 12 వ తేది ఆదివారం రోజున జరిగే, కొమురంభీమ్ 85వ వర్ధంతిని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాట్ల నాగేశ్వర్ రావు, తుడుండెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, మహబూబాబాద్ జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షుడు బొల్లి సారయ్య అన్నారు. గురువారం గూడూరులో జరిగిన తుడుందెబ్బ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సారయ్య మాట్లాడుతూ... జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడి, అసువులు బాసిన గోండు బెబ్బులి కొమురంభీం అని, ఆయన పోరాట పలితంగానే ఆదివాసీలకు ప్రత్యేక చట్టాలు, ఆదివాసీల స్వయం పాలన కోసం 1/70, చట్టం, పీసా చట్టం లాంటి చట్టాలు వచ్చాయని అన్నారు. అలాంటి మహనీయుని స్మరించుకోవడం ప్రతి ఆదివాసీ బాధ్యతగా తీసుకొని ఆదివారం జరిగే భీం వర్ధంతికి అన్ని ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు,యువజన సంఘాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, సంఘ నాయకులు తాటి సునీల్, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటీసీ కేంద్రాల ద్వారా నైపుణ్య శిక్షణ
- 15 రోజులలో క్రిటికల్ కేర్ భవనం పనులు పూర్తిచేసి అప్పగించాలి
- రామగుండంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిది అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )

రామగుండం ప్రాంతంలో విద్య వైద్య శాఖల పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రం, ఎన్. టి .పి .సి లోని సాయి విద్యాలయం, పీకే రామయ్య కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గాంధీ పార్క్ లోని మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాల, క్రిటికల్ కేర్ ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, సదరన్ క్యాంప్ నిర్వహణ పనులను కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామగుండం ఐటిఐ లోని ఏటిసి కేంద్రంలో కోర్సులకు తగిన విధంగా యంత్రాల బిగింపు ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏటిసి రామగుండం లో 100% ప్రవేశాలు పూర్తి కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించి మంచి ఉపాధి లభించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంలోలి పెండింగ్ ఉన్న కలరింగ్, ఫ్లోరింగ్ వంటి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. గాంధీ పార్క్ ఏరియాలోని ఉర్దూ మీడియం పాఠశాల, బాలికల పాఠశాలకు మంజూరు చేసిన నిధులను వినియోగించుకొని చేపట్టిన భవన నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఉర్దూ మీడియం పాఠశాల వద్ద ఉన్న పాత భవనాన్ని పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. 15 రోజుల



వ్యవధిలో 50 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. సదరన్ క్యాంప్ నిర్వహణ పనులు వారం రోజులలో పూర్తిచేసి దివ్యాంగులకు సదరన్ క్యాంపు ల నిర్వహణ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏటిసి వైస్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మీ నారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, ఏఈ విక్రం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల టెండర్లకు దరఖాస్తులు కరువు...

-గతేడాది 1.31 లక్షల దరఖాస్తులు,
-తెలంగాణలోని 2620 మద్యం దుకాణాలకు ఈసారి 1581 మాత్రమే...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 09:

ప్లీజ్ దరఖాస్తు చేసుకోండి, మద్యం వ్యాపారాన్ని మించినది ఇంకోటి లేదంటూ ఎక్సైజ్ శాఖ అధికారుల ప్రచారం.అయిన స్పందన లభించని అధికారుల ఆవేదన చెందుతున్నారు. తెలంగాణలో మద్యం దుకాణాల గడువు ముగుస్తుండడంతో కొత్త టెండర్లకు దరఖాస్తులను పిలిచిన ప్రభుత్వం.గతేడాది 1.31 లక్షల దరఖాస్తులు రాగా,తెలంగాణలోని ఈసారి ఓపెన్ క్యాటగిరిలో 1834 మద్యం దుకాణాలకు 992 దరఖాస్తులు, గౌడ్‌లకు



కేటాయించిన 393 దుకాణాలకు 223 దరఖాస్తులు ఎస్సీలకు కేటాయించిన 262 మద్యం దుకాణాలకు 55, ఎస్టీలకు కేటాయించిన 131 షాపులకు 13 మొత్తంగా 2620 మద్యం షాపులకు రెండు వారాలుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నా, కేవలం 1581 దరఖాస్తులే రావడంతో ఆశ్చర్యానికి గురవుతున్న ఎక్సైజ్ అధికారులు.ఈ ఏడాది కూడా మద్యం టెండర్ల దరఖాస్తులు భారీగా వస్తాయని, దాదాపు 3వేల కోట్ల ఆదాయాన్ని అంచనా వేసిన ప్రభుత్వం.మద్యం దరఖాస్తు ధరను గత ఏడాది 2 లక్షలు ఉండగా దాదాపు 50 శాతం పెంచి 3 లక్షలు చేయడంతో వ్యాపారులు ఆసక్తి చూపడంలేదని విమర్శలు,దరఖాస్తుల స్వీకరణకు కేవలం 10 రోజుల గడువు మాత్రమే ఉండడంతో ప్రభుత్వ ఆదాయం అంచనాలు చేరుకోవాలంటే కనీసం రోజుకు 10వేల దరఖాస్తులు రావాలని అధికారుల వెల్లడి.గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి భారీగా దరఖాస్తులు తగ్గాయని పేర్కొన్న ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు..

# జిల్లాకు చేరుకున్న స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు

వరంగల్ జిల్లా అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక

స్థానిక ఎన్నికల నేపథ్యంలో వరంగల్ జిల్లాకు సాధారణ పరిశీలకులు శృతి ఓఝా ఐఏఎస్, వ్యయ పరిశీలకులు డి శ్రీనివాస్ లు గురువారం వరంగల్ జిల్లాకు చేరుకోగా వారికి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ సంధ్యారాణి పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది శిక్షణ , ఎస్ ఎస్ టి, చెక్



పోస్టుల ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సజావుగా పోలింగ్ నిర్వహణకు తీసుకొంటున్న చర్యలు, శాంతి భద్రతలు, ఎన్నికల వ్యయ , తదితర అంశాలపై




వివరించారు.జడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల విధానాన్ని తెలుసుకోనున్నారు.

# సమాచార హక్కు చట్టం పట్ల ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలి

-డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్.

ఆత్మకూర్ అక్టోబర్ 09, (తెలంగాణ పత్రిక):

సమాచార హక్కుచట్టం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స.హ చట్టం అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోని,అక్రమ అవినితిని నిర్మూలించాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, పిలుపునిచ్చారు.గురువారం ఆత్మకూరు మండల కేంద్రములో డిబిఎఫ్ ఆద్వర్యంలో సమాచార హక్కు చట్టం 20 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా పరిరక్షణ వారోత్సవాల ప్రచారోద్యమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, 2005, ఆర్టిఐ అనేది ప్రభుత్వ రంగ సంస్థల పౌరులకు అధికారాన్నిచ్చే చట్టమే ఈ నెల 5 నుండి 12 వరకు జరుగుతున్న వారోత్సవాలలో బాగంగా ప్రజలు,ప్రజాస్వామిక




వాదులు,విద్యార్థులు, మేదావులు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తూ అవినీతిని అరికట్టడానికి సమాచార హక్కు చట్టం సహాయపడుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం, భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని, రికార్డులను కోరవచ్చు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత, జవాబుదారీతనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. పౌరులు లిఖితపూర్వకంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాలన్నారు. కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తాయన్నారు. సమాచార హక్కు చట్టాన్ని నిరుగార్చటానికి మరొక చట్టాన్ని తిసుకొచ్చి ప్రజల దగ్గర కు వస్తున్న సమాచారాన్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుందన్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా పౌర సమాజం స్పందించి తిప్పికొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, నాయకులు సదానందం, స్వామీ,అయిలయ్య, బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ‘ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు’

సదాశివనగర్, అక్టోబర్9(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కామారెడ్డి జిల్లాలో నిర్వహించిబడిన అండర్ 19 రాష్ట్రస్థాయి కమిటీ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఎంపిక కావడం జరిగింది.కళాశాలకు బైపీసీ గ్రూప్ కు చెందిన కళ్లెం సౌందర్య,నేనావత్ చరణ్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.రాష్ట్ర స్థాయిలో సెలక్షన్ అయిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్,పీడీ రాజేందర్,ఉపాధ్యాయులు అభినందించారు.



## రామేశ్వర బండలో లేఔట్ వివాదం -మొదటి లేఔట్ యజమానులకు న్యాయం చేయాలని బాధితుల డిమాండ్

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక**

పటాన్చెరు మండలం రామేశ్వర బండ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 183, 184, 221 కలిపి మొత్తం 42 ఎకరాల్లో 1985లో లేఔట్ చేశారు. అనంతరం 2005లో రెండో లేఔట్ కూడా నమోదు చేసినట్లు సమాచారం. సర్వే నంబర్ 221లో 14 ఎకరాలు 10 గుంటల భూమికి లేఔట్ చేసినప్పటికీ, వాస్తవానికి 12 ఎకరాలకు మాత్రమే మ్యూటేషన్ చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ నేపథ్యంలో,


సాయి సూర్య ఎన్క్లేవ్ మొదటి లేఔట్ యజమానులు

కోర్టును ఆశ్రయించగా, కోర్టు 2025 సెప్టెంబర్ 18న స్టే ఆర్డర్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. అయినా పంచాయతీ అధికారులు, మండల అధికారులు ఆ భూమిపై తమకే అధికారం ఉందంటూ ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు. తమ స్థలంలో కంటైనర్ వేయడానికి ప్రయత్నిస్తే, రెండో లేఔట్ చేసిన వ్యక్తులు అడ్డుకునే ప్రయత్నం చేశారని, దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# “కాంగ్రెస్ సర్కార్ కు గుణపాఠం చెప్పాలి!

**-ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్.**
**-అడ్లూర్ ఎల్లారెడ్డిలో బాకీ కార్డుల పంపిణీ.**
**సదాశివనగర్, అక్టోబర్9(తెలంగాణ పత్రిక):**

అలవికాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుకు స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పిలుపునిచ్చారు.గురువారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....కాంగ్రెస్ 22 నెలల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని,ప్రభుత్వంపై పల్లెల్లోని జనం దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు.ఎన్నికల్లో ఓటుతో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని సూచించారు.ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల



పేరుతో ప్రజలను కాం గ్రెస్ మోసం చేసిందన్నారు.మర్చిపోయిన హామీలను గుర్తు చేయాలనే ఉద్దేశం తో ప్రజల వద్దకు బాకీ కార్డులు తీసుకొచ్చామన్నారు.అమలుకాని హామీలతో,మోసపూరిత మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు భరోసా,రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందన్నారు.వృద్ధులకు రూ.4 వేల పింఛను,దివ్యాంగులకు రూ.6 వేలు పింఛను ఇస్తామని మోసం చేసిందన్నారు.మహిళలు,విద్యార్థినులు,నిరుద్యోగులు, ఆటో కార్మికులు,రైతు కూలీలను మోసం చేసిన దుర్మార్గ పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు.ఎన్నికలు ఎప్పుడొచ్చిన గుణపాఠం చెప్పేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింలు,తాడ్వాయి సొసైటీ చైర్మన్ కపిల్ రెడ్డి,గిరిజన నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ నాయక్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్,నాయకులు బుచ్చయ్య,అశోక్ రెడ్డి,రవీందర్ రెడ్డి,గైని రమేష్,నారాయణ రెడ్డి,సాయగౌడ్,నర్సింలు,విక్రమ్,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ముఖ్య సమావేశం

**-జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో సమావేశం.**
**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక**

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి



కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, బరిగెల భూపేష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించాలి

**-రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్**
**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక**

విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ప్రోత్సాహం అందిస్తే.. అద్భుతమైన విజయాలు సాధిస్తారని.. ఇందుకు బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులే ఉదాహరణ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉషూ (కిక్ బాక్సింగ్) రాష్ట్ర స్థాయి పోటీల్లో బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం. అశ్విని అండర్ 17 విభాగంలో బంగారు పతకం సాధించింది. త్వరలో



కాశ్మీర్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రుత్విక రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. రాబోయే జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో మెరుగైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో పటాన్చెరు పేరును నిలబెట్టాలని కోరారు. క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులను క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఫిజికల్ డైరెక్టర్ అమూల్యను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, చంద్రశేఖర్, మాణిక్ ప్రభు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా... విప్లవ వీరుడు చేగువేరా వర్ధంతి

**కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 9:**

అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో విప్లవ వీరుడు చేగువేరా 58 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నగర సమితి చెంచల మురళి మాట్లాడుతూ స్వేచ్ఛాయుత ప్రపంచం కోసం పోరాడి.. ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం పోరాడి.. ప్రజా పోరాటాలే శ్వాసగా జీవించిన చే గువేరా నేటి యువతకు ఆదర్శమని వారు కొనియాడారు. యుద్ధానికి భయం నేర్పిన వీర యోధుడు అని, పోరాటాలను కొత్త పుంతలు తొక్కించిన ధీరుడు అని, ప్రాణం అంటే లెక్క చేయని త్యాగధనుడని సామ్రాజ్యవాదానికి




ముచ్చెటలు పట్టించిన మగధీరుడు అని భయం మొదలైనప్పుడే మనిషి బానిసగా మారుతాడని, భయం లేని.. వేరుపులేని.. దోపిడీ లేని సమసమాజం ప్రపంచవ్యాప్తంగా వెల్లి విరియాలని, సమసమాజ స్థాపన లక్ష్యంగా తన ప్రాణాలు త్యాగం చేసిన మహాయోధుడు చేగువేరా అని ఆయన గుర్తు చేశారు. నాడు చేగువేరా చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నీ,, నా, తన, మన స్వార్థలేని నూతన సమాజ నిర్మాణం కోసం ఏఐవైఎఫ్ కార్యకర్తలు అంకితం కావాలని బంగారు తెలంగాణ ఏర్పడాలన్నా భారతదేశం, బంగారు దేశంగా నిలబడాలన్నా దానికి యువతే ముఖ్యమని, ఆయన అన్నారు. కార్యక్రమ%శీ% శ్రవణ్ ఆదిత్య రమేష్ రెడ్డి స్పందన అలేఖ్య ఉమారాణి తదితరులు పాల్గొన్నారు

# నూతన కార్యవర్గం ఎన్నిక

**కామారెడ్డి టౌన్, అక్టోబర్ 09 ( తెలంగాణ పత్రిక )**

కామారెడ్డి పట్టణంలోని పంచాయతీలో ఆఫీసు దగ్గరలో ఉన్నటువంటి పార్వతీపుత్ర పరివార్ నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధి కొరకై ఏర్పాటు చేసుకున్నారు కలిసికట్టుగా కాలనీ అభివృద్ధి కొరకై నూతన కమిటీ అధ్యక్షుడిగా హరి బిల్డర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా మెరుగు రాజును క్యాషియర్ గా కాశీనాధమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసుల అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ గౌడ్ గంజి సతీష్ భరత్ భూపాల్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ చాట్ల జనార్ధన్ దత్తాద్రి రామచంద్రన్ గౌడ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో పెరుగుతున్న కుల వివక్షతపై ఆందోళన -జి. సురేందర్

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 9 తెలంగాణ పత్రిక**

రామచంద్రాపురం బిహెచ్ఎల్లోని కార్యాలయంలో పి.హెచ్.ఈ.ఎల్ తెలంగాణ షెడ్యూల్ కాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. సురేందర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దళిత ఎస్సీ వర్గంపై జరుగుతున్న కుల వివక్షత, అవమానాలు, ఆత్మహత్యలకు దారితీస్తున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఇటీవల భారత అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు జరుగుతుండగా చీఫ్ జస్టిస్పై బూటు విసరడం ఒక్క వ్యక్తిపై దాడి కాదు, దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థపైనే దాడి చేసినట్టేనని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఆ చీఫ్ జస్టిస్ దళిత వర్గానికి చెందినవారై ఉండటమే ఈ దాడి వెనుక కారణమని అభిప్రాయపడ్డారు. అలాగే హర్యానాలో పోలీస్ విభాగంలోని అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి కుల అవమానాలను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం, దేశంలో కుల రాక్షసి ఎంత తీవ్రంగా పెరుగుతోందో చూపుతున్నదని అన్నారు. ఇలాంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవత్వంతో స్పందించి, దేశంలో దళితులపై కుల వివక్షతకు చెక్ పెట్టే కఠిన చర్యలు తీసుకోవాలని జి. సురేందర్ డిమాండ్ చేశారు. మారుమూల పల్లెల్లో మాత్రమే కాకుండా మహానగరాల్లో ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపైనా కుల వివక్షత జరగడం ఆందోళనకరమని పేర్కొంటూ, దళితుల్లో భయాందోళనలు పెరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని వారికి భరోసా కల్పించాలని ఆయన కోరారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్ కు పితృ వియోగం

**– సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**
**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక):**



మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య అనారోగ్యం తో గురువారం ఉదయం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో మృతి చెందారు. ఆయన మృతి బాధాకరమని, మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ కు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## దాడి చేసిన వ్యక్తికి పది రోజులు రిమాండ్

**దేవరుప్పుల, అక్టోబర్ 9 (తెలంగాణ పత్రిక):**

వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో నిందితుడికి జనగామ కోర్టులో పది రోజులు జైలు శిక్ష పడింది. దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రామరాజు పల్లి గ్రామానికి చెందిన లేగ నరసింహారెడ్డిని జూన్ 4న లేగ హరీష్ రెడ్డి, లేగ దశరథరెడ్డి ఇద్దరు కలిసి దాడి చేశారు. ఈ నేపథ్యంలో లేగ నరసింహారెడ్డి ఫిర్యాదు మేరకు జూన్ 5న వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. దేవరుప్పుల ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తయిన తర్వాత లేగ హరీష్ రెడ్డిని గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. జనగామ కోర్టు లో హాజరుపరచగా హరీష్ రెడ్డికి కోర్టు పది రోజులు రిమాండ్ విధించినట్టు ఎస్సై సృజన్ కుమార్ వెల్లడించారు.

## బండ్ల అంగడిలో బండ్లు కొనేవారు జాగ్రత్త

**-వెహికల్ కొనేముందు పత్రాలు సరిగా చేసుకోగలరు**
**కామారెడ్డి టౌన్, అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా చర్చి కాంపౌండ్ ఆవరణలో బండ్ల అంగడి జరుగుతున్నది. కామారెడ్డి ట్రాఫిక్ ఎస్సై మహేష్ అంగడిని సందర్శించి ప్రతి వెహికల్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్లు మరియు ఓనర్ షిప్ ని తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా కొనుగోలుదారులకు వెహికల్ కొనే ముందు ఆర్ సి మరియు వెహికల్ కి సంబంధించిన అన్ని పత్రాలను చూసుకొని తర్వాత మాత్రమే వెహికల్ కొనవాల్సిందిగా అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమలో ట్రాఫిక్ ఎస్ ఐ మహేశ్. మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2014 కటౌట్ డేట్ తొలగించి బీడీ కార్మికులందరికీ కొత్త బీడీ పెన్షన్లు రూ :4016/మంజూరు చేయాలి

**-సిఐటియు జిల్లా నాయకులు చంద్రశేఖర్ డిమాండ్**
**కామారెడ్డి, అక్టోబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కందుకూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీడీ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి జీవనభృతి 2016 ను 2014 సంవత్సరం వరకు కట్ ఆఫ్ తేదీని ఉపసంహరించుకొని బీడీ కార్మికులందరికీ ఇవ్వాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ప్రచారంలో ఇచ్చినటువంటి హామీని ?4016 జీవనభృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 11వ తేదీన మంత్రి సీతక్క ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో పర్యటనలో భాగంగా ఈ 4016 జీవనభృతిని తక్షణమే అమలు చేస్తామని హామీ ఇవ్వాలని కోరుచున్నాము లేనిచో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను ఏకం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలను నిరసనలు ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కర్రోల సత్యం జిల్లా కమిటీ సభ్యులు కన్న ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## లోయపల్లి నరసింగరావుకు చిరు సన్మానం

-ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన శాఖ ఆధ్వర్యంలో



కామారెడ్డి ,అక్టోబర్ 9 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జులై 27వ తేదీన కామారెడ్డి కళాభారతిలో నిర్వహించిన బహుజన ఆలయ్ బలయ్ ప్రోగ్రాం కు విశిష్ట అతిథిగా రావాల్సిన ఉమ్మడి మాచారెడ్డి మండల ముద్దుబిడ్డ లోయపల్లి నర్సింగరావు కొన్ని అత్యవసర కారణాల వల్ల రాలేకపోవడం వల్ల లోయపల్లి నర్సింగరావు స్వగ్రామం ఎల్లంపేటకు వెళ్లి మెమెంటో ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఇందులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి, మాచారెడ్డి మండల అధ్యక్షులు మారుపాక లక్ష్మిరాజం, జిల్లా అధ్యక్షులు బైండ్ల భూపతి, దయానంద్ మొదలగువారు పాల్గొన్నారు.

## నామినేషన్ల ఏర్పాట్ల పరిశీలన

-అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం , మోటకొండూరు మండలం లాలకు జెడ్పిటిసి ఎంపిటిసి నామినేషన్లకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు చూసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట రమణారెడ్డి, ఎంపీడీవోలు సత్యాంజనేయ ప్రసాద్, ఇందిరా, ఏవో శ్రీనివాస్, హేమంత్ కుమార్, దూడల వెంకటేష్, కర్ణాకర్ , మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రీమంతాలు

తుర్కపల్లి : అక్టోబర్ 09 , (తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరాజ్యం మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తల గురించి వివరించారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, మున్నిసా అంగన్వాడీ టీచర్లు ఆయాలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్పోర్ట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసిన ఇలిటం నరసింహారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )



తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కలిసి రిసిప్రోకల్ అగ్రిమెంట్ పైన చర్చ చేయడం జరిగింది వారు సాధ్యాలు అసాధ్యాలు చర్చిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండ గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఇలిటం నరసింహారెడ్డి ట్రెజరర్ కొండల్ రెడ్డి హరీష్ సోమయ్య సంతోష్ రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఈ నెల 11 న కామారెడ్డిలో దివ్యాంగ క్రికెట్ ట్రైలర్స్ సెలక్షన్స్.

కామారెడ్డి టౌన్, అక్టోబర్ 09 ( తెలంగాణ పత్రిక )



తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫర్ డిసేబుల్ ఆధ్వర్యంలో దివ్యాంగుల క్రికెట్ ట్రైలర్స్ అండ్ సెలక్షన్స్ ను కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసినట్లు కోచ్ రియాజ్ తెలిపారు. ఈనెల 11న శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సెలక్షన్స్ కలవని తెలిపారు. ఈ సెలక్షన్లో మెరుగు ప్రదర్శన కనబరిచిన దివ్యాంగుల క్రికెటర్లను రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క దివ్యాంగ క్రికెటర్లు వినియోగించుకోవాలని కోరారు. ఈ క్రికెట్ సెలక్షన్ పోటీలలో పాల్గొనే క్రికెటర్ లు కోచ్ రియాజ్ (99514 65479), చంద్రబాబు గిరి (7013802034)నంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోర్ రాహుల్ గాంధీ కి మద్దతుగా ముమ్మారంగా సంతకాల సేకరణ

-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నీలం పద్మ,

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు ఎంపీ శ్రీ రాహుల్ గాంధీ గారికి మద్దతుగా ఓట్ చోర్ గద్దీ చోడ్ సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న గారితో డిసిసి అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి గారితో సంతకాలు చేయించిన యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ. అనంతరం మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఓటు చోరీ ప్రజల భవిష్యత్తును చోరీ చేయడమేనని ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఓటు చోర్ గద్ది చోడ్ నిరోధక కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమైందని దాన్ని దొంగిలిస్తే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో అధికారంలో ఉన్న దుష్ట శక్తులు అధికార దుర్వినియోగంతో ప్రజల నిర్ణయాన్ని తిరగ రాస్తున్నారని దుయ్యబట్టారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు .బోగస్ ఓటింగ్ వేసి బిజెపి గద్దెనిక్కారని లక్షల్లో ఓట్లు దొంగిలించారని మద్యం. డబ్బు పంపిణీ వంటి చర్యలపై నిఘా ఉంచాలని ప్రజలకు వారి హక్కులపై అవగాహన కల్పించాలని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఓటు విలువైందని మీ ఓటు నీ సర్వమని దాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు హక్కు మా హక్కు దాన్ని రక్షిద్దాం అన్నారు. ఓట్ చోరీ ద్వారానే దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మూడవసారి ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. రాబోయే రోజులలో ప్రజల ఆదరణ ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి. మార్కెట్ చైర్మన్ చైతన్య. జిల్లాల ప్రధాన కార్యదర్శి జాల వనజ .మండల పార్టీ అధ్యక్షులు రేణుక. ఝాన్సీ.కళ విజయలక్ష్మి జిల్లా కమిటీ. మండల కమిటీ మెంబర్స్. గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ఎస్,బీ జే పీ మతోన్మాద అరాచక శక్తుల దాడులు పెట్రేగిపోతున్నాయి

-సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై బూటు దాడి ని ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ఖండించాలి

-ఆర్.జనార్ధన్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :




సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై బూటు విసరడంను దేశ ప్రజలు తీవ్రంగా పరిగణించాలని ఆర్.ఎస్. ఎస్,బీ జే పీ మతోన్మాద అరాచక శక్తుల దాడులు అత్యంత కిరాతకమైనవని,రాజ్యాంగ వ్యవస్థలను బీ జే పీ తమ పార్టీ అనుబంధ సంస్థలుగా పరిగణిస్తుందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. గురువారం నాడు ఆలేరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తూ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,బీ జే పీ మోడీ,అమిత్ పాలనలో అత్యున్నతమైనదని చెప్పబడుతున్న దేశ సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేదు, ఈ దేశంలో ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.దేశంలో అనేకచోట్లప్రజలపై,ఆదివాసీలపై,లౌకిక శక్తులపై,ప్రజాస్వామిక వాదులపై,మేధావులపై దాడులు అంతులేకుండా జరుగుతున్నాయని,అందులో భాగంగానే నేడు ఒక దళితుడైన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడులు జరగడం అంటే ప్రజలపై జరిగిన దాడిగా భావించాలని,కబర్దార్ అని ప్రజలను ఆర్.ఎస్.ఎస్ బీ జే పీ హెచ్చరించడమేనని స్పష్టం చేశారు.ఇలాంటి పరిస్థితులలో ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ఐక్యంగా ఆర్.ఎస్. ఎస్ బీ జే పీ సాగిస్తున్న అరాచకాలను ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ప్రజా సంఘాల జిల్లా,డివిజన్ నాయకులు చిర బోయిన కొమురయ్య, అన్ రెడ్డి బాల్ రెడ్డి,మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్,చింతకింది సత్యనారాయణ, వంగాల నర్సింహారెడ్డి, దార యాదగిరి,కల్లెపు చంద్రయ్య, ఇక్కిరి బీరయ్య,కోల క్రాంతి, సుంచు రాములు, సుంచు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు ఇవ్వలేకపోయింది

-ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్

కామారెడ్డి, అక్టోబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చిందనివాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డుల కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా గురువారం సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల అమలు చేస్తామని 420 హామీలిచ్చిందన్నారు. హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం హామీలను విస్మరించడాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

## నేషనల్ హైవే అధికారులకు సమస్య వివరిస్తున్న వైఎస్సార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 9 ( తెలంగాణ పత్రిక )



ఆషాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండలంలో సర్వీస్ రహదారులు మునిగిపోతున్న సమస్య పరిష్కారం బాక్స్ డ్రెయిన్ల నిర్మాణం గురించి విజ్ఞప్తి.నేషనల్ హైవే ఇంజనీర్ రమేష్ గ్రామ సర్పంచ్ కావేరి మచందర్ రెడ్డి తో కలిసి సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసిన మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆషాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండల పరిధిలో ఉన్న సర్వీస్ రహదారులు ప్రతి సారి భారీ వర్షాల సమయంలో మునిగిపోవడం వల్ల ప్రజలకు, ప్రయాణికులకు స్థానిక నివాసితులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ సమస్యకు ప్రధాన కారణం, ఆ రహదారుల పక్కన సరైన బాక్స్ డ్రెయిన్లు నిర్మించకపోవడం అని భావించబడుతోంది. స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన డ్రెయినేజ్ సౌకర్యం కల్పించక పోవడంతో వర్షపు నీరు ఎక్కువసేపు నిల్వ ఉండి, ప్రజల దైనందిన ప్రయాణాలకు అంతరాయం కలుగుతోంది మరియు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఇంకో ప్రధాన సమస్య ఏమిటంటే, ఆషాపూర్ గ్రామంలో నిర్మించిన వాహన అండర్‌పాస్ ( వి యూ పి ) క్రింద వేసిన రహదారి కూడా సరైన వంపు లేకపోవడం తగిన డ్రెయినేజ్ సౌకర్యం లేకపోవడం వల్ల నీరు నిల్వ ఉండి, రహదారి దెబ్బతింటోంది. దీని వలన రహదారి పరిస్థితి మరింత దిగజారుతోంది. సర్వీసు రోడ్డు పై ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి దయచేసి ఇట్టి పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లాల రాజశేఖర్ రెడ్డి చీమల భాను యాదవ్ మచ్చిందర్ రెడ్డి వెంకటేష్ గౌడ్ చిల్కమారి మహేష్ ప్రవీణ్ మండల్ సెక్రెటరీ రమేష్ నాయుడు బాలు యాదవ్ గుండె నరేష్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 49 వైన్స్ షాపులకు నేటికీ 71 దరఖాస్తులు

కామారెడ్డి ,అక్టోబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో మద్యం షాపుల ఏర్పాటుకు 71 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ జిల్లా సూపరింటెంట్ హనుమంతరావు తెలిపారు గురువారం వరకు, మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (71) దరఖాస్తులు రావడం జరిగింది.కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 18దరఖాస్తులు వచ్చాయి. దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 10దరఖాస్తులు వచ్చాయి. ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 04దరఖాస్తులు వచ్చాయి. బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 16దరఖాస్తులు వచ్చాయి. చుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 23దరఖాస్తులు వచ్చాయి. గురువారం వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 71దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండవ శనివారం అనగా తేది 11-10-2025 కూడా యధావిధిగా దరఖాస్తులు తీసుకొన బడుతాయి . మరియు ఒకరు ఎన్ని అయినా అప్లికేషన్స్ వేసుకొనవచ్చును అలాగే ఎక్కడైనా వేసుకొనవచును . ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలాగా ఎవరైనా ప్రయత్నాలు చేస్తూ సిండికేట్ లు గా ఏర్పడి తే కఠిన చర్యలు తీసుకొన బడుతాయి .ఇటువంటి వారి పైనిఘాలు ఏర్పాటు చేసాయి అని జిల్లా ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ హనుమంతరావు తెలిపారు.

# 42'/, బిసి రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే సబబు కాదు

తెలంగాణ దినపత్రిక: అక్టోబర్ 9.




10'/,ఈడబ్ల్యుయస్ రిజర్వేషన్ కోటాతో 60'/, సుప్రీంకోర్టు సీలింగ్ దాట లేదా సమాజం లో 56'/, బిసి లు ఉండి 42'/, రిజర్వేషన్ల పై ఎందుకు ఈ కుట్రలు బహుజన సమాజాన్ని అణిచివేసేందుకు అగ్రవర్ణ ఆదిపత్యాల కుట్రలు.తెలంగాణ సమాజం లో 56'/, ఉన్న బిసిలను అన్ని రంగాల్లో అణిచివేత కు గురి చేస్తూ విద్య, వైద్య, ఉద్యోగం, ఉపాధి రంగాలతో పాటు, రాజకీయ రంగం లో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా, రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంల అణిచివేసేందుకు సాగుతున్న కుట్రలో భాగమే అనేక పోరాటాల ఫలితంగా 42'/, తో బిసి లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కు జివో 9 ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన అది నిలబడదు రాజకీయ పునరేకీకరణ ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిసిన కాలయాపన చేస్తూ అట్టి రిజర్వేషన్ పై హైకోర్టులో స్టె రావడానికి కారణం పాలక కాంగ్రెస్ తో పాటు ఈ దోపిడీ అగ్రవర్ణ ఆధిపత్య పార్టీ లందరి పాత్ర ఉందని ఇది బహుజన సమాజం యొక్క ఆత్మగౌరవం పై సాగుతున్న దాడి అని ఎండి మో సీన్ తీవ్రంగా ఖండించారు ఈ బిసి రిజర్వేషన్ 42'/, రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో చేర్చితనె రక్షణ ఉంటుంది అని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలకవర్గ పార్టీలు చీమ కుట్టినట్లు గా లేకుండా వ్యవహారించాయని ఈ కుట్రల ఫలితమే హై కోర్టు స్టే అని %దీూఖీ, ౕా×ఖీణూ% జిల్లా కన్వీనర్ ఎండి. మోసిన్ అన్నారు.

# మాన్యువర్ కాన్సిరాం 19వ వర్ధంతి ఘనంగా భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం:క్రైమ్ అక్టోబర్ 09 ( తెలంగాణ పత్రిక)



బహుజన్ సమాజ్ పార్టీ స్థాపకుడు, బహుజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత మాన్యువర్ కాన్సిరాం 19వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా రాష్ట్ర కార్యదర్శి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ, మాన్యువర్ కాన్సిరాం ఈ దేశంలో బహుజన విప్లవానికి నాంది పలికిన నేత అని, సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ అధికారాన్ని బహుజనుల చేతుల్లోకి తీసుకురావడానికి జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రతి స్థానం వద్ద పార్టీ అభ్యర్థిని నిలబెట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కురిమెల్ల శంకర్, జిల్లా కార్యదర్శి భూక్య ముత్యాలు, పాక వెంకటేశ్వర్లు, ప్రవీణ్, ఎనగంటి సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మాన్యువర్ కాన్సిరాం సేవలు, సిద్ధాంతాలు నేటికీ బహుజన ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు.

# బలహీనవర్గాల రిజర్వేషన్ల అమలుకై ప్రభుత్వం జారీ చేసిన బలహీనమైన జీవో 9 పై హైకోర్టు 'స్టే'తో ఎన్నికల నిలుపుదల బాధాకరం!

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్**

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 09, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ ఉదయం 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలతో బీసీ వర్గాల్లో ఆనందం! సాయంత్రం రిజర్వేషన్ల కేసులో హైకోర్టు' స్టే'తో నిరాశ,నిస్పృహ!స్థానిక ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన' స్టే' పైన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సుప్రీం కోర్టును ఆశ్రయించి ఎన్నికలు యధావిధిగా జరిగేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కోరారు.42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికల షెడ్యూల్,నోటిఫికేషన్ విడుదలై,నామినేషన్లు ప్రారంభం అయ్యాక, బీసీల నోటికాడి ముద్దను ఎత్తగొట్టడం బీసీ వ్యతిరేకులకు న్యాయం కాదు!ఎప్పుడెప్పుడా అని బీసీ వర్గాలు ఎదిరి చూస్తున్న ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు ఈ రోజు ఉదయం నోటిఫికేషన్ విడుదయ కావడం ,నేటి నుండే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం కావడంతో బీసీ వర్గాల్లో ఆనందం వెల్లి విరిసిన కొద్ది సమయం లోపుననే,ప్రభుత్వం రిజర్వేషన్లకై జారీ చేసిన జీవో 9 పైన హైకోర్టు నేడు సాయంత్రం స్టే విధించడంతో బీసీ వర్గాల్లో నిరాశ,నిస్పృహ ఏర్పడిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ విచారాన్ని వ్యక్తం చేశారు.బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం బలహీనమైన జీవో 9 నీ జారీ చేసి ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడం ,ఇట్టి జీవో పైన మరియు ఎన్నికల నిలుపుదలకు హైకోర్టు స్టే విధిస్తూ తీర్పు నివ్వడం బాధాకరమని నరేందర్ అన్నారు.రాష్ట్ర జనాభాలో 56.36 శాతం బీసీలు ఉన్నట్లుగా అధికారికంగా చేపట్టిన కులగణన సర్వేలో తెలినప్పటికి,రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లుల ఆమోదంకై గవర్నర్ కు,కేంద్రానికి,రాష్ట్రపతికి పంపిన బిల్లులు, ఆర్డినెన్స్ బిల్లులు ఆమోదించక పెండింగ్లో ఉండడం బాధాకరమని,ప్రభుత్వం రిజర్వేషన్ల అమలుకై జారీ చేసిన ప్రత్యేక జీవో నెంబర్ 9 చట్ట విరుద్ధమని,బీసీ ప్రతిరేకులు కోర్టులను ఆశ్రయించడం,హైకోర్టు రెండు రోజుల వాదనల అనంతరం నేడు సాయంత్రం జీవో 9 పై స్టే ఇస్తూ ఎన్నికల నిలుపుదల ఆదేశించడం బీసీ వర్గాల్లో నిరాశ, నిస్పృహ ఏర్పడిందని నరేందర్ అన్నారు.ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకొనుటకై,బలహీనమైన జీవోలు కాకుండా,హైకోర్టు ఇచ్చిన స్టే పైన తక్షణమే సుప్రీం కోర్టును ఆశ్రయించి,పకడ్బందీగా చర్యలను చేపట్టి యధావిధిగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 58 మందికి జైలు: ఎస్పీ

అక్టోబర్ 09, తెలంగాణ పత్రిక:



జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ ప్రధాన కారణమవుతున్నారు. కొన్నిసార్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుండగా, ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 58 మందికి శిక్షలు విధించింది. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మందికి జైలు శిక్ష (4 మందికి 2 రోజుల జైలు, 6 మందికి 1 రోజు జైలు, 1000 జరిమానా, దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష తో పాటు1000 జరిమానా, మాచారెడ్డి, కామారెడ్డి, బిక్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కొక్కరికి 1 రోజు జైలు 1000 జరిమానా, కామారెడ్డి: 14 మంది, రామారెడ్డి: 1 వ్యక్తి, దేవునిపల్లి: 20 మంది, బిక్నూరు: 1 వ్యక్తి, దోమకొండ: 6 మంది, రాజంపేట్: 1 వ్యక్తి, సదశివ నగర్: 1 వ్యక్తి. మొత్తం 44 మందికి 1000 చొప్పున జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీ కుటుంబాన్ని, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు అన్నారు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదు. మీరు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# సమాచార చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్

అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక):



సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. స.హ చట్టం ప్రవేశపెట్టి 20 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమాన్ని నిజామాబాద్ కలెక్టరేట్ లో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆయా శాఖల అధికారులు ఎల్.సీ.డీ తెరపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. సమాచార హక్కు చట్టం అమలుపై రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేయించిన ప్రతిజ్ఞలో అన్ని శాఖల పీఐఓ, ఏపీఐఓలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తానని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సమాచార చట్టాన్ని పక్కాగా అమలు చేస్తూ, నిజామాబాద్ జిల్లాకు కూడా అవార్డులు సాధించి ప్రత్యేక గుర్తింపు తేవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హత్నూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య



నర్సాపూర్ ప్రతినిధి అక్టోబర్ 9 తెలంగాణ దినపత్రిక

హత్నూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . అనంతరం వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు.ఆస్పత్రిలో వైద్యులు రోగులకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని.వాటి బారిన పడిన వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈకార్యక్రమంలో. హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్.ఎంపీడీవో శంకర్. సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోవోల్టేజ్ సమస్య తీర్చాలంటూ సెస్ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేత




గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో లో వోల్టేజ్ కరెంట్ వల్ల ఇంటిలో ఉన్న ఫ్యాన్లు బల్బులు మోటర్లు కాలిపోవడం జరుగుతుందని కరెంటుని అర్బన్ చేసి బుడ్లని తొలగించి కొత్త లైన్లు వేసి లోవోల్టేజ్ సమస్యనీ పరిష్కరించాలని సెస్ డైరెక్టర్ నారాయణ రావు కి వినతిపత్రం అందించారు వినతిపత్రం అందుకున్న నారాయణరావు స్పందిస్తూ తక్షణమే వాటి విలువ అంచనా వేసి ఇవ్వమని అధికారులకు డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు అడగగానే తమ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన సెస్ డైరెక్టర్ కు గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బండ రమేష్, హనుమంతరావు, దేవయ్య తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ద్విచక్ర వాహనాన్ని కారు డి కొనడంతో వ్యక్తి మృతి.

చిలుకూరు : అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక)



చిలుకూరు మండల పరిధిలో జాతీయ రహదారిపై కవిత కాలేజీ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు ద్విచక్ర వాహనం మీద ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి.మృతుడు బేతవోలు గ్రామానికి చెందిన మదర్ సాబ్(30) గా గుర్తింపు వివరాలు తెలియాల్సి ఉంది.

# మొదటి రోజు నామినేషన్లు నిల్..

అక్టోబర్ 09 (తెలంగాణ పత్రిక):



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం మొదటి రోజు డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలాల్లో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు ఎలాంటి నామినేషన్లు దాతలు కాలేవని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. మొదటి రోజులో భాగంగా పలువురు ఆశవాహులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయానికి వచ్చి ఎంపిటిసి జడ్పిటిసి లకు కావలసిన దరఖాస్తులను తమ వెంట తీసుకుని వెళ్లారు. శనివారం వరకు చివరి గడువు ఉండడంతో ఆలోపు తమ నామినేషన్లను చేయనున్నారు. శుక్రవారం సైతం మంచి రోజు ఉండడంతో ముహూర్తాలు చూసుకొని తమ నామినేషన్లను వేయనున్నాట్లు పలువురు అభ్యర్థులు నవ తెలంగాణతో వివరించారు. దరఖాస్తులు చేసుకుని కార్యాలయం వద్ద అభ్యర్థితో పాటు ఇంకో ఇద్దరికి మాత్రమే పోలీసులు అనుమతులు ఇస్తున్నారు. హోయ్ అక్క ప్రతిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి ఎంపిటిసిల వారిగా కౌంటర్లను నెలకొల్పినట్టు అధికారులు వివరించారు ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేపడుతున్నామని వారు వివరించారు.డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వినోద్ ఆధ్వర్యంలో ఎస్ హెచ్ ఓ లు మహమ్మద్ షరీఫ్ జి సందీప్ లో బందోబస్తును పర్యవేక్షిస్తూ ఉన్నారు. నిజామాబాద్ ఆర్డిఓ సందర్శించి అధికారులకు సూచనలు సలహాలను అందజేశారు.